ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం 14.12.2025 | సంపుటి :12 సంచిక : 145 | పేజీలు :12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370




హైదరాబాద్ Simultaneously Published from Hyderabad & Karimnagar ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

# సన్‌రైజ్ హీరో రేవంత్



## వచ్చీరాగానే రేవంత్ గోల్ స్టేడియంలో కేరింతల గోల

'గోట్‌కప్' విన్నర్ సింగరేణి జట్టు • మెస్సీ జట్టు రన్నర్ • తెలంగాణకు వచ్చి ఇక్కడి ప్రజలను కలవడం సంతోషంగా ఉంది: మెస్సి

హైదరాబాద్(జనంసాక్షి): అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా' కొనసాగుతోంది. గోట్ కప్ పేరుతో ఉప్పల్ స్టేడియంలో ఎగ్జిబిషన్ ఫుట్‌బాల్ మ్యాచ్ జరిగింది. ఈ సందర్భంగా మెస్సి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిజట్ల మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్ జరిగింది. సింగరేణి ఆర్‌ఆర్ టీమ్ తరఫున మైదానంలో దిగిన సీఎం రేవంత్‌రెడ్డి గోల్ కొట్టారు. మెస్సి రెండో గోల్స్ రాబట్టారు. మ్యాచ్ ప్రారంభానికి ముందు ఇరు జట్లతో కలిసి మెస్సి, రేవంత్ ఫొటోలు దిగారు. గ్యాలరీలో ఉన్న అభిమానులకు మెస్సి.. ఫుట్‌బాల్ కిక్ చేసి గిఫ్ట్‌గా ఇచ్చారు. రాహుల్ గాంధీతో పాటు ప్రియాంకగాంధీ కుమారుడు, కుమార్తె ఫుట్‌బాల్ మ్యాచ్‌ను వీక్షించారు. మెస్సి జట్టుపై 3-0 గోల్స్‌తో సింగరేణి ఆర్‌ఆర్ జట్టు విజయం సాధించింది.

మిగతా 2లో..


విజేత జట్టుకు ట్రోఫీ అందిస్తున్న సీఎం రేవంత్, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్, మెస్సీ

## ఛ్ఛ్.. మెస్సీని మిస్సయ్యాం

• సాల్ట్‌లేక్ స్టేడియంలో నిర్వహణ లోపంతో మ్యాచ్ అడకుండానే వెనుదిరిగిన ఫుట్‌బాల్ దిగ్గజం
• అభిమానుల ఆగ్రహం.. కుర్చీలు విరగ్గొట్టి హంగామా
• క్షమాపణలు చెప్పిన సీఎం మమతా బెనర్జీ

2లో

## కేరళ స్థానిక పోరులో కాంగ్రెస్ జోరు

• అధికార ఎల్‌డీఎఫ్ వెనుకంజ
• ఎట్టకేలకు భాజపా బోణీ



తిరువనంతపురం(జనంసాక్షి):కేరళలో ఇటీవలే జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సారథ్యంలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ హవా కొనసాగింది అనేక చోట్ల ఏకపక్షంగా విజయం సాధించింది మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు, జిల్లా పరిషత్ లల్లో యూడీఎఫ్ అభ్యర్థులు విజయఢంకా మోగించారు. వామపక్షాల నాయకత్వంలోని అధికార ఎల్డీఎఫ్ రెండో స్థానంలో నిలిచింది భారతీయ జనతా పార్టీ ఒకట్రెండు చోట్ల ఖాతా తెరిచింది. కేరళలో ఉన్న మొత్తం 86 మున్సిపాలిటీలు, ఆరు మున్సిపల్ కార్పొరేషన్లు, 14 జిల్లా పరిషత్ స్థానాలకు ఇటీవలే పోలింగ్ ముగిసిన విషయం తెలిసిందే. వాటి లెక్కింపు ఈ ఉదయం 8 గంటలకు ఆరంభమైంది. ప్రారంభం నుంచే యూడీఎఫ్ ప్రభంజనం కనిపించింది. తిరువనంతపురం సహా రాష్ట్రవ్యాప్తంగా మెజారిటీ మున్సిపాలిటీలను తన ఖాతాలో వేసుకుంటోంది. ఈ ఉదయం 11 వరకు అందిన సమాచారం ప్రకారం.. యూడీఎఫ్ 53 చోట్ల తిరుగులేని ఆధిక్యతను సాధించింది. మున్సిపల్ కార్పొరేషన్లల్లోనూ ఇదే పరిస్థి తి నెలకొంది. ఆరింట్లో నాలుగు చోట్ల యూడీఎఫ్ అభ్యర్థులు మెజారిటీని సాధించారు. ఎల్డీఎఫ్, బీజేపీ ఒక్కో స్థానంలో ఆధిక్యతలో ఉన్నారు. కొన్ని చోట్ల క్షేత్రస్థాయిలో ఈ పోరు హోరాహోరీగా సాగుతోంది. పోస్టల్, ఈవీఎం ఓట్లను ఏకకాలంలో లెక్కిస్తున్నారు. యూడీఎఫ్ నాయకులు, కార్యకర్తలు పలుచోట్ల సంబ రాలు చేసుకుంటోన్నారు. కీలకమైన తిరువనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముట్టాడ వార్డులో యూడీఎఫ్ అభ్యర్థిని వైష్ణా సురేష్ ఘన విజయం సా ధించారు. మనంథవాడి, మావల్లిక్కార, కోచి, కోజికోడ్, అళప్పుజ, కట్టప్పాన, పట్టాంబి, ఒంచియామ్ వంటి మున్సిపాలిటీలను యూడీఎఫ్ గెలుచుకుంది. ఒంచియామ్ లో యూడీఎఫ్ భాగస్వామి రివాల్యూషనరీ మార్క్సిస్ట్

మిగతా 2లో..




## నేడు రెండోవిడత పల్లెపోరు

• 3911 సర్పంచులు, 29903 వార్డు
• సభ్యులకు ఎన్నిక
• బరిలో 28,278 మంది ఆశావహులు
• ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1
• గంట వరకు పోలింగ్
• భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణలో రెండో దశ పంచాయతీ ఎన్నికలు ఆదివారం జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల సామగ్రిని అధికారులు పరిశీలించుకున్నారు. అలానే ఓటు హక్కును వినియోగించు కొనేందుకు పట్టణాల్లో ఉంటున్న ప్రజలు తమ స్వగ్రామాలకు బయలుదేరారు. దీంతో పలు చోట్ల ట్రాఫిక్ జామ్ నెలకొంది. ఏకగ్రీవాలు కాకుండా రెండో దశలో 3,911 పంచాయతీలకు సర్పంచులు, 29,903 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ జరగనుంది. తెలంగాణ రాష్ట్రంలో రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం శుక్రవారం సాయంత్రం ముగియడంతో, అధికారులు పోలింగ్‌కు సన్నద్ధమయ్యారు. మొత్తం 4,332 గ్రామ పంచాయతీలు, 29,903 వార్డు సభ్యుల స్థానాలకు రెండో విడతలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ విడతలో ఇప్పటికే 415 సర్పంచ్ స్థానాలు, 8,304 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 3,911 సర్పంచ్ స్థానాలకు 14న ఆదివారం పోలింగ్ జరగనుంది. ఈ స్థానాలకు దాదాపు 28,278 మంది

మిగతా 2లో..



## ఓట్ చోరీపై తేల్చేద్దాం

• నేడు రాంలీలా మైదాన్‌లో కాంగ్రెస్ మెగా ర్యాలీ
• పాల్గొననున్న రాహుల్, ఖర్గేప్రియాంక

న్యూఢిల్లీ(జనంసాక్షి):ఓట్ చోరీ అంశంపై కాంగ్రెస్ పార్టీ తన ప్రచారాన్ని మరింత ఉద్ధృతం చేసింది. ఓట్ చోరీకి వ్యతిరేకంగా నేడు రామ్ లీలా మైదానంలో ర్యాలీ నిర్వహించేందుకు సిద్ధమైంది. ఈ ర్యాలీ ద్వారా ఓట్ చోరీ అంశంలో కేంద్రం, ఈసీని దోషిగా నిలబెట్టేందుకు ప్రణాళికలు వేస్తోంది. ఈ ర్యాలీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ సభను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు ప్రియాంక గాంధీ వాద్రా, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సచిన్ పైలట్ సహా అగ్ర నాయకులు ఈ ర్యాలీలో పాల్గొంటారు. ఈ మేరకు కేసీ వేణు గోపాల్ వెల్లడించారు.

**ఓట్ చోరీ అంశాన్ని హైలైట్ చేసేందుకే ర్యాలీ : కేసీ వేణుగోపాల్**

ఓట్ చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ సుమారు 5.50 కోట్ల సంతకాలను సేకరించిందని హస్తం పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తెలిపారు. ఓట్ చోరీ ఎలా జరుగుతోందో రాహుల్ గాంధీ సాక్ష్యాలతో సహా నిరూపించారన్నారు. ఓట్ చోరీ అంశంపై తానిచ్చిన ప్రెస్ మీట్ లపై చర్చకు రావాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు రాహుల్

మిగతా 2లో..

## నల్లమల సాగర్ ప్రాజెక్టుకు అనుమతులివ్వొద్దు

ఇది బచావత్ ట్రైబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా ఉంది

• బనకచర్ల స్థానంలో ఈ నూతన ప్రాజెక్టు కోసం నిర్మాణానికి డీపీఆర్ తయారీ
• ఆల్మట్టి కోసం కర్ణాటక భూసేకరణకు అనుమతులు నిరాకరించండి
• తెలంగాణలోకి ప్రాజెక్టులు, ఎత్తిపోతలకు నిధులు కేటాయించండి
• విచారణ పూర్తి చేసి పెండింగ్‌లో ఉన్నవాటికి త్వరగా అనుమతులివ్వండి
• కేంద్రానికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ





హైదరాబాద్(జనంసాక్షి): కృష్ణా, గోదావరి నీటి కేటా యింపులు, తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు కోరుతూ కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి కాంతారావు కు తెలంగాణ జలవనరుల శాఖ మంత్రి ఉత్తమ్‌కు మార్‌రెడ్డి లేఖ రాశారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రతిపాదిస్తున్న నల్లమల సాగర్ ప్రాజెక్టు, ఆల్మట్టి డ్యాం కోసం కర్ణాటక చేపడుతున్న భూ సేకరణకు అనుమతులు నిరాకరించాలని కోరారు. గోదావరి నీటిని తరలించేందుకు ఏపీ ప్రభుత్వం కొత్తగా నల్లమల సాగర్ ప్రాజెక్టు నిర్మాణాని కి సిద్ధమవుతోందని, ఇది బచావత్ ట్రైబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా

మిగతా 2లో..

## మాటలతో యుద్ధాలు గెలవలేం



• స్పష్టమైన చర్యలతో మాత్రమే విజయం సాధ్యం:
• పాక్‌కు సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ చురకలు

న్యూఢిల్లీ(జనంసాక్షి):మాటలతో యుద్ధాలు గెలవలేమని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ పాకిస్థాన్‌కు చురకలు అంటించారు. స్పష్టమైన చర్యలతో మాత్రమే విజయం సాధ్యమని యువ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. శనివారం హైదరాబాద్‌లో దుండిగల్‌లోని

మిగతా 2లో..

## హైదరాబాద్‌లో డ్రగ్స్ పట్టివేత

అంతర్‌రాష్ట్ర ముఠా అరెస్టు

2లో..

## డ్రైనేజీలో బ్యాలెట్ పత్రాలు



ఘటనపై విచారణకు ఎస్ఈసీ ఆదేశాలు

## పేరు మారిస్తే ఏం లాభం?

• దానితో ఖర్చు తప్ప ఏం ప్రయోజనం లేదు
• ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై ప్రియాంక విమర్శలు

న్యూఢిల్లీ(జనంసాక్షి):మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ గ్రాంటీ యాక్ట్ పేరును పూజ్య బాపు గ్రామీణ ఉపాధి పథ కంగా పేరు మార్చేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నించడాన్ని కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ తప్పుపట్టారు. తాజాగా ఈ చట్టం పేరు మార్పుకు

మిగతా 2లో..






## హెచ్-1బీ వీసా ఫీజు పెంపుతో అమెరికాకే శరాఘాతం

ట్రంప్ నిర్ణయాన్ని సవాల్ చేసిన అమెరికాలోని 20 రాష్ట్రాలు

భారత్‌పై సుంకాలకు వ్యతిరేకంగా తీర్మానం

న్యూయార్క్(జనంసాక్షి):హెచ్-1బీ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై సొంత దేశంలోనే వ్యతిరేకత తీవ్రమవుతుంది. తాజాగా అగ్రరాజ్యంలోని 20 రాష్ట్రాలు ట్రంప్ నిర్ణ యానికి వ్యతిరేకంగా దావా వేశాయి. ఏ అధ్యక్షుడికి కూడా రాజ్యాంగాన్ని విస్మరించే అధికారం లేదని వాదించాయి. హెచ్-1బీ వీసా ఫీజును పెంచడాన్ని గతంలో అమెరికా ఛాంబర్ ఆఫ్ కామర్స్ న్యాయస్థానంలో సవాల్ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా 20 రాష్ట్రాలు వేసిన దావాకు కాలిఫోర్నియా అటార్నీ జనరల్ రాబ్ బోంటా నాయకత్వం వహించారు. ట్రంప్ నిర్ణయించిన రుసుము నిలిపివేయాలని ఈ దావాలో పేర్కొన్నారు. వలసల చట్టంతో సహా దాని సంబంధిత ఖర్చులలో ఇలాంటి కీలక మార్పులు చేసే అధికారం కేవలం కాంగ్రెస్‌కు మాత్రమే ఉందని వాదించింది.



బోంటా విలేకరులతో మాట్లాడుతూ.. హెచ్-1బీ వీసాలపై అదనపు రుసుములు విధించే అధికారం ట్రంప్‌నకు లేదని పేర్కొన్నారు. 'కాంగ్రెస్ ఈ వీసా కార్యక్ర మాన్ని మెరుగుపరిచింది. పరిమితులు, రుసుములు నిర్ణయించింది. అదనపు ఛార్జీలు విధించే అధికారం ఆయనకు లేదు. ఏ అధ్యక్ష పరిపాలన ఇమిగ్రేషన్ చట్టాన్ని తిరగరా యదు. రాజ్యాంగాన్ని, చట్టాలను

మిగతా 2లో..

## హిట్-అండ్-రన్ కేసులో బెయిల్‌కు నో..


అలాంటి వారికి గుణపాఠం నేర్పించాల్సిందే

ముంబై కేసులో సుప్రీంకోర్టు వ్యాఖ్యలు

న్యూఢిల్లీ(జనంసాక్షి):ముంబయిలో గతేడాది చోటు చేసుకున్న హిట్-అండ్-రన్ కేసులో సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తనకు బెయిల్ ఇవ్వాల్సిందిగా కోరుతూ.. నిందితుడు మిహిర్ షా వేసిన పిటిషన్‌పై దర్యాప్తునకు నిరాకరించింది ఇలాంటి అబ్బాయిలకు తగిన గుణపాఠం నేర్పించాల్సిందేనని వ్యాఖ్యానించింది. హిట్-అండ్-రన్ కేసులో బైక్‌పై వస్తోన్న వారిని అతివేగంగా తన కారుతో ఢీకొట్టడమే కాకుండా నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఏజీ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. చేసిన

మిగతా 2లో..





## కాలుష్య కోరల్లో తల్ల'ఢిల్లీ'

• హస్తినలో దేశ రాజధానిలో నానాటికీ దిగజారుతున్న పరిస్థితులు
• గణనీయంగా పడిపోయిన నాణ్యత సూచీ
• నగరమంతటా అలముకున్న దట్టమైన పొగమంచు
• శీతాకాలం కావడంతో మరింత తీవ్రం

న్యూఢిల్లీ(జనంసాక్షి):దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం సమస్య తీవ్రమైంది. శీతాకాలం కావడంతో పరిస్థితి మరింత దిగజారింది. తాజాగా వాయు నాణ్యత సూచీ 387గా నమోదైనట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు వెల్లడించింది. శనివారం తెల్లవారుజామున నగరంలోని అనేక ప్రాంతాలను దట్టమైన పొగమంచు కప్పివేయడంతో దృశ్యగోచరత తగ్గినట్లు అధికారులు పేర్కొన్నారు. దీంతో ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం

మిగతా 2లో..

## ఓటేసేందుకు వెళ్తూ మృత్యుఒడిలోకి..

• మెదక్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం
• దుర్ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురి మృతి

మెదక్(జనంసాక్షి):మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలం కోలపల్లి గ్రామ సమీపంలో శనివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. పంచాయతీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు వెళ్తున్న క్రమంలో ఈ దుర్ఘటన చోటు చోసుకుంది. మృతులు కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం మాగీ గ్రామానికి చెందిన లింగమయ్య, సాయమ్మ, సాయిలు, మానసగా గుర్తించారు.

మిగతా 3లో..

# నల్లమల సాగర్ ప్రాజెక్టుకు అనుమతులివ్వొద్దు

ఉందని లేఖలో పేర్కొన్నారు. గతంలో పోల వరం-బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రతిపా దించగా.. ప్రీ ఫీజిబిలిటీ నివేదికను కేంద్ర అటవీ, పర్యావరణశాఖ తిరస్కరించినట్లు గుర్తు చేశారు. ఆ ప్రాజెక్టు స్థానంలో తాజాగా నల్ల మల సాగర్ నిర్మాణానికి డీపీఆర్ తయారీ కోసం ఏపీ సర్కారు టెండర్ నోటీసు విడుదల చేసిందని పేర్కొన్నారు. 2026-2031 సంవత్సరాలకు తెలంగాణలోని ప్రాణహిత చేవెళ్ల సుజల స్రవంతి, నారాయణ్‌పేట్-కొడంగల్ లిఫ్ట్, సీతారామ లిఫ్ట్, పాలమూరు, రంగారెడ్డి లిఫ్ట్, ముక్తేశ్వర్ లిఫ్ట్, మోడికుంట వాగు, చనక-కొరాట ప్రాజెక్టులకు పీఎంకేఎస్‌వై-ఏఐబీపీ కింద నిధులు కేటాయించాలని ఉత్తమ్ విజ్ఞప్తి చేశారు. కృష్ణా ట్రైబ్యునల్-2 విచారణ త్వరగా పూర్తి చేసి.. ఈ ప్రాజెక్టులకు అనుమతులివ్వాలని కోరారు. పాలమూరు -రంగారెడ్డి తొలిదశ, సమ్మక్క-సారక్క ప్రాజెక్టుల డీపీఆర్‌లు ఇప్పటికే కేంద్ర జలసంఘానికి అందించామని తెలిపారు. ఈ రెండు ప్రాజక్టులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని కోరారు. మంత్రి రాసిన లేఖను రాష్ట్ర నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా.. జలశక్తి కార్యదర్శికి అందజేశారు

# ఓట్ చోరీపై తేల్చేద్దాం..

సవాల్ విసిరారని గుర్తు చేశారు. కానీ హోంమంత్రి దాని గురించి ఎలాంటి సమాధానం ఇవ్వలేదని విమర్శించారు. ఓట్ చోరీ అంశాన్ని హైలైట్ చేయడానికి కాంగ్రెస్ పార్టీ డిసెంబర్ 14న భారీ ర్యాలీ నిర్వహిస్తోందని అన్నారు. సీనియర్ నాయకులందరూ దిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్ లో సమావేశమై, అక్కడి నుంచి బస్సులో రామ్ లీలా మైదాన్ కు చేరుకుంటారని స్పష్టం చేశారు.

**'ఓట్ చోరీ గురించి ప్రజల్లో కార్యకర్తలు అవగాహన పెంచుతున్నారు'**

"ఓట్ చోరీకి వ్యతిరేకంగా దేశంలో ఐదు కోట్లకు పైగా సంతకాలను సేకరించాం. కాంగ్రెస్ కార్యకర్తలు ఓటు చోరీ సమస్య గురించి ప్రజల్లో అవగాహన పెంచుతున్నారు. మేము లేవనెత్తుతున్న ఈ అంశం ప్రజాస్వామ్య విలువలకు ప్రాథమికమైనది. ఓటరు జాబితాలో కొందరికి బోగస్ ఓట్లు ఉన్నాయి. ఇంకొందరికి డబుల్ ఓట్లు ఉన్నాయి. రాహుల్ మూడు ప్రెస్ కాన్ఫరెన్స్?ల ద్వారా ఓట్ల అవకతవకలను బయటపెట్టారు. మేము ఎన్నికల కమిషన్?కు ఫిర్యాదు చేశాం. ప్రజలు ఓట్ చోరీ అంశంపై చర్చించుకుంటున్నారు. మేము దీనికి మరింత ఊపునివ్వాలని నిర్ణయించుకున్నాం. ఈ ర్యాలీ తర్వాత 5.5 కోట్ల సంతకాలతో కూడిన ఈ వినతి పత్రాన్ని సమర్పించడానికి మేము రాష్ట్రపతి అపాయింట్ మెంట్ కూడా కోరాం. ఈవీఎంల గురించి చాలా ఫిర్యాదులు ఉన్నాయి. లక్షలాది మంది ఆదివారం జరిగే ర్యాలీలో పాల్గొంటారు. ఇది పార్టీ అంతర్గత కార్యక్రమం" అని కేసీ వేణుగోపాల్ స్పష్టం చేశారు. ఓట్ చోరీ అంశంపై లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, ఇతర ప్రతిపక్ష పార్టీల నాయకులు లేవనెత్తిన ప్రశ్నలకు పార్లమెంట్?లో హోం మంత్రి అమిత్ షా సమాధానం ఇవ్వలేదని కేసీ వేణుగోపాల్ అన్నారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఓట్ చోరీ ద్వారా ప్రధాని అయ్యారని అమిత్ షా ఆరోపించారని పేర్కొన్నారు. ఇలా వ్యాఖ్యానించడం మహాత్మా గాంధీపై ప్రత్యక్ష దాడేనని ఆరోపించారు. అమిత్ షా ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని, అవి పూర్తిగా నిరాధారమైనవని స్పష్టం చేశారు. ఓట్ చోరీపై సభలో అమిత్ షా ఇచ్చిన అనేక సమాధానాలను తాను చూశానని, అవి పూర్తిగా రక్షణాత్మకంగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ బీజేపీ, కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ), ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), ఆదాయపు పన్ను శాఖ (ఐటీ), కేంద్ర ఎన్నికల సంఘానికి (సీఈసీ) వ్యతిరేకంగా పోరాడుతుందని కేసీ వేణుగోపాల్ పేర్కొన్నారు. ఇది ధనబలం, కండబలానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటమని అన్నారు. అయితే దేశ ప్రజలు ఇప్పుడు ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడటం గురించి ఎక్కువ ఆసక్తి చూపుతున్నారని వెల్లడించారు. అందుకే ఓట్ చోరీ, ఇతర అంశాల్లో ప్రజలు తమకు అండగా నిలుస్తారని విశ్వసిస్తున్నామని అన్నారు.

# కాలుష్య కోరల్లో తల్ల'ఢిల్లీ'

ప్రయాణికులకు అడ్వైజరీ జారీ చేసింది. ఎయిర్‌పోర్టులో విమాన సర్వీసులు సాధారణంగానే కొనసాగుతున్నాయని.. విమానాల సమయాల్లో మార్పులను తెలుసుకోవడానికి ప్రయాణికులు సంబంధిత విమానయాన సంస్థలను సంప్రదించాలని సూచించింది. రాజధానిలోని 18 ప్రాంతాల్లో 400 కంటే ఎక్కువ వాయునాణ్యత సూచీలు నమోదైనట్లు కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులు పేర్కొన్నారు. వివేక్ విహార్ (437), వజీర్‌పూర్ (443), ఆనంద్ విహార్ (434), జహంగీర్‌పురి (439), నరేలా (425), బవానా (424), నోయిడా (422) ఏక్యూఐలతో అత్యంత ప్రభావిత ప్రాంతాలుగా ఉన్నాయన్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో కాలుష్య స్థాయిలు తీవ్రమైన జోన్‌లోకి ప్రవేశిస్తున్నందున నియంత్రణ చర్యలను ముమ్మరం చేస్తున్నామన్నారు. ఇదీ చదవండి: బోగీలోకి దూసుకొచ్చిన యువకులు.. టాయిలెట్‌లో లాక్ చేసుకున్న మహిళ

# మాటలతో యుద్ధాలు గెలవలేం

ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో జరిగిన కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్‌లో ఆయన మాట్లాడారు. క్రమశిక్షణ, ప్రణాళిక, వేగంగా కచ్చితమైన నిర్ణయాలను అమలుచేయడం ద్వారా అసలైన దృఢత్వం లభిస్తుందన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు తీవ్ర నష్టం వాటిల్లినప్పటికీ.. తామే విజయం సాధించామంటూ ఆ దేశం ప్రకటనలు చేసుకుంటోంది. ఈ నేపథ్యంలోనే సీడీఎస్ నుంచి స్పందన వచ్చింది. బలహీన వ్యవస్థల కారణంగా ప్రపంచంలోని పలు ప్రాంతాలు అస్థిరత్వంతో కొట్టుమిట్టాడుతున్నాయని, దానివల్ల తరచూ అభద్రత, ఘర్షణాత్మక పరిస్థితులు కనిపిస్తుంటాయని దాయాదికి కౌంటర్ ఇచ్చారు. "అదే సమయంలో మనకు స్థిరమైన ప్రజాస్వామ్య వ్యవస్థ ఉంది. సాయుధ దళాల నైపుణ్యం, దృఢమైన వ్యవస్థలు భారత్ బలం. ప్రపంచవ్యాప్తంగా వస్తోన్న మార్పులను భారత బలగాలు అందిపుచ్చుకుంటున్నాయి" అని చౌహాన్ అన్నారు. ఈ సందర్భంగా కొత్తగా విధుల్లోకి చేరనున్న యువ అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే దేశ సేవకు తమ పిల్లల్ని అందించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. "ఈ అకాడమీలో క్యాడెట్లకు అత్యుత్తమ శిక్షణ అందింది. విధిలో నిర్లక్ష్యం పనికిరాదు. ఎవరు చేసే తప్పులకు వారే బాధ్యులు అవుతారు. ఒకప్పుడు యుద్ధాలు క్షేత్రస్థాయిలో జరిగేవి. కానీ ఇప్పుడు సాంకేతికతదే కీలకపాత్ర. ఆపరేషన్ సిందూర్ కొనసాగుతూనే ఉంటుంది. ఎప్పుడూ అలర్ట్‌గా ఉండాలి" అని సూచనలు చేశారు. పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్ తో భారత బలగాలు గట్టిగా బదులిచ్చిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబంలోని 10 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే.

# చమురు అక్రమ రవాణా

- **ఒమన్‌లో నౌకను ఆధీనంలోకి ఇరాన్**
- **భారత్, శ్రీలంక, బంగ్లాదేశ్‌లకు చెందిన 18 మంది సిబ్బంది అరెస్టు**

**ఒమన్(జనంసాక్షి):** ఒమన్‌లో భారీ పరిమాణంలో చమురును మోసుకెళ్తున్న ఒక నౌకను ఇరాన్ సీజ్ చేసింది. అందులో భారతీయులతోపాటు శ్రీలంక, బంగ్లాదేశ్‌లకు చెందిన 18 మంది సిబ్బంది ఉన్నట్లు స్థానిక మీడియా వెల్లడించింది. గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో శుక్రవారం అర్ధరాత్రి తర్వాత ఈ ఘటన జరిగింది. 60 లక్షల లీటర్ల చమురును అక్రమంగా తరలిస్తున్నారని, అందుకే నౌకలోని నావిగేషన్ వ్యవస్థలన్నింటినీ నిలిపివేశారని ఇరాన్ మీడియా వెల్లడించింది. గల్ఫ్‌లో అక్రమంగా ఇంధనం రవాణా చేస్తోన్న నౌకలను అడ్డుకుంటున్నట్లు ఇరాన్ ఇప్పటికే పలుమార్లు వెల్లడించింది. చమురు ఎగుమతి చేస్తోన్న దేశాల్లో ఒకటైన ఇరాన్‌లో చమురు ధరలు అతి తక్కువగా ఉంటాయి. అందుకే ఇక్కడినుంచి ఇతర దేశాలకు అక్రమంగా ఎగుమతి చేసి, కొందరు భారీ లాభాలు ఆర్జిస్తున్నారు.

# సన్‌రైజ్ హీరో రేవంత్

విన్నర్, రన్నరప్ జట్ల సభ్యులకు మెస్సి, సీఎం రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీ ట్రోఫీలు అందించారు. మ్యాచ్ సందర్భంగా.. ఉప్పల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన లేజర్ షో ఆకట్టుకుంది. రాహుల్ సిప్లిగంజ్, మంగ్లీ మ్యూజికల్ ఈవెంట్ అభిమానులను అలరించింది. అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా' కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఉప్పల్ మైదానంలో శనివారం జరిగిన ఫ్రెండ్లీ ఫుట్‌బాల్ మ్యాచ్‌లో.. మెస్సి జట్టుపై 3-0 గోల్స్‌తో సింగరేణి ఆర్ఆర్ జట్టు విజయం సాధించింది. విన్నర్, రన్నరప్ జట్లకు మెస్సి, సీఎం రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీ.. ట్రోఫీలు అందించారు. ఈ సందర్భంగా మెస్సి మాట్లాడుతూ.. హైదరాబాద్ వచ్చి తెలుగు ప్రజలను కలవడం సంతోషంగా ఉందన్నారు. ఇక్కడి ప్రజలు చూపించిన అభిమానం తనకు ఎంతో శక్తినిచ్చిందని పేర్కొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.







# ఛ్ఛ్.. మెస్సీని మిస్సయ్యాం

**కోల్‌కతా,డిసెంబర్13(జనంసాక్షి):** ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సి భారత పర్యటన మొదలయ్యింది. మూడు రోజుల పాటు ఆయన ఇండియాలో పర్యటించనున్నారు. శనివారం కోల్‌కతాతో పాటు హైదరాబాద్‌లో ఆయన పర్యటించారు. ఈ ఉదయం కోల్‌కతాలో ఏర్పాటు చేసిన తన విగ్రహాన్ని వర్చువల్‌గా ఆవిష్కరించారు. అనంతరం సాల్ట్ లేక్ స్టేడియానికి ఆయన వెళ్లారు. కేవలం 10 నిమిషాలు మాత్రమే ఆయన అక్కడ ఉన్నారు. ఆ వెంటనే అక్కడినుంచి వెళ్లిపోయారు. ఆయనను చూడ్డానికి వచ్చిన ఫ్యాన్స్ తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. మ్యాచ్ ఆడతానని చెప్పి ఆడకుండా వెళ్లిపోయాడని ఫ్యాన్స్ తీవ్ర స్థాయిలో రెచ్చిపోయారు. ఆగ్రహం వ్యక్తం చేస్తూ స్టేడియంలో కుర్చీలు విరగ్గొట్టారు. విరగ్గొట్టిన కుర్చీలను సాల్ట్ లేక్ స్టేడియంలోని ట్రాక్‌పై పడేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక, ఈ సంఘటనపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. మెస్సికి క్షమాపణ చెప్పారు. ఈ మేరకు ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'సాల్ట్ లేక్ స్టేడియంలో నిర్వాహణ లోపం గురించి తెలిసి షాక్‌కు గురయ్యాను. బాధ కూడా వేసింది. నేను స్టేడియానికి వస్తూ ఉన్నాను. లియోనల్ మెస్సి, స్పోర్ట్స్ లవర్స్, మెస్సి ఫ్యాన్స్‌కు క్షమాపణ చెబుతున్నాను. సంఘటనపై నేను ఎంక్వైరీ కమిటీ వేస్తున్నాను. కమిటీ ఈ సంఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తుంది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకుంటాము. మరో సారి స్పోర్ట్స్ లవర్స్‌కు నా హృదయ పూర్వక క్షమాపణలు చేబుతున్నాను' అని ఆమె అన్నారు.

నిర్వాహకుడి అరెస్ట్

కోల్‌కతాలోని సాల్ట్ లేక్ స్టేడియంలో శనివారం మధ్యాహ్నం ఫుట్‌బాల్ లెజెండ్ లియోనెల్ మెస్సీని సత్కరించే కార్యక్రమంలో పెద్ద గందరగోళం చెలరేగింది. ఈ కార్యక్రమంలో మెస్సీని చూడటానికి వేలాది మంది అభిమానులు గుమిగూడారు. కానీ వాళ్లు ఈ ఫుట్‌బాల్ స్టార్‌ను కనీసం చూడలేకపోవడంతో స్టేడియంలో పెద్ద గందరగోళం మొదలైంది. తమ అభిమాన స్టార్‌ను కలవ లేకపోవడంతో అభిమానులు కోపంతో స్టేడియంలో కుర్చీలు, వాటర్ బాటిల్స్ విసిరి పెద్ద గొడవ సృష్టించారు. ఈ సందర్భంగా పలువురు అభిమానులు మాట్లాడుతూ.. కేవలం మెస్సీని చూడటానికి రూ.5 వేల నుంచి రూ.25 వేల వరకు ఖర్చు చేసి టిక్కెట్లు కొనుగోలు చేశామని పేర్కొన్నారు. అయినప్పటికీ తాము తమ అభిమాన ఆటగాడిని ఒక్కసారి కూడా చూడలేకపోయినట్లు తెలిపారు. స్టేడియంలో చెలరేగిన గందరగోళం తర్వాత ఈవెంట్ నిర్వాహకుడు సతద్రు దత్తాను అరెస్టు చేసినట్లు లా అండ్ ఆర్డర్ అదనపు డైరెక్టర్ జనరల్ (ఎడిజి) జావేద్ షమీమ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయనపై ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని, ఈ ఘటనపై దర్యాప్తు జరుగుతోందని అన్నారు. 14 ఏళ్ల తర్వాత మెస్సీ భారతదేశానికి వచ్చారు.

# నేడు రెండోవిడత పల్లెపోరు



అభ్యర్థులు పోటీలో ఉన్నారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగనుంది. అనంతరం 2 గంటల నుంచి కౌంట్ పక్రియ ప్రారంభం కానుంది. ఇదిలా ఉండగా, ఇటీవల ముగిసిన తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారాయి. మొత్తం 3,834 సర్పంచ్, 27,600కు పైగా వార్డులకు జరిగిన తొలి విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభమైన కౌంటింగ్‌లో అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు అద్భుతమైన సత్తా చాటారు. తొలి విడతలో మెజారిటీ స్థానాలను కైవసం చేసుకున్న కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు ఏకంగా 2,872 స్థానాల్లో విజయం సాధించారు. పల్లెపోరును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని ప్రకటించినా, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ మద్దతుదారులు కేవలం 1,160 స్థానాల్లో మాత్రమే గెలుపొందారు. బీజేపీ మద్దతుదారులు దారుణంగా కేవలం 195 స్థానాలకే పరిమితమయ్యారు. 460 మంది స్వతంత్ర అభ్యర్థులు కూడా విజయం సాధించారు. తొలి విడత ఎన్నికల సందర్భంగా, కౌంటింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు విజయోత్సవ ర్యాలీలకు అనుమతి ఇవ్వలేదు. ఇప్పుడు, తొలి విడత ఫలితాల జోరుతో రెండో విడత పోలింగ్‌కు అన్ని రాజకీయ పార్టీలు, అధికారులు సన్నద్ధమయ్యారు. ఇక మూడో విడత ఎన్నికలకు పోలింగ్ ఈనెల 17న జరుగనుంది. వికారాబాద్ జిల్లాలో రెండో విడత సర్పంచ్ ఎన్నికలు సాఫీగా జరిగేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ప్రతీక్? జైన్ సూచించారు. ఈ నెల 14న 7 మండలాల్లో పోలింగ్ ఉందన్నారు. 13 ఉదయం డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకుని, సాయంత్రం పోలింగ్ మెటీరియల్ ను తీసుకొని బూత్‌లకు వెళ్లిపోయేలా ఆదేశాలు ఇచ్చారు. గుర్తింపు లేని వ్యక్తులను పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించవద్దన్నారు.

# హైదరాబాద్‌లో డ్రగ్స్ పట్టివేత..

హైదరాబాద్(జనంసాక్షి): నగరంలో టాస్క్‌ఫోర్స్, లంగర్ హౌస్ పోలీసులు సంయుక్తంగా దాడి చేసి డ్రగ్స్‌ను పట్టుకున్నారు హ్యాష్ ఆయిల్‌ను సరఫరా చేస్తున్న అంతర్‌రాష్ట్ర ముఠా సభ్యులను అరెస్టు చేశారు. ఐదుగురు నిందితులను పోలీసు స్టేషన్‌కు తరలించి విచారిస్తున్నారు. వారి నుంచి హ్యాష్ ఆయిల్, 5 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ డ్రగ్స్ విలువ రూ.70 లక్షలు ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు.

# డ్రైనేజీలో బ్యాలెట్ పత్రాలు..

**ఘటనపై విచారణకు ఎస్ఈసీ ఆదేశాలు**

**నల్గొండ(జనంసాక్షి):** నల్గొండ జిల్లా చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామ పంచాయతీకి సంబంధించిన బ్యాలెట్ పత్రాలు డ్రైనేజీలో కనిపించడం కలకలం సృష్టించిన విషయం తెలిసిందే. కత్తెర గుర్తుకు ఓటువేసి ఉన్న బ్యాలెట్ పత్రాలు మురుగు కాలువలో దర్శనమివ్వడం తీవ్ర గందరగోళానికి దారితీసింది. దీనిపై ఎన్నికల అధికారి, పోలీసులకు భారత రాష్ట్ర సమితి నేతలు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే ఎన్నికల సామగ్రి భద్రపరచడంలో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై విచారణకు రాష్ట్ర ఎన్నికల సంఘం(ఎస్ఈసీ) ఆదేశించింది. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని నల్గొండ కలెక్టర్ ఇలా త్రిపాఠికి ఆదేశాలు జారీ చేసింది. ఘటనకు సంబంధించి స్టేజ్ -2 ఆర్వోపై కలెక్టర్ ఇప్పటికే సస్పెన్షన్ వేటు వేశారు.

# ఓటేసేందుకు వెళ్తూ మృత్యుఒడిలోకి..

శంకరంపేట ఎస్ ఐ ప్రవీణ్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# పేరు మారిస్తే ఏం లాభం?

సంబంధించిన నివేదికపై కాంగ్రెస్ నేత ప్రియాక గాంధీ శనివారం స్పందించారు. ఎంజిఎన్ఆర్ఇజిఎ పేరును మార్చే పక్రియ కోసం ప్రభుత్వ నిధులు ఖర్చవుతాయి. ఇది అనవసరమైన పక్రియ అని ఆమె కేంద్రాన్ని విమర్శించారు. ఈ విషయంపై మీడియాతో మాట్లాడుతూ.. 'ఎంజిఎన్ఆర్ఇజిఎ పేరు మార్చడం వెనుక ఉన్న ఆలోచనలేంటో నాకర్థం కాలేదు. మొదట మహాత్మాగాంధీ పేరు పెట్టారు. ఇప్పుడు ఆ పేరును మార్చాలని ప్రయత్నిస్తున్నారు. ఈ పేరు మార్చే పక్రియ కోసం చాలా ప్రభుత్వ నిధుల్ని ఖర్చు చేయాల్సి ఉంది. కార్యాలయాల నుండి, స్టేషనరీ వరకు.. ఇలా ప్రతిదానికీ పేరు మార్చాలి. ఇది ఖర్చుతో కూడుకున్న పక్రియ. అనవసరంగా ఇలా చేయడం వల్ల ప్రయోజనం ఏమిటి? నాకు అర్థం కాలేదు అని ఆమె కేంద్రాన్ని ప్రశ్నించారు.

# కేరళతో స్థానిక పోరు కాంగ్రెస్ జోరు

పార్టీ ఘన విజయం సాధించింది. పాలక్కాడ్, చెర్పుల్లాస్సేరి, కల్పెట్ట, వంటి మున్సిపాలిటీల్లో ఎల్డీఎఫ్ మెజారిటీ వార్డులను గెలుచుకుంది. కీలక మున్సిపాలిటీల్లో ఇంకా ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. పట్టణ ప్రాంతాల్లో యూడీఎఫ్ ఘన విజయం సాధిస్తోండగా.. గ్రామీణ ప్రాంతాల్లో ఎల్డీఎఫ్ ముందంజలో ఉంటోంది.

తిరువనంతపురంలో కాషాయ జెండా

తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా నేతృత్వంలోని ఎన్డీఏ విజయం సాధించింది. ఈ గెలుపుతో 45 ఏళ్లుగా ఆ స్థానంలో అధికారంలో ఉన్న వామపక్ష పాలనకు ముగింపు పలికింది. తిరువనంతపురం కార్పొరేషన్‌లోని 101 వార్డుల్లో భాజపా 50, ఎల్డీఎఫ్ 29, యూడీఎఫ్ 19, స్వతంత్ర అభ్యర్థులు రెండు స్థానాలు గెలుచుకున్నారు. ఇది ఓ రకంగా చరిత్ర సృష్టించిన విజయంగా భావించాలి. 2020లో జరిగిన ఇదే ఎన్నికల్లో.. ఎల్‌డీఎఫ్ 52 వార్డుల్లో విజయం సాధించింది. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే33 స్థానాల్లో, యూడీఎఫ్ 10 చోట్ల గెలుపొందాయి. అయితే.. 2026లో కేరళలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. తాజాగా జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఆధిక్యం సాధించడం ప్రాధాన్యం సంతరించుకుంది. సుమారు నాలుగు దశాబ్దాల అనంతరం.. కమ్యూనిస్టు కంచుకోటలో కాషాయ జెండా ఎగరడంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా విజయం సాధించడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. కేరళ రాజకీయాల్లో ఇదో కీలక మలుపుగా అభివర్ణించారు. క్షేత్రస్థాయిలో తమ కార్యకర్తలు చేసిన కృషి వల్లే దాదాపు 45 ఏళ్లుగా ఈ స్థానంలో అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్‌ను ఓడించ గలిగినట్లు పేర్కొన్నారు. ఈ విజయం కోసం శ్రమించిన భాజపా కార్యకర్తలను అభినందించారు. కేరళ అభివృద్ధి భాజపాతో మాత్రమే సాధ్యమని ప్రజలు నమ్మడం వల్లే తమ పార్టీ విజయం సాధించిందన్నారు. తిరువనంతపురం అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి భాజపా కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఇది తొలి అడుగు మాత్రమేనని కూడా వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ అక్కడి ప్రజలకు ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం కేరళ రాజకీయాల్లో ఓ కీలక మలుపు అని ఆయన అభిప్రాయపడ్డారు. తిరువనంతపురం ప్రజలకు ధన్యవాదాలు! నగర కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ-ఎన్డీఏకు ఆధిక్యం లభించడం కేరళ రాజకీయాల్లో ఓ కీలక మలుపు. రాష్ట్ర అభివృద్ధి ఆకాంక్షలను మా పార్టీ మాత్రమే తీర్చగలదని ప్రజలు భావిస్తున్నారు. ఈ శక్తిమంతమైన నగరాభివృద్ధికి, ప్రజలకు జీవన సౌలభ్యాన్ని పెంపొందించేందుకు మా పార్టీ కృషి చేస్తుంది. ఈ ఎన్నికల్లో అద్భుత ఫలితాలను సాధించడంలో శ్రమించిన బీజేపీ కార్యకర్తలందరికీ నా కృతజ్ఞతలు. అట్టడుగు స్థాయి నుంచి పనిచేయడంలో కార్యకర్తల దీర్ఘకాల కృషి, పోరాటాలను నేడు మనం గుర్తుచేసుకోవాలి. మన కార్యకర్తలే మనకు బలం' అని మోదీ పేర్కొన్నారు. తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన భాజపా నేతలకు కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఫలితాలు నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమన్నారు. 45 ఏళ్లుగా అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్ చేస్తున్న అక్రమాలను చాలాసార్లు ప్రశ్నించానని..వారి పాలన నుంచి బయటపడాలని ప్రజలు కూడా కోరుకుంటున్నట్లు ఈ ఫలితాలతో తేలిందన్నారు.

# హిట్-అండ్-రన్ కేసులో బెయిల్‌కు నో..

నేరానికి గానూ అతడు కొద్ది రోజుల పాటు జైల్లోనే ఉండాలని ఆదేశించింది. గతేడాది ముంబయిలోని వర్లీ ప్రాంతంలో శివసేన నేత రాజేశ్ షా కుమారుడు మిహిర్ షా మద్యం మత్తులో బీఎండబ్ల్యూ కారును వేగంగా నడుపుతూ ముందు వెళ్తున్న స్కూటీని ఢీకొట్టాడు. దీంతో స్కూటీపై ఉన్న దంపతులు ఎగిరిపడ్డారు. వేగంగా వెళ్తున్న కారు మహిళపై నుంచి దూసుకెళ్లడంతో కావేరి నక్వా (45) అక్కడికక్కడే మరణించగా.. ఆమె భర్త గాయపడ్డారు. అయితే, ప్రమాదం తర్వాత మిహిర్ ఘటనకు కొద్ది దూరంలో తన కారును వదిలేసి ఆటోలో అక్కడి నుంచి పరారయ్యాడు. అనంతరం పోలీసులు అతడిని అరెస్టు చేశారు. ఈ కేసులో బెయిల్ ఇవ్వాలని మిహిర్ ముంబయి హైకోర్టులో పిటిషన్ వేయగా న్యాయస్థానం నిరాకరించింది. దీంతో అతడు సుప్రీంను ఆశ్రయించాడు.

అమెరికా 'సిలికా' ప్రోగ్రామ్.. భారత్‌కు దక్కని చోటు

ఏఐ పురోగతికి అవసరమైన సిలికాన్ సప్లయ్ చైన్ కోసం అమెరికా విదేశాంగశాఖ 'ప్యాక్స్ సిలికా' ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. ఇందులో జపాన్, దక్షిణకొరియా, సింగపూర్, నెదర్లాండ్స్, యూకే, ఇజ్రాయెల్, యూఏఈ, ఆస్ట్రేలియా దేశాలు భాగంగా ఉన్నాయి. అయితే, ఇందులో భారత్‌కు చోటు దక్కకపోవడం గమనార్హం. దీన్ని లక్ష్యంగా చేసుకొని ప్రతిపక్ష కాంగ్రెస్ ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించింది. హైటెక్ సరఫరా గొలుసులపై చైనా ఆధిపత్యాన్ని తగ్గించేందుకు అమెరికా దీన్ని ఏర్పాటుచేసినట్లు ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఇటీవల మోదీ-ట్రంప్ సంబంధాల్లో వచ్చిన అపార్థాల నేపథ్యంలో భారత్‌కు ఇందులో చోటు దక్కదని తాము భావించామని, ఈవిషయం తమను ఆశ్చర్యపరచలేదని ఎద్దేవా చేశారు. ఈ బృందంలో భాగమై ఉంటే.. అది మనకు ఎంతో ప్రయోజనకరంగా ఉండేదని అభిప్రాయపడ్డారు. గొప్ప స్నేహితుడైన ట్రంప్‌తో గురువారం ఫోన్‌లో మాట్లాడినట్లు మోదీ ఎక్స్‌లో పోస్టు చేసిన విషయాన్ని ఈసందర్భంగా ప్రస్తావించారు. ఇక, యూఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రకారం.. సిలికాన్ సరఫరా కోసం బలవంతంగా ఇతర దేశాలపై ఆధారపడకుండా ఉండేందుకు ఈ 'ప్యాక్స్ సిలికా' ప్రోగ్రామ్‌ను తీసుకొచ్చినట్లు పేర్కొంది. ఏఐకి సంబంధించిన పరికరాలు, సామర్థ్యాలను రక్షించడంతో పాటు, సాంకేతికతల అభివృద్ధిలో భాగంగా దీన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపింది. ఇదిలాఉండగా.. వచ్చే ఏడాది భారత్‌లో ఇండియా-ఏఐ ఇంపాక్ట్ సమిట్ 2026 జరగనున్న సంగతి తెలిసిందే. ఇటీవల ఫ్రాన్స్‌లో జరిగిన ఏఐ-యాక్షన్ సమిట్‌లో ప్రధాని మోదీ దీన్ని ప్రకటించారు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో నిర్వహిస్తున్న తొలి ఏఐ సదస్సు ఇదే.

# హెచ్-1బీ వీసా ఫీజు పెంపుతో అమెరికాకే శరాఘాతం

ఏ అధ్య క్షుడు విస్మరించరు' అని అన్నారు. ఈ రుసు ము ప్రభుత్వం, ప్రైవేటు యజమానులపైనా ఆర్థిక భారాన్ని మోపుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. కీలక రంగాల్లో కార్మికుల కొ రత ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే విద్య, ఆరోగ్య సంరక్షణ వంటి కీలక రంగాల్లో నైపుణ్యం కలిగిన హెచ్-1బీ వీసాదారుల కొరత ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. ఇది మరింత తీవ్రతరం అవుతుందన్నారు. ఇక, భారత దిగుమతులపై ట్రంప్ ఇటీవల 50శాతం సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. దీన్ని వ్యతిరేకిస్తూ అమెరికా ప్రతినిధుల సభలోని ముగ్గురు సభ్యులు ఓ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. డెబోరా రాస్, మార్క్ వీసీ, రాజా కృష్ణమూర్తి ఈ తీర్మానం తీసుకొచ్చారు. ఈ సుంకాలు చట్టవిరుద్ధమైనవని, వీటి వల్ల అమెరికన్లకే ఎక్కువగా నష్టం కలుగుతుందని పేర్కొన్నారు. కాగా అమెరికా కాంగ్రెస్ (పార్లమెంటు) దిగువ సభ ఈ ఆర్థిక సంవత్సర రక్షణ కార్యక్రమాల కోసం 90,100 కోట్ల డాలర్లను వెచ్చించడానికి ఉద్దేశించిన బిల్లుకు బుధవారం ఆమోద ముద్ర వేసింది. ఇది తరవాత ఎగువ సభ సెనెట్ ఆమోదం కోసం వెళుతుంది. వారం రోజుల్లోగా అక్కడ ఆమోదం పొందే అవకాశం ఉంది. ఈ బిల్లును జాతీయ రక్షణ అధీకృత చట్టంగా వ్యవహరిస్తారు. సైనిక దళాలకు వేతనం పెంచడానికి, ఆయుధ సేకరణను వేగవంతం చేయడానికి కూడా బిల్లు ఏర్పాటు చేస్తోంది. ఇటీవల కరీబియన్ సముద్రంలో మాదకద్రవ్యాలను దొంగరవాణా చేస్తున్న బోట్లపై అమెరికా రక్షణ దళాలు 20సార్లకు పైగా దాడులు చేశాయి. ఇటీవల కరీబియన్ సముద్రంలో మాదకద్రవ్యాలను దొంగరవాణా చేస్తున్న బోట్లపై అమెరికా రక్షణ దళాలు 20సార్లకు పైగా దాడులు చేశాయి. ఆ దాడుల వీడియోలను దిగువ సభకు చూపాలనీ, అంతవరకు రక్షణ మంత్రి పీటర్ హెగ్సెత్ ప్రయాణ బడ్జెట్‌కు 25 శాతం కోత పెట్టాలని బిల్లు నిర్దేశించింది. వచ్చే రెండేళ్ల వరకు ఉక్రెయిన్‌కు ఆయుధ సహాయం చేయడానికి ఏటా 40 కోట్ల డాలర్లను కేటాయించింది. ఐరోపా గడ్డపై కనీసం 76,000 మంది అమెరికన్ సైనికులను, ఆయుధాలను మోహరించి ఉంచాలని కూడా తీర్మానించింది. దక్షిణ కొరియాలో కనీసం 28,500 మంది అమెరికన్ సైనికులను ఉంచాలనీ పేర్కొంది. వాతావరణ మార్పుల నిరోధానికి అమెరికా వెచ్చించాల్సిన నిధులకు బిల్లు 160 కోట్ల డాలర్ల మేర కోత పెట్టింది.


## ములుకనూరు సహకార సంఘం అభివృద్ధి కార్యక్రమాలపై
# సహకార్ భారతి నేతల ప్రశంసలు



**భీమదేవరపల్లి, డిసెంబర్ 13 (జనంసాక్షి) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ములుకనూరు గ్రామంలోని ములుకనూరు సహకార సంఘంను దేశస్థాయి సహకార ఉద్యమ నేతలు సందర్శించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా సహకార్ భారతి జాతీయ కార్యనిర్వాహక మండలి సభ్యుడు, క్యాంప్కో సహకార సంఘం అధ్యక్షుడు ఎస్.ఆర్.సతీష్ చంద్ర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అలాగే సహకార్ భారతి ఆంధ్రప్రదేశ్–తెలంగాణ సంఘటన్ ప్రముఖ్ హైదరాబాద్ పొన్నాల యాదగిరి,సహకార్ భారతి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు హనుమకొండ అకారపు ఉమేందర్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఆముదాల భాస్కర్,జిల్లా ఉపాధ్యక్షుడు నల్లపు కోటేశ్వర్,జిల్లా కార్యదర్శి లెక్కల ఇంద్రసేనారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ములుకనూరు సహకార సంఘం ద్వారా సభ్యులకు అందిస్తున్న సేవలు అమలులో ఉన్న అభివృద్ధి కార్యక్రమాల వివరాలను డాక్యుమెంటరీతో పాటు ప్రజెంటేషన్ రూపంలో నేతలకు వివరించారు. వ్యవసాయ రుణాలు సభ్యుల సంక్షేమ పథకాలు ఆర్థిక స్వావలంబన దిశగా తీసుకుంటున్న చర్యలు సహకార వ్యవస్థను బలోపేతం చేయడానికి చేపడుతున్న కార్యక్రమాలపై నేతలు సంతృప్తి వ్యక్తం చేశారు. ములుకనూరు సహకార సంఘం చేపడుతున్న సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రంలోని ఇతర సహకార సంఘాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని సహకార్ భారతి నేతలు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సంఘ జనరల్ మేనేజర్ యం.రాం రెడ్డితో పాటు సంఘ ఉద్యోగులు పాల్గొన్నారు.


# మెస్సీ కోసం హనీమూన్ క్యాన్సిల్

- యువతి వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్



**కోల్‌కతా, డిసెంబర్13 (జనంసాక్షి) :** భారత ఫుట్‌బాల్ అభిమానులు ఎంతోగానో ఎదురుచూస్తోన్న రోజు రానే వచ్చింది. అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సి ఇండియాలో అడుగుపెట్టాడు. 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా' పేరుతో సాగనున్న ఈ పర్యటనలో భాగంగా.. మెస్సి కోల్‌కతా చేరుకున్నాడు. కోల్‌కతా అంతా ఇప్పుడు అంతా మెస్సి జపమే చేస్తోంది. 2011 తర్వాత ఈ స్టార్ ఆటగాడు ఇక్కడికి రావడం ఇదే తొలిసారి. ఈ నేపథ్యంలో అభిమానులంతా భారీ ఎత్తున ఇప్పటికే స్టేడియానికి చేరుకున్నారు. ఇందులో ఓ లేడీ ఫ్యాన్ మాట్లాడిన మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. గత శుక్రవారమే నాకు పెళ్లి అయింది. మెస్సి ఇక్కడికి వస్తున్నాడని తెలిసి.. పట్టరాని సంతోషంలో మునిగిపోయాం. ఈరోజు మా హనీమూన్ షెడ్యూల్ ఉంది. కానీ మెస్సిని చూడటం కోసం మా హనీమూన్ రద్దు చేసుకున్నాం. నేను, నా భర్త మెస్సిని చూడటం కోసం ఈ నిర్ణయం తీసుకున్నాం. ఇప్పటికే ఇక్కడికి వచ్చి దాదాపు రెండు గంటలైంది. మరికొద్ది సేపట్లో మెస్సిని చూడబోతున్నాం. ఇది జీవితంలో ఒకే ఒక్కసారి వచ్చే అవకాశం. హనీమూన్‌కి ఎప్పుడైనా వెళ్లొచ్చు.. అందుకే మెస్సిని చూసే అవకాశాన్ని చేజార్చుకోవాలని అనుకోలేదు' అని ఓ మహిళ మెస్సిపై తన అభిమానాన్ని వివరించింది. చాలా మంది అభిమానులు మెస్సిన చూడటం కోసం ఎంతో ఆసక్తిగా, ఉత్సుకతతో ఎదురుచూస్తున్నారు. ఒక్కొక్కరు తమ అభిమానాన్ని ఒక్కో రకంగా వెల్లడిస్తున్నారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# 38వ బుక్ ఫెయిర్ డిసెంబర్ 19 నుంచే




- పుస్తక స్ఫూర్తి, బాలోత్సవంతో ప్రణాళికాబద్ధంగా నిర్వహణ
- హెచ్‌బిఎఫ్ సొసైటీ వెల్లడి
- తెలుగు ప్రముఖులు అందెశ్రీ, అనిశెట్టి రజిత, కొంపల్లి వెంకట్ గౌడ్ పేర్లతో వేదికలు

**హైదరాబాద్ సిటీ (జనంసాక్షి) :** తెలంగాణ సాహితీప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 38వ హైదరాబాద్ బుక్ ఫెయిర్ను ఈ నెల 19 నుంచి 29 వరకు 11 రోజుల పాటు అదుతే రీతిలో, ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్నామని హైదరాబాద్ బుక్ ఫెయిర్ సొసైటీ ప్రతినిధులు తెలిపారు. పుస్తకం విశిష్టత, దాని ప్రయోజనాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడమే తమ అంతిమ లక్ష్యమని పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సొసైటీ అధ్యక్షుడు కవి యూకూబ్, ప్రధాన కార్యదర్శి ఆర్. వాసు, ఉపాధ్యక్షుడు బాల్‌రెడ్డి, కోశాధికారి నారాయణరెడ్డి మాట్లాడారు. పుస్తకాన్ని, దాని ప్రాముఖ్యతను సమాజానికి తెలియజెప్పడంతో పాటు, మంచి సమాజాన్ని నిర్మించాలనే ఉద్దేశంతో ఈసారి పుస్తక విక్రయాలు, కొనుగోళ్లతో పాటు ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు సొసైటీ ప్రతినిధులు తెలిపారు. ఇందులో భాగంగా.. పుస్తక స్ఫూర్తి కార్యక్రమం ఉంటుందన్నారు

# నేడు యూపి బిజెపి అధ్యక్ష ఎన్నిక

- కేంద్రమంత్రి పంకజ్ చౌదరి ఏకగ్రీవమయ్యే ఛాన్స్

**లక్నో, డిసెంబర్13 (జనంసాక్షి) :** ఉత్తరప్రదేశ్ బిజెపి అధ్యక్షపదవికి ఆదివారం ఎన్నిక జరుగనుంది. అయితే ఈ ఎన్నికలో రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవికి కేంద్ర సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు చేసే సమయంలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఇద్దరు ఉప ముఖ్యమంత్రులు ఆయన వెంట ఉన్నారు.ఆదివారం రోజు ఓటింగ్ జరుగుతుంది. ఆ తర్వాత కొత్త రాష్ట్ర అధ్యక్షుడి పేరును ప్రకటిస్తారు. అయితే పంకజ్ చౌదరి తప్ప మరెవరూ రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేయలేదు. దీంతో ఓటింగ్ జరిగే అవకాశం చాలా తక్కువ అని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేయడానికి ఆయన ఢిల్లీ నుంచి లక్నోకు వచ్చినప్పుడు ఆయనకు సాదర స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎంపీలందరినీ లక్నోకు పిలిపించామని, వాళ్లతో పాటు తాను కూడా వెళ్తున్నానని ఆయన చెప్పారు. యూపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నిక కావడం గురించి అడిగినప్పుడు, అలాంటిదేమీ లేదని, తాను కేవలం సమావేశానికి వెళ్తున్నానని అన్నారు. అలాగే పార్టీ హైకమాండ్ తనకు ఏ బాధ్యత ఇచ్చినా నెరవేరుస్తానని చెప్పారు. ఆ సమయంలో ఆయనతో పాటు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యూపీ ఎన్నికల పరిశీలకుడు వినోద్ తవ్డే కూడా ఉన్నారు. సీఎం యోగి ఆదిత్యనాథ్, పంకజ్ చౌదరి ఇద్దరూ కూడా గోరఖ్‌పూర్ ప్రాంతానికి చెందినవారు. పంకజ్ చౌదరి తూర్పు ఉత్తరప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్ నుంచి ఏడుసార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. ఆయన తన రాజకీయ జీవితాన్ని కౌన్సిలర్‌గా ప్రారంభించి, గోరఖ్‌పూర్ డిప్యూటీ మేయర్‌గా, ఆపై 1991లో తొలిసారి పార్లమెంటు సభ్యుడయ్యారు. యోగి ఆదిత్యనాథ్ రాజకీయాల్లోకి అడుగుపెట్టిన నాటి నుంచి కూడా ఈ ప్రాంత రాజకీయాల్లో పంకజ్ చౌదరి ఆయనకు ప్రత్యర్థిగా ఉన్నారు. పంకజ్ చౌదరి బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎదగడం ఉత్తరప్రదేశ్ రాజకీయాల్లో యోగి అధికారానికి క్లెం వేయడంగా భావిస్తున్నారు. పంకజ్ చౌదరిని బీజేపీ కేంద్ర నాయకత్వానికి ప్రతినిధిగా పలువురు రాజకీయ విశ్లేషకులు పరిగణిస్తున్నారు.

# మెరిసిన ఉప్పల్ స్టేడియం

- మెస్సీకోసం అభిమానుల రాకతో సందడి
- స్టేడియం చేరుకున్న రాహుల్, రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్13 (జనంసాక్షి) :** హైదరాబాద్‌లో ఫుట్‌బాల్ అభిమానులకు మరుపురాని దృశ్యం ఆవిష్కృతమైంది. అంతర్జాతీయ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీ తొలిసారి నగరానికి రాగా, ఆయన రాకతో ఉప్పల్ స్టేడియం సందడిగా మారింది. మెస్సీతో పాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా స్టేడియంకు చేరుకోవడంతో ఉప్పల్ ప్రాంతంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. మెస్సీ గౌరవార్థం, క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించే ఉద్దేశంతో ఉప్పల్ స్టేడియంలో ఒక ప్రత్యేకమైన ఫ్రెండ్లీ ఫుట్‌బాల్ మ్యాచ్‌ను ఏర్పాటు చేశారు. ఈ మ్యాచ్‌లో రెండు జట్లు తలపడుతున్నాయి అవే సింగరేణి ఆర్‌ఆర్ టీమ్, అపర్ణ మెస్సీ టీమ్. సింగరేణి ఆర్‌ఆర్ టీమ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తుండగా, అపర్ణ టీమ్‌లో ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీ భాగమయ్యారు. ప్రస్తుతం జరుగుతున్న ఈ మ్యాచ్‌ను తిలకించడానికి అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అయితే, మ్యాచ్‌లోని అత్యంత ఆసక్తికర ఘట్టం ఏమిటంటే ఇప్పటికే గ్రౌండ్ లోకి సీఎం రేవంత్ రెడ్డి రాగ, మెస్సీ మ్యాచ్ చివరి ఐదు నిమిషాల్లో గ్రౌండ్‌లోకి దిగి తన జట్టు తరపున ఆడనున్నారు. ఈ అరుదైన దృశ్యాన్ని చూసేందుకు అభిమానులు ఉత్కంఠగా ఎదురుచూస్తూ కూర్చున్నారు. రాజకీయ ప్రముఖులు, ప్రపంచ స్థాయి క్రీడాకారుడు ఒకే వేదికపై ఫుట్‌బాల్ ఆడటం నగర చరిత్రలో ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలిచిపోనుంది.



## మెస్సీతో మ్యాచ్‌లో గోల్ కొట్టిన సిఎం రేవంత్

- స్టేడియంలో రాహుల్, ప్రియాంక కూతురు, కొడుకు

**హైదరాబాద్, డిసెంబర్13 (జనంసాక్షి) :** అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా' కొనసాగుతోంది. గోట్ కప్ పేరుతో ఉప్పల్ స్టేడియంలో ఎగ్జిబిషన్ ఫుట్‌బాల్ మ్యాచ్ జరిగింది. ఈ సందర్భంగా మెస్సి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జట్ల మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్ జరిగింది. సింగరేణి ఆర్‌ఆర్ టీమ్ తరఫున మైదానంలో దిగిన సీఎం రేవంత్‌రెడ్డి గోల్ కొట్టారు. మెస్సి రెండో గోల్స్ రాబట్టారు. మ్యాచ్ ప్రారంభానికి ముందు ఇరు జట్లతో కలిసి మెస్సి, రేవంత్ ఫొటోలు దిగారు. అభిమానులకు మెస్సి.. ఫుట్‌బాల్ కిక్ చేసి గిఫ్ట్‌గా ఇచ్చారు. రాహుల్ గాంధీతోపాటు ప్రియాంక గాంధీ కుమారుడు, కుమార్తె ఫుట్‌బాల్ మ్యాచ్‌ను వీక్షించారు.

# సెల్ టవర్ ఎక్కి సర్పంచ్ అభ్యర్థి నిరసన



**ఖమ్మం, డిసెంబర్13 (జనంసాక్షి) :** తొలి విడత పల్లె పోరులో లెక్క తేలింది. గ్రామాల్లో హైఓల్టేజ్ క్రియేట్ చేసిన పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థులు మెజారిటీ గ్రామాల్లో విజయకేతనం ఎగురవేశారు. గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యుల అనుచరులు గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. అయితే ఖమ్మం జిల్లాలో ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి భర్త ఓటమి జీర్ణించుకోలేక పోతున్నాడు. ఊరి కోసం ఏ పని ఉన్నా చేశాను.. ఆపద వస్తే ముందు ఉన్నాను. ఎంతో ఖర్చు చేశాను.. చివరకు సర్పంచ్ ఎన్నికల్లో ఓడించారు.. న్యాయం చేయాలంటూ సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపాడు. కొన్ని గంటల పాటు హైడ్రామా.. ఉత్కంఠ మధ్య చివరకు ఆందోళన విరమించాడు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం హర్యా తండాలో ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా మాలోత్ రంగా భార్య పోటీ చేసింది. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి బానోత్ స్వాతి గెలుపొందింది. అయితే తాను గ్రామంలో సేవ చేస్తున్నా.. డబ్బులు ఖర్చు పెట్టినా గెలవలేదనీ, రిగ్గింగ్, అక్రమాలు చేసి తనను ఓడించారని.. న్యాయం చేయాలని కోరుతూ రంగా గ్రామంలో ఉన్న సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపాడు. దాదాపు ఆరు గంటల పాటు టవర్‌పైనే ఉండటంతో పోలీసులు, ఫైర్ సిబ్బందితో చేరుకుని మాట్లాడే ప్రయత్నం చేసినా ససేమేరా అన్నాడు. చివరకు విచారణ జరిపేందుకు ఎమ్మార్వో హామీతో ఆందోళన విరమించిన రంగా సెల్ టవర్ దిగి వచ్చాడు. దీంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. గతంలోనూ ల్యాండ్ విషయంలో ఇలాగే సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపాడని స్థానికులు అంటున్నారు. న్యాయం చేయకపోతే మళ్ళీ సెల్ టవర్ ఎక్కుతానని మాలోత్ రంగా హెచ్చరించాడు.

# ఓటు వేయడం కోసం వెళ్తూ మృత్యుఒడిలోకి..

- రోడ్డు ప్రమాదంలో నలుగురు దుర్మరం
- మృతులంతా ఒకే కుటుంబ సభ్యులు



**మెదక్ (జనంసాక్షి) :** రెండో విడత పంచాయతీ ఎన్నికల కోసం సొంత ఊరుకు వెళ్తున్న కుటుంబాన్ని మృత్యువు కబళించింది. మెదక్ జిల్లా పెద్ద శంకరం పేట వద్ద 161 జాతీయ రహదారిపై ద్విచక్రవాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టిన ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందారు. మృతులు కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం మాగీ గ్రామానికి చెందినవారిగా గుర్తించారు. మృతులు పేర్లు లింగమయ్య, సాయమ్మ, మానస, సాయి. ఘోర రోడ్ ప్రమాదం తీవ్ర గ్రామాల్లో విషాదం మిగిల్చింది. రేపు జరిగే రెండవ విడత ఎన్నికల పోలింగ్ కోసం భార్యాభర్త, కొడుకు, కూతురు కలిసి ద్విచక్ర వాహనంపై హైదరాబాద్ లింగంపల్లి నుంచి స్వగ్రామానికి ఓటు వేయడానికి వెళ్తుండగా ప్రమాదం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఇది కేవలం ఫ్రెండ్లీ మ్యాచ్

- రేవంత్ ఫుట్‌బాల్‌పై శివసేనారెడ్డి


**హైదరాబాద్, డిసెంబర్13 (జనంసాక్షి) :** స్టార్ ఫుట్‌బాలర్ లియోనెల్ మెస్సీ శనివారం సాయంత్రం భాగ్య నగరానికి చేరుకున్నారు. ఉప్పల్ స్టేడియంలో మెస్సీ జట్టుతో సీఎం రేవంత్ రెడ్డి టీమ్.. ఫ్రెండ్లీ ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ పూర్తిగా స్నేహపూర్వకంగా మాత్రమే జరగనుందని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్ ఛైర్మన్ శివసేనా రెడ్డి తెలిపారు.జరగబోయేది పూర్తిగా ఫ్రెండ్లీ మ్యాచ్.. పూర్తి స్థాయి మ్యాచ్ కాదు. కేవలం క్రీడలను ప్రోత్సహించడానికి మాత్రమే దీన్ని నిర్వహిస్తున్నాం. కోల్‌కతా లాంటి సంఘటనలు హైదరాబాద్ లో జరగవు' అని శివసేనా రెడ్డి చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయంతో విద్యార్థులు క్రీడలవైపు ఆలోచిస్తారని ఆయన అన్నారు. రాజకీయాల్లో అయినా, క్రీడల్లో అయినా.. రేవంత్‌దే పైచేయి అని కొనియాడారు. అంతకముందు.. కోల్‌కతాలో గందరగోళ పరిస్థితులు నెలకొనడంతో మెస్సీ ఎక్కువ సేపు స్టేడియంలో సమయం కేటాయించలేకపోయాడు. మెస్సీని చూసేందుకు జనం భారీఎత్తున తరలిరావడంతో.. భద్రతా కారణాల దృష్ట్యా కేవలం 10 నిమిషాల్లోనే అతణ్ని స్టేడియం నుంచి తీసుకెళ్లిపోయారు నిర్వాహకులు. దీంతో అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. కొందరు ఆగ్రహానికి లోనై స్టేడియంలోని కుర్చీలు విరగ్గొట్టినట్టు సమాచారం.

# పల్లెపోరులో కాంగ్రెస్‌కు పట్టం కట్టాలి

- అభివృద్ధి తర్వాతే నేను ఓటు అడుగుతా
- టైం పట్టొచ్చు కానీ.. అభివృద్ధి పక్క చేస్తా
- మంత్రి సీతక్క హామీ



**కొత్తగూడ, డిసెంబర్ 13 (జనంసాక్షి) :** ప్రతి గ్రామాన్ని అభివ ృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మహబూబాద్ జిల్లా కొత్తగూడ మండలం కేంద్రంలో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి సీతక్క కోరారు. అధికారంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవడం వల్ల మన గ్రామాలే అభివ ృద్ధి చెందుతాయని ఆ శాఖకు నేనే మంత్రిగా ఉన్నానని ఈ ప్రాంతాన్ని మరింత అభివ ృద్ధి చేయాలని లక్ష్యంతో పనిచేస్తున్నానని అన్నారు.రైతులకు రెండు పంటల నీళ్లు అందించడం ప్రధాన లక్ష్యంగా తీసుకోవడం జరిగిందని తెలిపారు.ఈ గ్రామంలో నుంచి పుట్టి పెరిగి ఆనాటి యువత కోసం ముందుకొచ్చిన యువకుడిగా సేవ చేసినందుకు భాగ్యమ్మ కుమారుడు రణధీర్ కు అవకాశం ఇచ్చారు.ఇప్పుడు భాగ్యమ్మ అందరితో కలిసిమెలిసి ఉండే సౌమ్యురాలును గెలిపించాలని అన్నారు.టిఆర్ఎస్ గవర్నమెంట్లో ఈ మండలంలో ఎక్కడ కూడా ఇల్లు ఇయ్యలే... మైలారం తండాకు పోయే దారిలో 20 ఇండ్ల పేరుతో 30 లారీలకు పైగా ఇసుక మాఫియా చేశారు. కొత్తగూడ మండలానికి 500, గంగారం మండలానికి 500, మొత్తం నియోజకవర్గానికి 5000 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామన్నారు. త్వరలో మండలంలో డిగ్రీ కాలేజీ కూడా రాబోతుంది.పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామాల అభివ ృద్ధి ఇది నా బాధ్యత చుట్టుపక్కల గ్రామాలు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అన్ని గ్రామాలను అదుతేంగా డెవలప్ చేసే బాధ్యత నాదేనని, ఈరోజు మాటలు చెప్పి పోయేదాన్ని కాదు ఆరోజు మాట ఇచ్చినం కాబట్టే ఈరోజు ఎక్కడెక్కడ వాగులున్నాయి అక్కడ బ్రిడ్జిలు కడుతున్నాం. ఎక్కడెక్కడ ఇబ్బంది ఉంది అక్కడ ఆ పనులు చేస్తున్నాం. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం కొద్దిగా టైం పట్టొచ్చుగానీ చేసుడు మాత్రం పక్కా... అభివ ృద్ధి చేశాక మళ్ళీ వచ్చి ఓటు అడుగుతా అని మంత్రి సీతక్క అన్నారు.యువత, మహిళలు, పెద్దలు పార్టీ నాయకులు అందరు ఐక్యంగా మండలాన్ని బాగా చేయాలి. మీ గ్రామపంచాయతీ మోడల్ విలేజ్ గా చేయాలని నేను కలగంటున్నా నా కోరిక మండల కేంద్రంలో 12 కోట్లతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తున్నాం. మండలాన్ని అభివ ృద్ధితో వ్యాపారాలు పెరిగి ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయని అన్నారు. మండల గ్రామపంచాయితీ సర్పంచ్ అభ్యర్థిగా భాగ్యమ్మకు అవకాశం ఇవ్వాలని కోరారు. అదేవిధంగా మండలంలో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.



## చాంద్రాయణగుట్టలో
# దారుణం

- బాలుడిని సవతి తండ్రి కిరాతకంగా హత్య

**హైదరాబాద్, డిసెంబర్ 13 (జనంసాక్షి) :** హైదరాబాద్ నగరంలోని చాంద్రాయణగుట్టలో దారుణం చోటుచేసుకుంది. పక్కింటి పిల్లలతో తరచూ గొడవ పడుతున్నాడనే కోపంతో పదేళ్ల బాలుడిని సవతి తండ్రి కిరాతకంగా హత్య చేశాడు. బాలుడి తలను రోడ్డుకేసి బాదడంతో తీవ్రంగా గాయపడగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. పోలీసుల కథనం ప్రకారం.. చాంద్రాయణగుట్టకు చెందిన ఓ మహిళకు గతంలో వివాహమైంది. భర్తతో విభేదాల కారణంగా విడాకులు తీసుకుని, అదే ప్రాంతానికి చెందిన మరో వ్యక్తిని రెండో వివాహం చేసుకుంది. ఆమె మొదటి భర్త కుమారుడైన షేక్ మహ్మద్ అజహర్ (10) కూడా వారితోనే ఉంటున్నాడు. అయితే, అజహర్ తరచూ ఇరుగుపొరుగు పిల్లలతో గొడవ పడేవాడు. ఈ విషయమై స్థానికులు బాలుడి సవతి తండ్రిని నిలదీసేవారు. ఈ క్రమంలోనే ఈ నెల 7న తీవ్ర ఆగ్రహానికి గురైన నిందితుడు.. బాలుడి తలను పట్టుకుని రోడ్డుకేసి బలంగా కొట్టాడు. ఈ ఘటనలో తలకు తీవ్ర గాయాలైన అజహర్‌ను కుటుంబసభ్యులు గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బాలుడు మ ృతి చెందాడు. సమాచారం అందుకున్న చాంద్రాయణగుట్ట పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడైన సవతి తండ్రిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు


## భార్యను చంపి, వీడియో పెట్టి భర్త ఆత్మహత్య



**జయశంకర్ భూపాలపల్లి, డిసెంబర్ 13 (జనంసాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. గణపురం మండలం సీతారాంపురం గ్రామంలో భార్యను హతమార్చి భర్త ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. గ్రామానికి చెందిన బాలాజీ రామాచారి (50) తన భార్య సంధ్య (42)ను తాడుతో ఉరి బిగించి హత్య చేశాడు. అనంతరం అతను కూడా ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు ముందు రామాచారి ఒక వీడియోను రికార్డు చేశాడు. తన భార్య, కూతురు వేధింపులు తట్టుకోలేకే ఈ దారుణానికి పాల్పడినట్లు వీడియోలో పేర్కొన్నాడు. ఆ వీడియోను తన ఫోన్‌లో స్టేటస్‌గా ఉంచినట్లు సమాచారం. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం, రామాచారికి ఇది రెండో వివాహం. మొదటి భార్య మరణించడంతో సంధ్యను వివాహం చేసుకున్నాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మ ృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మోదానీ ఎయిర్ లైన్స్‌కు
# మార్గం సుగమమేనా?!



రెండు వారాలకుపైగా ప్రధాన స్రవంతి వార్తా పత్రికలలో, ఛానళ్లలో విమాన ప్రయాణి కుల ఇబ్బందుల గురించి, హఠాత్తుగా విమానాలు రద్దు చేసిన ఒక ప్రైవేటు విమాన యాన సంస్థ బేహద్బీ గురించీ, ప్రభుత్వ బాధ్యతారహిత నిర్వాకం గురించీ వార్తలూ వ్యాఖ్యాలూ హెూరెత్తుతున్నాయి. అసలు విషయాలు కాకపోయినా కొసరు విషయాలైనా తీవ్రధ్వనితో వినిపిస్తున్నాయి.

ప్రయాణికుల ఇబ్బందులు అనేవి దేశంలో కొత్తవీ కావు, ఎవరూ పెద్దగా పట్టించుకునేవీ కావు. అస్తవ్యస్తమైన ప్రజారవాణా వ్యవస్థ, చాలీచాలని రైళ్లు, అందులోనూ ఇటీవల జనరల్ బోగీల తగ్గింపు, బస్సులు ఇష్టారాజ్యంగా నడవడం, సమయానికి రాకపోవడం, కిక్కిరిసిన బస్సులు, ప్రయాణికుల ఓరిమిని పరీక్షించే ప్రైవేటు రవాణా వాహనాలు – బహుశా దేశంలో కోట్లాది మంది ప్రయాణీకులు ప్రతిరోజూ ఇటువంటి ఇబ్బందులెన్నో అనుభవిస్తూ ఉంటారు. కాని పేద, దిగువ మధ్యతరగతి ప్రజల కష్టాల గురించి పట్టించుకునే వారెవరు? రోజూ చచ్చేవారికోసం ఏడ్చేవారెవరు?

ఒకప్పుడు సంపన్నుల గుత్తాధిపత్యంగా ఉండిన విమాన ప్రయాణం ఇటీవల కొంతవరకు మధ్యతరగతికి కూడా దిగి వచ్చింది గాని, విమానాశ్రయాలు బస్సు స్టాండ్లలా, చేపల మార్కెట్లలా మారిపోయాయని పెద్దల విసుగుదల వ్యాఖ్యలు కూడా వినబడుతూనే ఉన్నాయి. ఏది ఏమైనా విమాన ప్రయాణం అంత సులభమైనదీ, చౌకదీ ఏమీ కాదు. అందుకే విమాన ప్రయాణికుల ఇబ్బందుల గురించి మాట్లాడడంలో సాధారణంగా ఉన్నతవర్గాల పట్ల ఉండే గౌరవప్రపత్తులు కనబడతాయి. వారికి కష్టాలు వచ్చాయంటే మన ప్రచార మాధ్యమాలలో పెద్ద ఎత్తున చర్చకు వచ్చాయి. నిజానికి ప్రతిరోజూ రైలు, బస్సు ప్రయాణాలలో ఇబ్బందులు పడుతున్న కోట్లాది మందితో పోల్చి చూస్తే, కొన్ని వేల మందో, ఎక్కువలో ఎక్కువ లక్షల మందో విమాన ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.

తప్పనిసరిగా వారి ఇబ్బందులు కూడా సమాజం పరిగణనలోకి తీసుకోవలసిందే. కాని సమాజం ఎవరి కష్టాలను పరిగణిస్తుంది, ఎవరి కష్టాలను చూసీ చూడనట్టు వదిలేస్తుంది అనడానికి తాజా విమాన ప్రయాణ సంక్షోభం ఒక ఉదాహరణ. అయితే ఎంతగా చర్చ, వాదవివాదాలు సాగినప్పటికీ, అసలు విషయాలు అసలు చర్చకే రాకపోవడం, ఎక్కడో ఒకచోట ప్రస్తావనకు వచ్చినా, వాటి లోతుల్లోకి వెళ్లకపోవడం కూడా ఇక్కడ గుర్తించవలసిన అంశం.

దేశంలోనూ, కొన్ని విదేశాలకూ కూడా రోజుకు సగటున 2,700 విమాన సర్వీసులు నడుపుతూ దేశంలో అతి పెద్ద విమానయాన సంస్థగా ఉన్న ఇండిగో ఎయిర్ లైన్స్ గత రెండు వారాలలో ఐదు వేలకు పైగా విమాన సర్వీసులను రద్దు చేసింది. ఈ రద్దులు ముందస్తు హెచ్చరికలు లేకుండా చివరి నిమిషంలో జరగడంతో విమాన ప్రయాణికులు దేశవ్యాప్తంగా అనేక విమానాశ్రయాలలో చాలా ఇబ్బందులు పడ్డారు. దేశంలో విమాన సర్వీసుల మార్కెట్ లో 64 శాతం వాటా కలిగి ఉన్న ఇండిగో, హఠాత్తుగా తన సర్వీసులకు అంతరాయం కలిగించడంతో మొత్తంగా విమాన ప్రయాణాలు అల్లకల్లోలం అయిపోయాయి. డిసెంబర్ మొదటి వారంలో ప్రారంభమయిన ఈ విమానయాన సంక్షోభం ఇది రాస్తున్న సమయానికి ఇంకా పూర్తిగా పరిష్కారం కాలేదు. తన విమానాల రద్దు నిర్ణయం వల్ల ఇబ్బందులు పడిన ప్రయాణికులకు ఇండిగో చెల్లిస్తున్న నష్టపరిహారం రు. 500 కోట్ల కన్నా ఎక్కువ అని వార్తలు వస్తున్నాయి.

విమానాలు చివరి నిమిషంలో రద్దయి ఇబ్బందులు పడిన ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కుందామనుకున్నా, దేశంలో ఇండిగోతో పోటీ పడే విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా మాత్రమే గనుక, అవకాశం వచ్చింది గదా అని ఆ సంస్థ టికెట్ ధరలను ఇబ్బడి ముబ్బడిగా పెంచింది. పది వేల రూపాయల లోపు ఉండే టికెట్ ధర యాభై వేల రూపాయల దాకా కూడా పలికింది.

2006లో పౌర విమానయానంలోకి ప్రవేశించిన ఇండిగో ఎయిర్ లైన్స్ 2016 నాటికి 100 కన్నా తక్కువ విమానాలతో, సాలీనా రెండు వేల కోట్ల కన్నా తక్కువ లాభాలతో ఉన్నదల్లా, తర్వాత పది సంవత్సరాలలో విపరీతంగా పెరిగిపోయింది. ప్రస్తుతం ఆ కంపెనీ చేతుల్లో 450 విమానాలున్నాయి. సాలీనా ఎనిమిది వేల కోట్ల రూపాయల లాభం ఆర్జిస్తున్నది. అంతగా ఎదిగిపోయిన, ఎదిగిపోతున్న సంస్థకు ప్రస్తుత సంక్షోభం ఒక పెద్ద ఆఘాతం. రద్దయిన విమానాలకు టికెట్లు కొనుక్కున్నవారికి తిరిగి చెల్లింపు లు, నష్టపరిహారాలు, సిబ్బందిని ఇతర విధుల్లో నియమించడం, మొత్తంగా ప్రయాణికు ల్లో, మార్కెట్లో పోయిన ప్రతిష'ను తిరిగి సంపాదించడం, అన్నిటికీ మించి, మాత ృ సంస్థ అయిన ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్ షేర్ మార్కెట్ ధరల్లో విపరీతమైన పతనం వంటి అనేక కష్టానష్టాలకు ఇండిగో ఎయిర్ లైన్స్ గురి అయింది.

దేశంలో పౌర విమాన యానాన్ని నియంత్రించడానికి, ప్రయాణికుల భద్రత, విమాన సర్వీసుల విధి నిర్వహణలో క్రమశిక్షణ వంటి అనేక వ్యవహారాలు చక్కదిద్దడానికి బాధ్యత వహించవలసిన కేంద్ర ప్రభుత్వ పౌర విమానయాన మంత్రిత్వ శాఖ, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించకపోవడం కూడా కొట్టవచ్చినట్టుగా కనబడింది.

ఈ మొత్తం సంక్షోభానికి కారణంగా డీజీసీఏ విడుదల చేసిన ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్ (ఎఫ్ డి టి ఎల్) నిబంధనలను అమలు చేయడంలో ఇండిగో ఎయిర్ లైన్స్ చేసిన తాత్సారం, చివరికి ఆ నిబంధనలను అమలు చేయక తప్పని స్థితి వచ్చినప్పుడు, విమాన సర్వీసులను రద్దు చేసి ప్రభుత్వం మీద ఒత్తిడి తెద్దామని అనుకోవడం ప్రస్తుత సంక్షోభానికి కారణాలని ప్రచారంలోకి వచ్చింది. అలాగే కేంద్ర ప్రభుత్వంలో ఈ మంత్రిత్వ శాఖను నిర్వహిస్తున్నది తెలుగు దేశం పార్టీకి చెందిన వ్యక్తి గనుక ఇది రాజకీయ వివాదం కూడా కాబోయింది.

అలా ఈ సంక్షోభం వెనుక ఉన్న సాంకేతిక, రాజకీయ కారణాలు కొన్నయినా బైటికి వచ్చి, వాటి మీద చర్చ జరిగింది గాని, ప్రచార సాధనాలేవీ లోతుల్లోకి వెళ్లి, పరిశోధనాత్మక కథనాలు, వ్యాఖ్యలు, విశ్లేషణలు ప్రచురించలేదు, ప్రసారం చేయలేదు. అలా బైటికి రాని నాలుగు వ్యవహారాలు తప్పనిసరిగా పరిశీలించవలసి ఉంది.

మొట్టమొదటిది, విమానయాన రంగం వంటి కీలకమైన రంగంలో ఇండిగో ఎయిర్ లైన్స్ అనే సంస్థ ఇంత గుత్తాధిపత్య స్థానానికి రావడానికి ఎవరు ఎలా అనుమతించారు, ఎవరు సహకరించారు? నిజానికి ఏ వ్యాపార, వాణిజ్య, ప్రజా ప్రయోజనకర కార్యకలాపంలోనైనా గుత్తాధిపత్యం ఉండడానికి వీలు లేదు. గుత్తాధిపత్యం అనేది ఆ రంగంలో ఆధారపడి ఉన్నవారి జీవితాలను అల్లకల్లోలం చేయడానికి దారి తీస్తుంది. బ్రిటిష్ వలస వాదం కొన్ని రంగాలలో అనుసరించిన గుత్తాధిపత్యాన్ని జాతీయోద్యమం నిరసించింది గనుకనే భారత రాజ్యాంగంలో అధికరణం 39 గుత్తాధిపత్యాన్ని సాగనివ్వగూడదని ఆదేశిక సూత్రంగా రాసింది. దానికి కొనసాగింపుగానే దేశంలో 1970లలో గుత్తాధిపత్య, అభ్యంతరకర వ్యాపార పద్ధతుల మీద చట్టబద్ధ నిషేధం మొదలయింది. నూతన ఆర్థిక విధానాల ప్రపంచీకరణ వెల్లువలో ఆ చట్టబద్ధ నిషేధానికి తూట్లు పొడిచినప్పటికీ గుత్తాధిపత్యం మీద ఆంక్షలు, పరిమితులు ఎంతో కొంత సాగుతున్నాయి. కాని పౌర విమానయాన రంగంలో జెట్ ఎయిర్ వేస్, కింగ్ ఫిషర్ ఎయిర్ లైన్స్, స్పైస్ జెట్, ఆకాశ, గో ఫస్ట్, ఎయిర్ కోస్తా, దక్కన్ ఎయిర్ వేస్, పారమౌంట్ ఎయిర్ వేస్, ఎయిర్ ఇండియా వంటి అనేక సంస్థలు ఉండగా, అన్నిటికన్నీ మూతబడిపోయే విధానాలను ప్రభుత్వం అనుసరించింది. ప్రభుత్వ రంగ సంస్థగా ఉండిన ఎయిర్ ఇండియా (ఇండియన్ ఎయిర్ లైన్స్) ను కారు చౌకగా టాటాలకు అమ్మివేసింది. ప్రపంచంలో ఎంత చిన్న, పేద దేశానికైనా సొంత ప్రభుత్వ రంగ జాతీయ విమానయాన సంస్థ ఉండగా భారతదేశానికి అటువంటి సంస్థ లేకుండా మోడీ ప్రభుత్వమే చేసింది.

రెండోది, డీజీసీఏ ఆదేశాలను ఖాతరు చేయకుండా తన ఇష్టారాజ్యంగా వ్యవహారం నడపడానికి ఇండిగోకు ఉండిన గుత్తాధిపత్య మార్కెట్ షేర్ ఒక కారణమైతే, ఎలక్టోరల్ బాండ్స్ కుంభకోణంలో ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్ రు. 5 కోట్లు, ఇంటర్ గ్లోబ్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ రు. 11 కోట్లు, ఇంటర్ గ్లోబ్ రియల్ ఎస్టేట్ వెంచర్స్ రు. 20 కోట్లు, ఇండిగో స్థాపకులలో ఒకరైన రాహుల్ భాటియా వ్యక్తిగతంగా రు. 20 కోట్లు ఎలక్టోరల్ బాండ్స్ కొన్నారు. అవి ఏ పార్టీకి ముడుపులుగా ఇచ్చి ఉంటారో ఎవరైనా ఊహించగలరు. మూడోది, తన ఆదేశాలను ఇండిగో బేఖాతరు చేస్తుంటే, ఎటువంటి చర్యలూ తీసుకోకుండా డీజీసీఏ ఎలా ఉండిపోయిందనేది, డీజీసీఏ నిష్క్రియ వెనుక ఏ పెద్దల హస్తం ఉందనేది కూడా తప్పకుండా చర్చించవలసిన విషయమే.

నాలుగోది, అన్నిటికన్నా తీవ్రమైనది, గత రెండు వారాల చర్చలో ఎవరూ ప్రస్తావనకైనా తేనిది, ఈ వ్యవహారంలో అదానీ పాత్ర ఏమిటనేది. 2020 జూలై నాటికి విమానయాన రంగంలో, విమానాశ్రయాల నిర్వహణలో ఎటువంటి కనీస అనుభవం కూడా లేని అదానీ, జూలైలో ముంబాయి విమానాశ్రయం కొనదలచుకు న్నాడు. ఆ విమానాశ్రయాన్ని నిర్మించి, నిర్వహిస్తున్న జీవీకే అప్పటికి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ అదానీకి అమ్మడానికి ఇష్టపడక, అబు ధాబి మదుపు సంస్థల రుణం కోసం ప్రయత్నించారు. కాని జీవీకే మీద కేంద్ర ప్రభుత్వ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి), సిబిఐ దాడులు జరగడంతో అబుధాబి మదుపుదారులు వెనక్కి వెళ్లారు. గత్యంతరం లేని స్థితిలో జీవీకే బలవంతాన తన విమానాశ్రయాన్ని అదానీకి అమ్మవలసి వచ్చింది. ఆ తర్వాత గడిచిన ఐదు సంవత్సరాలలో అదానీ మరొక ఏడెనిమిది విమానాశ్రయాలు సంపాదించారు. రానున్న ఐదు సంవత్సరాలలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో విమానాశ్రయ వ్యాపారం – పాసెంజర్ హాండ్లింగ్, విమానాశ్రయాల అప్ గ్రేడింగ్, కొత్త టర్మినళ్లు, టాక్సీవేలు, రన్ వేల నిర్మాణం చేయబోతున్నానని తాజాగా ప్రకటించారు. నవంబర్ లోనే ఫ్లైట్ ట్రెనింగ్ అండ్ సిమ్యులేషన్ కంపనీ (ఎఫ్ టి ఎస్ సి) అనే విమాన పైలట్ల శిక్షణా కంపెనీని సొంతం చేసుకున్నారు. కొన్ని వేల మంది పైలట్ల శిక్షణకు ఏర్పాట్లు మొదలు పెట్టారు. అంటే విమానయాన రంగంలో విమానాలు నడపడం మినహా మిగిలిన అన్ని ఫార్వర్డ్, బ్యాక్వర్డ్ పనుల్లోకీ ప్రవేశించారు. ముంబాయి విమానాశ్రయంలో విమానాల ఆపరేషనల్ చార్జెస్ కింద ఇంతవరకూ బ్యాంక్ గ్యారంటీలు మాత్రమే అనుమతిస్తుండగా, హఠాత్తుగా నగదు రూపంలో చెల్లింపులు కావాలనే కొత్త కిటుకుతో ఇండిగోనూ, ఎయిర్ ఇండియానూ కూడా ఇబ్బంది పెట్టడం మొదలుపెట్టారు.

మొత్తానికి అదానీ ఇంతవరకూ ఇతర వ్యాపార రంగాల్లో చేస్తూ వస్తున్న పనులు, ప్రస్తుతం విమానయాన రంగంలో చేస్తున్న పనులు చూస్తే, త్వరలోనే అదానీ ఎయిర్ లైన్స్ (లేదా మోదానీ ఎయిర్ లైన్స్) అనే సంస్థ ప్రారంభం కావచ్చునని ఊహించవచ్చు. అది తలెత్తి లేచి నిలిచినప్పుడు కింద శిథిలాలలో ఒకటిగా ఇండిగో కూడా ఉండవచ్చునని అనుమానించడానికి ఆస్కారం ఉంది.



**ఎన్ వేణుగోపాల్**
కవి, సాహిత్య విమర్శకుడు, పాత్రికేయుడు, ప్రజా వక్త, వ్యాఖ్యాత, రాజకీయ, ఆర్థిక,సామాజిక అంశాలపై కాలమిస్ట్.

## సయ్యద్...

సయ్యద్ అనే పదం చాలా మంది ఒక వంశం అనో,ఒక వర్గం అనో,కులం అనో భావిస్తారు.కానీ ఇది నిజం కాదు.ఇస్లాంలో కులవ్యవస్థకు తావే లేదు.సయ్యద్ అనే పదానికి నాయకుడు, ముఖ్యుడు అనే అర్థాలు వస్తాయి.ఆ రోజుల్లో సమాజానికి దశ,దిశ నిర్దేశం చేస్తూ నాయకత్వం చేసే ముఖ్యులను సయ్యద్ అని పిలిచేవారు.ఇది పుట్టుక నుండి సంక్రమించేది కాదు..ప్రవ ృత్తిని బట్టి సంక్రమించేది.ఈ పదాన్ని వారి ప్రవ ృత్తిని చూసి పిలిచే బిరుదు వంటిది..ఉదాహరణకు సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ పేరునే తీసుకోండి.ఆ రోజుల్లో అరబ్బులలో షేఖుల్ని కూడా వారి ప్రవ ృత్తికి సంబంధించిన ఘనతను బట్టి సయ్యద్ అని పిలిచేవారు.ప్రాథమికంగా ఇస్లాం మనుషులంతా ఒక్కటే అని, పరస్పరం సహోదరులని చెప్తుంది.పుట్టుక రీత్యా మీలో ఏ ఒక్కరు అధికులు,అల్పులు కాదని స్వయానా దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధించారు.అంతేగాక వంశాలు,గోత్రాల ఘనతలన్నీ నా పాదాల క్రింద తొక్కి వేశాను.వాటిని మీరు వెలికి తీయకండి అని తన అనుచర సమాజాన్ని హెచ్చరించారు.మన దేశంలో చుట్టూ ఉన్న కులవ్యవస్థే ముస్లిం సమాజంలో ఉన్నదని చాలామంది అపోహ పడుతుంటారు.. దీనికి ముస్లిం సమాజం కూడా మినహాయింపు కాదు.అనేకమంది సయ్యదులంటే ఉన్నతులని, పౌరోహిత్య వర్గమని ముస్లిమేతరులు భావిస్తుంటారు..ఇది సత్యదూరం.ఎందుకంటే ఇస్లాంలో పూజారి వ్యవస్థ లేదు.. పేష్ ఇమాం అంటే పూజారి కాదు.. షేఖులైనా,పఠాన్లయినా,సయ్యదులైనా మరే నామకరణం కలిగిన వారైనా ఇమాం బాధ్యత నిర్వహిస్తారు..ఫలానా వారే చేయాలనే నియమం లేదు.. దీనిని బట్టి ఇస్లాంలో పుట్టుకను అనుసరించి బాధ్యతలు ఉండవు.అతని నిజాయితీ, సామర్థ్యం అనుసరించి ఇవ్వబడతాయి..కనుక ఎవరైనా సయ్యదులు ఉన్నతులు అని భావిస్తే వారు దైవాజ్ఞను, ప్రవక్త బోధను తిరస్కరించినట్లే...భారత దేశంలో తొంభై శాతం ముస్లింలు శూద్ర,దళిత కులాల నుండి మతాంతీకరణ చెందిన వారే.తమ తమ ఆసక్తులను బట్టి వారు తమ పేరు ముందు షేఖ్,పఠాన్,సయ్యద్,మొఘల్ అని పెట్టుకున్నారు..ఇవన్నీ పరస్పర పరిచయం కోసమే తప్ప ఇస్లాంలో వీటికి ఎట్టి ఘనత లేదు."తెల్లవారికి నల్లవారిపై గానీ,నల్లవారికి తెల్ల వానిపై గానీ ,అరబ్బులకు,అరబ్బేతరులపై గానీ అరబ్బేతరులకు అరబ్బులపై గాని ఎలాంటి ఆధిక్యత లేదు.మీరంతా సమానులే.

–దైవ ప్రవక్త ముహమ్మద్ (స).

**కవి కరీముల్లా సామాజిక వ్యాసం**

## భారత్‌లో మీడియా స్వేచ్ఛపై
# అదానీ గ్రూప్ దాడులు



భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశం. ఇక్కడ మీడియా స్వేఛ అనేది ప్రజల హక్కులను కాపాడే ముఖ్యమైన సాధనం. కానీ ఇటీవలి కాలంలో, మీడియా స్వేచ్ఛపై పెరుగుతున్న ఒత్తిడి మరియు కుట్రలు చాలా మందిని ఆందోళనకు గురిచేస్తున్నాయి. పారిస్ కేంద్రంగా పనిచేసే రిపోర్టర్స్ విత్‌ఔట్ బార్డర్స్ (ఆర్.ఎస్.ఎఫ్.) అనే సంస్థ 2025లో విడుదల చేసిన 'ప్రెస్ ఫ్రీడమ్ ప్రిడేటర్స్' జాబితాలో భారతదేశం నుంచి అదానీ గ్రూప్ మరియు ఒపీనియన్ ఇండియా (ఒపిఇడియా) అనే వెబ్‌సైట్ పేర్లు చేర్చబడ్డాయి. ఇది మీడియా స్వేఛపై జరుగుతున్న దాడులను సూచిస్తుంది.

ముందుగా, ఆర్ఎస్ఎఫ్ సంస్థ గురించి తెలుసుకుందాం. ఇది ప్రపంచ వ్యాప్తంగా మీడియా స్వేచ్ఛను కాపాడే లాభాపేక్షలేని సంస్థ. ప్రతి సంవత్సరం, ప్రపంచ ప్రెస్ ఫ్రీడమ్ ఇండెక్స్‌ను విడుదల చేస్తుంది. 2025లో భారతదేశం 180 దేశాలలో 151వ స్థానంలోకి పడిపోయింది. దీని స్కోర్ 32.96 మాత్రమే. 2014 సంవత్సరం కంటే 8 స్థానాలు మెరుగుపడినా, ఇంకా ఆందోళనకరమైన స్థాయిలోనే ఉంది. ఆర్థిక బలహీనత, ప్రభుత్వ ఒత్తిడి, జర్నలిస్టులపై దాడులు వంటివి దీనికి కారణాలు. ఆర్ఎస్ఎఫ్ ప్రిడేటర్స్ జాబితాలో వ్యక్తులు, సంస్థలు, ప్రభుత్వాలు చేర్చబడతాయి. వీరు మీడియాను మౌనంగా ఉండేలా చేస్తున్నారు. 2025 జాబితాలో అదానీ గ్రూప్ మరియు ఓపిఇండియా ఉండటం భారత్‌కు చెడ్డ సంకేతం.

అదానీ గ్రూప్, గౌతమ్ అదానీ నేతృత్వంలోని భారీ కార్పొరేట్ సామ్రాజ్యం. ఇది ఎనర్జీ, పోర్టులు, మైనింగ్ వంటి రంగాలలో పనిచేస్తుంది. కానీ మీడియా స్వేఛపై దాని చర్యలు వివాదాస్పదమైనవి. 2017 నుంచి, అదానీ గ్రూప్ 15 మంది జర్నలిస్టులు, మూడు మీడియా సంస్థలపై 10కి పైగా పరువు నష్టం దావాలు (డిఫమేషన్ కేసులు) వేసింది.

ఉదాహరణకు, జర్నలిస్ట్ పరన్‌జాయ్ గుహా థాకుర్తా పై ఏడు డిఫమేషన్ కేసులు ఉన్నాయి. సెప్టెంబర్ 2025లో, గుజరాత్ కోర్టు ఇద్దరు జర్నలిస్టులు అభిసార్ శర్మ, రాజు పరులేకర్‌లకు నోటీసులు జారీ చేసింది. అదానీ సంస్థలు తమపై వచ్చిన నెగెటివ్ రిపోర్టింగ్‌ను 'యాంటీ–ఇండియా' అని పిలుస్తూ, కోర్టులలో గ్యాగ్ ఆర్డర్లు తీసుకుంటున్నాయి. ఇది జర్నలిస్టులను భయపెట్టి, స్వేఛగా నిజాలను వార్తలుగా, వార్తా కథనాలుగా రాయకుండా చేస్తుంది. ఆర్ఎస్ఎఫ్ దీనిని 'కార్పొరేట్ ప్రిడేటర్'గా పేర్కొంది, (ఎలాన్ మస్క్ మద్దతు వీటికి ఉంటుంది)వంటి వారితో పోల్చింది. ఇక ఓపి ఇండియా (ఒపీనియన్ ఇండియా) వెబ్‌సైట్ గురించి చూస్తే, ఇది హిందుత్వ ప్రచారానికి ప్రసిద్ధి. ఆర్ఎస్ఎఫ్ ప్రకారం, ఓపి ఇండియా జర్నలిస్టులపై ఆన్‌లైన్ హెరాస్‌మెంట్ చేస్తుంది, కుట్ర సిద్ధాంతాలు (కాన్స్‌పెరెన్సీ థియరీలు) ప్రచారం చేస్తుంది. ఇది బీజేపీ అనుకూల మీడియాలో భాగంగా చూస్తున్నారు. భారత్‌లో మీడియా రెండు రకాలుగా విభజించబడింది: ఒకటి ప్రభుత్వ అనుకూల మీడియా కాగా – రెండోది ప్రభుత్వ లోపాలను ఎండగట్టే వ్యతిరేక మీడియా. ప్రభుత్వ అనుకూల మీడియా సంస్థలు, బీజేపీకి మద్దతిచ్చేవి, 'గోడీ మీడియా'గా పిలువబడతాయి. ఇందులో రిపబ్లిక్ టీవీ, జీ న్యూస్, టైమ్స్ నౌ, ఇండియా టీవీ, ఆజ్‌తక్, ఎబీపీ న్యూస్, సుదర్శన్ న్యూస్, సీఎన్ఎన్–న్యూస్18 వంటివి ఉన్నాయి.

ఇవి ప్రభుత్వ పాలసీలను అసత్యాలతో ప్రమోట్ చేస్తాయి, "హిందుత్వ ఎజెండా" ను 24\7 ముందుకు తీసుకువెళ్తాయి. ఉదాహరణకు, రిపబ్లిక్ టీవీ నిరంతరం బీజేపీ నాయకులను ఇంటర్వ్యూలు చేస్తూ, విపక్షాలపై నెగెటివ్ క్యాంపెయిన్ చేస్తుంది. జీ న్యూస్ మరియు ఆజ్ తక్ వంటివి ఎన్నికల సమయంలో ప్రభుత్వ అనుకూలమైన తప్పుడు సర్వే రిపోర్టులు చూపిస్తాయి. ఇవి వాస్తవాలను వక్రీకరించి, ప్రజలను ప్రభావితం చేస్తాయని అనేక విమర్శలు ఉన్నాయి. బీజేపీ ఐటీ సెల్ ఈ మీడియా సంస్థలతో కలిసి పనిచేస్తాయని అనేక ఆరోపణలు ఉన్నాయి.

మరోవైపు, ప్రభుత్వ వ్యతిరేక లేదా స్వతంత్ర మీడియా సంస్థలు ది వైర్, స్క్రోల్, క్వింట్, ది హిందూ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, న్యూస్‌లాండ్రీ, న్యూస్ మినిట్, ఎన్డీటీవీ వంటివి. ఇవి ప్రభుత్వ విధానాలలో (పబ్లిక్ పాలసీ లో) లోపాలను ఎత్తి చూపుతాయి, ఇన్వెస్టిగేటివ్ జర్నలిజం చేస్తాయి. ఉదాహరణకు, ది వైర్ అదానీ గ్రూప్ గురించి రిపోర్టులు ప్రచురించి, కేసులు ఎదుర్కొంది. స్క్రోల్ మరియు క్వింట్ మైనారిటీలపై దాడులు, ఎన్నికల అక్రమాలు గురించి రాస్తాయి. ఈ సంస్థలు ట్రోల్ దాడులు, రైడ్స్, లీగల్ కేసులతో ఇబ్బందులు పడుతున్నాయి. ఎన్డీటీవీ వంటివి 'యాంటీ–బీజేపీ'గా ముద్ర వేయబడ్డాయి.అయితే ఎన్డీటీవీ హిందీ ఛానెల్ లో రవీష్ కుమార్ యాంకర్ వార్తా విశ్లేషణలను తట్టుకోలేక ఎన్డీటీవీ ఛానల్ ను అదానీ గ్రూప్ కొనేసి తన మీడియా సంస్థలలో కలిపేసుకుంది. ఇది ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వానికి అనుకూల మీడియా సంస్థ గా మారిపోయింది. ఇందులో ప్రధాన వార్తా విశ్లేషకుడు రవీష్ కుమార్ స్వతంత్ర గా యూట్యూబ్ ఛానల్ ను పెట్టుకున్నాడు.ఆయన వార్తా ఛానెల్‌కు ఇప్పుడు భారత దేశంలోనూ, ప్రపంచ అంతటా విస్తారంగా వ్యూవర్స్ ఉన్నారు.

ఇప్పుడు సోషల్ మీడియా గురించి మాట్లాడుకుందాం. మోదీ ప్రభుత్వం సోషల్ మీడియాను శక్తివంతమైన ఆయుధంగా ఉపయోగిస్తుందని ఆరోపణలు ఉన్నాయి. బీజేపీ ఐటీ సెల్, 50 లక్షలకు పైగా వాట్సాప్ గ్రూపులు, ఫేస్‌బుక్ పేజీలు ఉపయోగించి ఎడతెగని అసత్యాలు, హేట్ న్యూస్ స్టోరీస్ ప్రచారం చేస్తాయి.

'హేట్ జిహాద్' వంటి ఇస్లామోఫోబిక్ సందేశాలు, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత "డీప్ ఫేక్" వీడియోలు ఎన్నికలలో ముస్లిం , క్రిస్టియన్ మైనారిటీలను భయపెట్టి, హిందూ మెజారిటీని … "హిందుత్వం" కోసం ఏకం చేస్తాయి. వాట్సాప్ మరియు ఫేస్‌బుక్ వంటి ప్లాట్‌ఫామ్‌లు హేట్ స్పీచ్‌ను అనుమతిస్తున్నాయని "మెటా కంపెనీ" పై అనేక ఆరోపణలు, కోర్టు కేసులు ఉన్నాయి. ఉదాహరణకు, 2019 ఎన్నికలలో ఫేక్ న్యూస్ పెద్దగా వ్యాపించింది. బీజేపీ ఐటీ సెల్ ఫేక్ ఇమేజెస్, వీడియోలు స ృష్టిస్తుందని వాషింగ్టన్ పోస్ట్ రిపోర్ట్ చెప్పింది.


**ఇది ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తుంది:**

నిజానిజాలు బయటకు రాకుండా మీడియాపై ఈ ప్రభుత్వ అనుకూల సంస్థల కుట్రల వల్ల భారత ప్రజాస్వామ్యానికే ముప్పు వాటిల్లుతుంది. మీడియాకు స్వేఛ లేకుండా, ప్రజలు నిజాలు తెలుసుకోలేరు.మీడియా ప్రభుత్వానికి–ప్రజలకు మధ్య వారధి లాంటిది. అదానీవంటి కార్పొరేట్–పొలిటికల్ అలయన్స్‌లు మీడియాను నియంత్రిస్తున్నాయి. కానీ మీడియాను తమకు అనుకూలంగా మార్చు కోవటం గతంలో కూడా ఉంది. అన్ని పార్టీలు ఇలాంటి చర్యలు చేస్తాయి. ఇందుకు ఎవరికీ మినహాయింపులు ఉండవు. గతంలో కాంగ్రెస్ కూడా మీడియాపై ఒత్తిడి తెచ్చిన ఉదంతాలు అనేకం ఉన్నాయి.కానీ, ప్రస్తుతం, బీజేపీ పాలనలో ఈ ధోరణి కాస్తా శ ృతి మించింది. ప్రజలు స్వతంత్ర మీడియాకు మాత్రమే మద్దతివ్వాలి, ఫేక్ న్యూస్‌ను వ్యతిరేకించాలి. అప్పుడే ప్రజాస్వామ్యం బలపడుతుంది.



**డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్**
9849328496.

## మానవత్వపు వెలుగుల...
# రోహిణి కవిత్వవర్ణం




చెట్లు, జంతువులు, పుస్తకాలు నా ఆత్మీయ నేస్తాలంటారు రచయిత్రి "నా గురించి లో"..! ఆలోచిస్తే అన్వేషిస్తే ఇందులోనే రోహిణి వంజారి తాలూకు జీవిత మార్మిక కవిత్వం దాగి ఉంది. దిగులు అక్షర వర్ణంతో..ఆవేశంతో కూడిన ఆవేదనల వర్షంతో మానవీయ సందేశం గట్టిగా వినిపించాలనుకుంటుంది. నల్ల సూరీడు కథలు, విజయ మహల్ సెంటర్ కథలు పుస్తకాలతో ఉభయ తెలుగు రాష్ట్రాలకు సుపరిచితురాలైన రోహిణి "దిగులు వర్ణం" కవిత్వంతో మనల్ని పలకరిస్తూనే, నవ సమాజాన్ని ప్రభావితం చేయడానికి అడుగులేసారు.

మనుషుల మధ్య ప్రేమ వంతెనలు నిర్మించకుండా మతపు ఇనుప గోడలు కట్టే వాళ్ళని చూస్తున్నప్పుడు, కులం, మతం, ప్రాంతం, వర్గం అంటూ విడదీసుకుంటూ, కొట్లాడుకుంటూ జరుపుకునే పోరులో పావులుగా అమ్మలను వివస్త్రలను చేసి వీధుల్లో ఊరేగిస్తున్నప్పుడు, మతం అడిగి మరీ తుపాకీ గుండును గురిపెట్టి కాల్చిన ఉగ్రవాదులకు మద్దతుగా మాట్లాడే వాళ్లను చూసినప్పుడు, కిరాతకంగా అత్యంత హేయంగా దిశను చంపిన హంతకులు అమాయకులు అన్నవాళ్లను చూసినప్పుడు, పసిబిడ్డల మానాల్లోకి దుర్మార్గపు రసిని కార్చుతున్నందుకు, యుద్ధభూముల్లో తెగిపడిన అంగాల నుంచి నెత్తురు ఏరులై పారుతూ, గాయాలను మళ్లీ మళ్లీ రేపుతూ శోకంతో ఆర్తనాదాలు చేస్తున్నందుకు... ఇలా ఎన్నో సామాజిక అనాగరిక, అమానుష సందరాలేను ఎంచుకొని... అక్షర రూపం ఇస్తూ... దిగులు వర్ణం అవర్ణమై వెలుగు కిరణం కోసం పరితపిస్తున్నారు రచయిత్రి.

నాగలి కర్రతో నువ్వు నా గుండెను చీల్చుతూ ఉంటే పసిబిడ్డడు పాలు తాగుతూ లేత పాదాలతో నా గుండెల మీద తన్నినట్లు పరవశించిపోయానంటూ 'నేల తల్లి' ఆరంభ కవితలోనే బలమైన భావోద్వేగాలను పాఠకులకు పరిచయం చేశారు. రైతు జీవన బాధలతో పాటు నేల తల్లి గుండె కోతను వినిపించారు. ప్రపంచ పట శిఖరాగ్రానికి దేశపు మువ్వెన్నల జెండాని ఎగిరేయాలనుకుందంటూ ఒలింపిక్స్ లో వినేష్ ఫొగాట్ 100 గ్రాముల రాజకీయ ఆటను వర్ణిస్తూ, భారత ప్రజల హ ృదయాలు గెలిచి ఆమె ఏనాడో విజేత అయ్యిందంటారు. 'జీవన్మ ృత్యువు' కవితలో... ఆమె మాత ృమూర్తి... అమ్మతనం ఆమెకు శాపమైన వరమా? వరమైన శాపమా? నవ మాసాల పురిటి నొప్పుల్ని సమాజం ఆలోచించేలా అదుతేంగా ఆవిష్కరించారు.

కాసేపట్లో మాయమైపోయే మనసు బంధాన్ని తనివితీరా చూడనివ్వాలని, ఓదార్పు మాటల తూటాలతో అగ్నిపర్వతాన్ని పేల్చవద్దనీ, దుఃఖపు తెరను తెరిచి చూడవద్దన్నారు. ఓ చెంప జననం మరోపక్క మరణం ద్వంద్వ సమాసంలా ఆనందం దుఃఖం... ఇంకెక్కడో ద్వేషం మోసం అసూయ త్రిక సంధిలా తట్లాడుతుంటాయనీ దిగుడు మెట్లు నిర్మించారు. పోయిన వాడిని మళ్లీ మళ్లీ కులం, మతం, రంగు పేరుతో పొడిచి పొడిచి చంపకండంటూ ఆవేదనా చిత్రానికి అక్షర రూపం ఇచ్చారు. పండుగంటే పదిమంది కలిసిమెలిసి పాడుకునే తీయని పాటంటూనే, మన మనసు వాకిట్లో నాలుగు ప్రేమ చుక్కలు పెట్టి నలుగురు మనుషులను కూడగట్టి ఇంద్రధనస్సు రంగులతో అందమైన ముగ్గులు వేశారు.

"గుండెల పై చున్నీ కప్పుకోవాల్సింది మేము కాదు. నీ మనో నేత్రాన్ని కప్పియున్న కామపు శుక్లాలను తొలగించుకోవాల్సింది నువ్వే ఇక"వంటి సినాప్సెస్ తో సత్వర చికిత్స కావాలి ఇక నీ ఒంటినిండా అని రాస్తూ.. పురుషాధిక్య సమాజాన్ని చాలా గట్టిగానే ప్రశ్నించారు.మానవత్వపు పల్లకి బోయివై ప్రేమను మోస్తూ కన్నీటితో పన్నీటితో గుండె గదిలో నింపుకోని మనిషితనాన్ని ప్రేమగా హ ృదయానికి హత్తుకోమంటూ శాంతి కపోతాలు ఎగురవేశారు. కాల గతిలో కలిసిపోవడం కామన్ అనీ ఇక్కడ ఎవరూ శాశ్వతం కాదంటూ జీవిత సారాన్ని చెప్పారు. ఇంకా ఈ పుస్తకం నిండా అనాహత, ఇంద్రధనస్సు, ఉనికి, చీకటి దీపాలు, అభ్యుదయం, మమతలదారుల్లో, చంద్రకాంత చెలి, అతడే, నిత్య ప్రేమికుడు, కవచకుండలాలు, భయం నీడలో, స్వేఛ ఒక స్వప్నం, ధ్యాన సన్నిధి, మా నాయన ఊరు... వంటి శీర్షికలతో ఉన్న కవితలు పాఠకుల హ ృదయాల్లోకి సూటిగా దూరిపోతాయి. తీసుకున్న అంశాన్ని బట్టి పదాల తీవ్రతను, అమరికను సున్నితమైన శైలిలో రోహిణి మంచి కవితలుగా మలిచారు.

దిగులే అన్ని రంగుల శ్వేతమనీ, వర్ణాలన్నీ చెదురు మదురై తెలుపును మాత్రమే చూడాలంటే దిగులు లోతులు చూడాలని రోహిణి వంజారి తపన, ఘర్షణ,తండ్లాట మార్మిక వర్ణ తాత్విక వివరణ రోహిణి కవిత..! తెలుపు నలుపుల మసక చీకటి చివరి చిగురు వర్ణం రోహిణి కవిత..! అంటూ బ్యాక్ కవర్ పేజీలో ప్రసెన్ రాసిన అక్షరాలు రోహిణి దిగులు వర్ణం లోతును, సామాజిక చింతనను తెలియజేశాయి.రోహిణి తన సోషల్ మీడియా ద్వారా ఎంతోమంది కవుల, రచయితల రచనలను అభినందిస్తూ ప్రోత్సహించే మంచి మనసున్న వ్యక్తి. ఈ దిగులు వర్ణం కవిత్వం కూడా సమాజంలోని అసమానతలను తొలగించే ఓ వెలుగు దివ్వె అవ్వాలనీ మనసూర్తిగా కోరుకుంటూ, భవిష్యత్తులో రచయిత్రి కలం నుంచి ఇలాంటి ఎన్నో మంచి పుస్తకాలు రావాలనీ ఆకాంక్షిస్తున్నాను.



**ఫిజిక్స్ అరుణ్ కుమార్**
9394749536

# రెండో విడత పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

● జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 13 (జనం సాక్షి) :** గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కాలేజ్ గ్రౌండ్ ప్రాంగణంలో 14వ తేదీన జరుగనున్న పోలింగ్ నిర్వహణకు పంపిణీ చేస్తున్న మెటీరియల్ పరిశీలించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రెండో విడత జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు తమ హక్కు వినియోగించుకోవడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వయో వ ృద్ధులు, దివ్యాన్గుల కొరకు వీల్ ఛైర్లు అందుబాటులో ఉంచాలని సంక్షేమ అధికారికి సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో మెటీరియల్ తీసుకున్న పిఓ, ఓపిఓలు మెటీరియల్ జాగ్రత్తగా పరిశీలించాలని, ఏదేని కొరత ఉన్నట్లు గమనిస్తే తక్షణమే సంబంధిత అధికారుల ద ృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. శనివారం సాయంత్రం



వరకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని 14వ తేదీన పోలింగ్ నిర్వహణకు ఓటింగ్ కంపార్ట్ మెంట్ వంటి అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై మధ్యాహ్నం వంటి గంటకు పూర్తి అవుతుందని, తదుపరి 2 గంటల నుండి లెక్కింపు ప్రారంభించాలన్నారు. లెక్కింపు పూర్తి అయిన తదుపరి సాధారణ పరిశీలకుల అనుమతితో గెలుపొందిన అభ్యర్థులను ప్రకటించాలని స్పష్టం చేశారు. పీ.ఓలు, ఓ.పీ.ఓలు అందరు హాజరయ్యారా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. హాజరు కానీ సిబ్బంది వివరాలు అందచేయాలని, తదుపరి వారిపై ఎన్నికల సంగం మార్గదర్శకాల మేరకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం పిఓలు, ఓపిఓలతో మొత్తం మెటీరియల్ తీసుకున్నారా, పరిశీలించారా, అన్ని సక్రమంగా ఉన్నాయా లేదా పరిశీలించి ఏమైనా లోటుపాట్లు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ నిర్వహణ, తదుపరి ఓట్లు లెక్కింపులో ఎలాంటి పొరపాటుకు అవకాశం లేకుండా ఎన్నికల సంగం మార్గదర్శకాలు మేరకు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. పోలింగ్ సామాగ్రి తరలింపును రూటు అధికారులు పర్యవేక్షణతో పాటు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఉంటుందని తెలిపారు. ప్రతి ఓటరు నిష్పక్షపాతంగా, స్వేఛగా తమ ఓటు హక్కును వినియోగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి భుజంగరావు, తాహసిల్దార్ లక్ష్మణ్ బాబు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ అభివృద్ధికి సంక్షేమ సంఘాలు తోడ్పడాలి

● ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 13 (జనం సాక్షి) :** కాలనీల అభివ ృద్ధికి సంక్షేమ సంఘాలు చిత్తశుద్ధితో పనిచేయాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. శనివారం జీడిమెట్ల డివిజన్ పరిధిలోని గంగా ఎంక్లేవ్ కాలనీ లో నూతన ఎన్నికైన అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాలనీ అభివ ృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకమన్నారు. సంక్షేమ సంఘాలు ప్రజలకు ప్రజాప్రతినిధులకు వారధిగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి హరికాంత్, ఉపాధ్యక్షులు కిష్టయ్య, రమేష్, డి బి వర్మ, సంయుక్త కార్యదర్శి రఘురామారెడ్డి, బాలాజీ, కోశాధికారి జీవన్ రెడ్డి, బంగారు రెడ్డి, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలి

● బీజేపీ రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి



**ఊర్కొండ డిసెంబర్ 13 (జనం సాక్షి) :** ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల అభివ ృద్ధి కోసం నిరంతరం క ృషి చేయాలని, ఓట్లు వేసి గెలిపించిన ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని కరాటే,కబడ్డీ చైర్మన్ బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో రాంరెడ్డి పల్లి సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనా బిజెపి పార్టీ ఓర్సు అలివేల, బొమ్మరాశిపల్లి చెరుకు తిరుపతమ్మ,ఊర్కొండపేట ఉపసర్పంచ్ రేపాని శ్రీనివాసులు,వార్డు సభ్యుడు రామాంజనేయులు, వార్డు సభ్యులను పూలమాల శాలువాతో సత్కరించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో స్వఛతే,తాగునీటి నిర్వహణ,మెరుగైన పారిశుధ్యం,ప్లాస్టిక్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు వారి సలహాలు,సూచనలు స్వీకరించి గ్రామపంచాయతీని మరింత అభివ ృద్ధి మార్గంలో నడిపించేందుకు క ృషి చేయాలని అన్నారు..ఈ కార్యక్రమంలో ఆంజనేయులు,రాజేందర్ గౌడ్,చెరుకు మణికంఠ,శివ, బి శివ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

**యాలాల డిసెంబర్ 13 (జనంసాక్షి) :** ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని యాలాల మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం యాలాల మండల కేద్రంలోని భక్త ఆంజనేయ స్వామి దేవాలయంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి, సరితరెడ్డి, గ్రామ సర్పంచ్ సిహెచ్.శివయ్య తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో భగవంతుని ప్రార్థించాలని వెల్లడించారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని సూచించారు. భక్తి భావనతోనే ముక్తి లభిస్తుందని వెల్లడించారు. తలపెట్టిన ప్రతి కార్యక్రమంలో విజయం చేకూరాలని ఆశీర్వదించారు. అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రోఛరేణలతో తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోనె శ్రీనివాస్ ,ఉపసర్పంచ్ శోభారాణి, వార్డ్ నెంబర్లు,



అశ్విని,గడ్డం బస్వరాజ్ గౌడ్, శేఖర్, సాయిలు,ఉమేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోల్ నాగయ్య,సహాయ కార్యదర్శి గొల్ల చందు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ నాయి,సుధాకర్ సేట్, దూస చంద్ర శేఖర్, లాలు, రాజు రెడ్డి, బుర?పూరి పాపయ్య, రాజు వార్ల, వేణు,కార్తీక్,సుదర్శన్, శివ, బాలు,జోగు నర్సిములు, వినోద్ సందీప్,రాజు,చిట్లపల్లి శ్రీనివాస్, వెంకటేశం, లాలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట గ్రామాభివృద్ధికి సహకారం అందిస్తా..

● ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**కేశంపేట, డిసెంబర్ 13 (జనం సాక్షి) :** కొత్తపేట గ్రామ అభివ ృద్ధికి తన వంతు సహకారాన్ని అందిస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన పట్లూరి హైమావతి జగదీశ్వర్ తో పాటు గెలుపొందిన వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాన్ని అందించి సన్మానించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే శంకర్ సర్పంచ్ హైమావతి జగదీశ్వర్ తో పాటు వార్డు సభ్యులను అభినందించారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం



**అల్వాల్, డిసెంబర్ 13 (జనంసాక్షి) :** క్రీడలతో మానసిక ఉల్లాసం లభించడంతో పాటు శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మంగాపురం కాలనీలోని ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో ఆక్స్ఫర్డ్ ఐఐటి అండ్ మెడికల్ ఫౌండేషన్ స్కూల్స్, అల్వాల్ సైనిక్‌పూరి స్కూల్స్ సంయుక్తంగా నిర్వహించిన స్పోర్ట్స్‌డే కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక బలం, మానసిక ఉల్లాసం, చదువులో చురుకుదనం, క్రమశిక్షణ, ఏకాగ్రత పెరుగుతాయని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబర్చాలని సూచించారు. స్పోర్ట్స్‌డే సందర్భంగా నిర్వహించిన రన్నింగ్ పోటీల్లో విజేతలకు కార్పొరేటర్ మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల చైర్మన్లు జోసెఫ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఫ్రాన్సిస్ రెడ్డి, ఆరోగ్య రెడ్డి, స్వాతి, మాధవి, ముంతాజ్ ఇక్బాల్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ డివిజన్ల విభజనపై బీజేపీ నిరసన



**రాజేంద్రనగర్, డిసెంబర్ 13 (జనంసాక్షి) :** రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన బీజేపీ అసెంబ్లీ నాయకుల సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన డివిజన్ల విభజనను రాజకీయ కుట్రగా బీజేపీ తీవ్రంగా ఖండించింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా బీజేపీ అధ్యక్షుడు పంతంగి రాజగోపాల్ గౌడ్ మాట్లాడుతూ, ఎంఐఎంను లాభపరచేందుకు వెనుకబడిన వర్గాలు, హిందూ సమాజాన్ని రాజకీయంగా నిర్వీర్యం చేసే ఉద్దేశంతోనే డివిజన్ల సరిహద్దులు మార్చారని ఆరోపించారు. ఈ విభజన జనాభా, ఓటర్ల ఆధారంగా కాకుండా మత ప్రాతిపదికన జరిగిందని విమర్శించారు. కాంగ్రెస్ - ఎంఐఎం అప్రకటిత పొత్తులో భాగంగానే ఈ నిర?యం తీసుకున్నారని పేర్కొంటూ, ఇది రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ఈ అంశంపై బీజేపీ ప్రజా ఉద్యమం, న్యాయపోరాటం చేస్తుందని హెచ్చరించారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంజన్ కుమార్ గౌడ్, వై. శ్రీధర్, మల్లారెడ్డి, నరేందర్ రెడ్డి, మహాలింగం గౌడ్, కొమురయ్య, పార్టీ నాయకులు, డివిజన్ల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీతోనే సుభాన్‌పూర్ గ్రామాభివృద్ధి



**మహేశ్వరం, డిసెంబర్ 13 (జనం సాక్షి) :** కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతోనే గ్రామాలు అభివ ృద్ధి చెందుతున్నాయని సుభాన్ పూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి కావాలి రాఘవేందర్ అన్నారు.శనివారం సుభాన్ పూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందరరేగా బీజేపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కావాలి రాఘవేందర్ మాట్లాడుతూ...సుభాన్ పూర్ గ్రామ ప్రజలు ఒక్కసారి ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే సేవకుడిలా పని చేస్తానన్నారు.కేంద్ర ప్రభుత్వం నిధులతోనే సుభాన్ పూర్ గ్రామంలో వైకుంఠధామం,ఉపాధి హామీ,సీసీ రోడ్డు,విద్యుత్ స్తంభాలను,నర్సరీలు, ఇంటింటికి మరుగుదొడ్లు,మౌలిక వసతులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కేంద్ర ప్రభుత్వం నిధులతోనే గ్రామాలు అభివ ృద్ధి దిశలో పయనిస్తున్నాయన్నారు.సుభాన్ పూర్ గ్రామంలో బీజేపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని,వార్డు సభ్యుల అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు.

## ఉప్పల్ ఓల్డ్ విలేజ్‌లో 60 లక్షలతో సీసీ రోడ్, నిర్మాణ పనులు

**ఉప్పల్, డిసెంబర్ 13 (జనం సాక్షి) :** ఉప్పల్ లోని ఓల్డ్ విలేజ్(భరత్ నగర్)లో 60 లక్షల తో సీసీ రోడ్డు ,పనులు శుక్రవారం పరిశీలించారు. ఇటీవలనే కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీల్లో పర్యటించిన సందరరేగా సీసీ రోడ్డు,డ్రైనేజీ పనులను చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి



పరమేశ్వర్ రెడ్డి ,ఏఈ రాజ్ కుమార్ తో కలిసి ఓల్డ్ విలేజ్ భరత్ నగర్ లోని మాల్ మైసమ్మ ఆలయం ఏరియాలో జరుగుతున్న పనులను పరిశీలించి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.త్వరలోనే ఉప్పల్ ఓల్డ్ విలేజ్ భారత్ నగర్ లో పెండింగ్‌లో ఉన్న ఒపెన్ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులను కూడా చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోగుల నర్సింహ రెడ్డి, పోగుల సత్తి రెడ్డి, మహంకాళి రాజు, సల్లా ప్రభాకర్ రెడ్డి, ఈగ శ్రీధర్, రంగుల శేఖర్ ముదిరాజ్, కాయల సుధాకర్, కాయల యాదయ్య, త్రైసీన్, బచ్చు రామ్ తోట రాంచందర్, గణేష్, శ్రీకాంత్, శ్రీధర్ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం


● కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ప్రజల బ్రహ్మారథం పడుతున్నారు
● కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి



**మహేశ్వరం, డిసెంబర్ 13 (జనంసాక్షి) :** గ్రామాల అభివ ృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి అన్నారు.శనివారం మహేశ్వరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కాకి ఈశ్వర్ ముదిరాజ్ ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.ఈ సందరరేగా దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యావన్నారు. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. మహేశ్వరం మండలంలో అత్యధిక సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రామాలు అభివ ృద్ధి దిశలో పయనిస్తున్నాయన్నారు. మహేశ్వరం గ్రామ సర్పంచ్ అభ్యర్థి కాకి ఈశ్వర్ ముదిరాజ్ ను భారీ మెజార్టీతో గెలిపించి గ్రామాన్ని అభివ ృద్ధి చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూన యాదయ్య,రఘుపతి, చిలుక ఉపేందర్ రెడ్డి, ధనరాజ్ గౌడ్, ముప్పిడి లింగస్వామి గౌడ్, ఎల్లయ్య, గోపాల్ రెడ్డి, రాకేష్,ఇమ్రాన్ అలీ,వరుణ్,సంతోష్,శ్రీధర్ గౌడ్, విప్లవ రెడ్డి,భార్గవ్,నాగేష్,పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

**చేవెళ్ల, డిసెంబరు 13 (జనంసాక్షి) :** పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు అన్నారు. రెండవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకుగాను అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఈ మేరకు శనివారం చేవెళ్ల డివిజన్ పరిధిలోని ఆయా మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టెంట్ కింద ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకు, సిబ్బందికి పోలింగ్ కేంద్రాలకు వెళ్లే అధికారులకు పోలింగ్ బాక్స్ లు ఎన్నికల సామాగ్రిని అందించారు. అధికారులు రూట్ల వారిగా ఎన్నికల సిబ్బందికి అందించారు. చేవెళ్ల మండలంలో మొత్తం 8 రూట్లను ఏర్పాట్లు, 218 పోలింగ్ బూత్లకు గాను 700 మంది ఎన్నికల సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొననున్నారు. దీంతోపాటు పీవోలు 312, ఒపీవోలు 365 అధికారులు కాగా వీరితో పాటు అదనంగా మరో 23 ఎన్నికల అధికారులను సైతం అందుబాటులో ఉంచారు. చేవెళ్ల మండలంలో మొత్తం 35,438 మంది ఓటర్లు ఉన్నారని చేవెళ్ల మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి హిమబిందు, మండల ప్రత్యేకాధికారి వేంకటేశ్వర్లు



తెలిపారు. చేవెళ్ల మండల పరిష్యత్ కేంద్రం ఆవరుణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ను రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ సుశీందర్ రావు హజరైనారు. డిస్ట్రిబ్యూటర్ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ...ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఎన్నికల నియమాలికి అనుగుణంగా ఎన్నికల సిబ్బంది నడుచుకోవాలని సూచించారు. ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని, ఏలాంటి తప్పిదాలకు చోటు ఇవ్వద్దని ఆయన సూచించారు. ఎన్నికల అధికారులకు, సిబ్బందికి పోలిం గ్ నిర్వహణపై పలు సూచనలు ఇచ్చారు. పోలీంగ్ కు కావాల్సిన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఎన్నికల సామాగ్రితో అధికారులు, సిబ్బంది పోలీంగ్ కేంద్రాలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 22 బస్సుల్లో ఎన్నికల ఎన్నికల అధికారులను, సిబ్బందిని తరలించామన్నారు. పోలీంగ్ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగుతుందని అధికారులు పెర్కొన్నారు. మద్యహ్నం 2 గంటలకు సర్పంచ్, వార్డుల ఎన్నికల ఓట్లు లెక్కించి ఎన్నికల ఫలితాలను ప్రకటించడం జరుగుతుందన్నారు. ఓటరు తప్పని సరిగా ప్రభుత్వంచే గుర్తింపు పొందిన ఏదైన గుర్తింపు కార్డు వెంటతీసుక రావాల్సి ఉంటుందన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని పోలీంగ్ కేంద్రాల వద్ద ప్రత్యేంగా టెంట్లు, తాగునీటి సౌకర్యం, లైటింగ్లు తదితర వాటిని ఏర్పాటు చేయడం జరిగిందని చేవెళ్ల ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజల నమ్మకాన్ని కోల్పోయింది

• మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి బ్యూరో, డిసెంబర్ 13 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందని, గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడిన, ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు రెండు సంవత్సరాల సమయం కాంగ్రెస్ పార్టీ తీసుకున్నదని,ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసి ఉంటే ఎప్పుడో ఎన్నికలు పెట్టేవారని అన్నారు.ప్రజల అమాయకత్వాన్ని సొమ్ము చేసుకోవడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని, హామీలు అమలు చేయడం సాధ్యం కాదన్న విషయం వాళ్లకు కూడా తెలుసని ఆయన పేర్కొన్నారు. కానీ ఎన్నికల్లో లబ్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం పెద్దపెద్ద మాటలు మాట్లాడారని,ఇవాళ హామీల అమలు సమయం వచ్చేసరికి ఎవరు కూడా మాట్లాడడం లేదని చెప్పారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 700 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, గురుకులాల్లో చదివే విద్యార్థులు 60 మంది మృతి చెందారని, చేనేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్ర ఉద్యోగుల కంటే ఎక్కువ జీతం కేసీఆర్ ఇచ్చారని, రెండేళ్ల నుండి రిటైర్మెంట్ బెనిఫిట్ లు ప్రభుత్వం అందజేయలేదని ఆయన మండిపడ్డారు.రిటైర్ అయిన ఉద్యోగులు ప్రభుత్వానికి లేఖ రాసి ఆత్మహత్య లు చేసుకున్నారని ఆయన ఆరోపించారు.రాష్ట్ర రైతాంగం రోడ్ ఎక్కిందని, బోనస్, కరెంటు, నీళ్లు, వడ్ల



కనుగోలు, రైతుబంధు, యూరియా కోసం రైతులను ఇబ్బంది పెట్టింది కాంగ్రెస్ పార్టీ అని ఆయన విమర్శించారు. యాసంగి కాలం ప్రారంభమైందని, రైతుబంధు ఇస్తారో ఇవ్వరో ప్రభుత్వం చెప్పడం లేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒక్క సీజన్లోనే రైతుబంధు వేసిందని చెప్పారు. సీఎం పర్యటనలు చేసి గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రచారం చేశారని, స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చినప్పుడు అధికార పార్టీ అభ్యర్థులు గెలవడం సహజమని, ప్రజల మన్ననలను పొందితే అధికార పార్టీకి అనుకూలంగా తీర్పు వస్తుందని చెప్పారు. ఎంత దుర్వినియోగానికి పాల్పడిన బీఆర్ఎస్ వైపే ప్రజలు మొగ్గు చూపారని అన్నారు. కొంతమంది అధికారులు ఉద్దేశపూర్వకంగా తప్పు చేశారని, ఇందుకు సోలిపూర్ తీర్పు ఉదాహరణగా చెప్పవచ్చని, ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది నిష్పక్షపాతంగా వ్యవహరించాలని చెప్పారు. బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు చాలా చోట్ల ఏకగ్రీవం అయ్యారని, బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రతి నియోజకవర్గంలో సర్పంచ్ స్థానాలు ఐదు నుండి 10 శాతానికి మించి ప్రతిపక్షానికి రాలేదని ఆయన గుర్తు చేశారు. మీ పరిపాలన మీద నమ్మకం ఉంటే కాంగ్రెస్ తక్షణం ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలు నిర్వహించాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం విద్వాంసం అయిపోయిందని సీఎం, మంత్రులు మాట్లాడుతున్నారని, 60 వేల కోట్ల అప్పుతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన మొదలైందని, కేసీఆర్ దిగిపోయే నాటికి మూడు లక్షల 25 వేల కోట్లు అప్పు ఉందని పార్లమెంటులో కేంద్రం ప్రకటించిందని పేర్కొన్నారు.రాష్ట్రం సాధించిన ప్రగతిపై కేంద్రం నివేదిక ఇస్తుందని, తెలంగాణకు కేంద్రం ఇచ్చిన అవార్డులే కేసీఆర్ పాలనకు నిదర్శనమని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సమ్మిట్ లో చాలామంది తెలంగాణ అభివ ృద్ధిని కొనియాడారని చెప్పారు. మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుకు ధన్యవాదాలు తెలుపుతున్నామని, అదే విధంగా రెండు, మూడు విడతల్లో కూడా బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించాలని ఆయన కోరారు. పార్టీ కోసం కష్టపడుతున్న నాయకులు, కార్యకర్తలకు హ ృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామని నిరంజన్ రెడ్డి చెప్పారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు పలుస రమేష్ గౌడ్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, జిల్లా రైతు సమితి మాజీ అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ క ృషా? నాయక్, చంద్రశేఖర్ నాయక్, వేణుగోపాల్, నాగన్న యాదవ్, ప్రేమ్ నాథ్ రెడ్డి, గులాం ఖాదర్, ఇమ్రాన్, బొబ్బిలి ప్రేమ్ కుమార్, సయ్యద్ జమీల్, నందిమల్ల సుబ్బు, మంద రాము, ముని కుమార్, నీలస్వామి, పెద్దముక్కుల రవి, జె.శ్రీనివాసులు,అలీం, నవాజ్, విశాల్ పాల్గొన్నారు.

## ప్రజాసేవ చేసే వారినే సర్పంచ్‌గా ఎన్నుకోండి

• కాంగ్రెస్, సీపీఐ నేతలు మంజె మల్లేశం, అందే అశోక్



**చేర్యాల, డిసెంబర్ 13 (జనంసాక్షి) :** రాజకీయాలు చేసేవారిని కాదు, ప్రజాసేవ చేసే వారిని (సర్పంచ్)నాయకులుగా ఎన్నుకుంటే గ్రామ భవిష్యత్తు బాగుంటుందని చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజే మల్లేశం, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ అన్నారు. శనివారం చేర్యాల మండలం వీరన్నపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కొండపాక కనక లక్ష్మీ బిక్షపతి కి మద్దతుగా గ్రామంలో ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ.. కొండపాక బిక్షపతి గత ఐదు సంవత్సరాలుగా సర్పంచ్ గా గ్రామానికి ఎన్నో సేవలు చేశారని, కష్టమొచ్చిన ప్రతి నిషికి అండగా ఉండి, ప్రజల కష్టాన్ని తన కష్టంగా భావించి ఎన్నో సేవలు చేశారని, ఇతర సర్పంచ్ లు ఆస్తులు సంపాదించుకుంటే మాజీ సర్పంచ్ కొండపాక బిక్షపతి ప్రజల మనసులను గెలుచుకున్నారని దానికి ఉదాహరణ తనకు కనీసం ఉండడానికి ఇల్లు లేని పరిస్థితి ఉన్న ప్రజల యొక్క మద్దతుతో మరోసారి తన భార్యను సర్పంచ్ అభ్యర్థిగా నిలబెట్టి ప్రజల ముందుకు వస్తున్నారని, గ్రామానికి సీసీ రోడ్లు, నీటి వసతులు, ఎన్నో సంవత్సరాలుగా ఎవరూ పట్టించుకోని బొడ్రాయి, దుర్గమ్మ గుడులను నిర్మించి పండుగ చేసిన ఘనత కొండపాక బిక్షపతికి చెందుతుందని, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రజల ముందుకు వస్తున్న కనకలక్ష్మి బిక్షపతిని గెలిపించి గ్రామాన్ని మరింత అభివ ృద్ధి చెందేలా ప్రజలందరూ ఆశీర్వదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, సిపిఐ నాయకులు, కొండపాక కనక లక్ష్మీ బిక్షపతి మద్దతుదారులు పాల్గొన్నారు.

## రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు అన్ని ఏరాట్లు పూర్తి

**మల్దకల్, డిసెంబర్ 13 (జనంసాక్షి) :** మల్దకల్ మండలంలోని రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు శనివారము ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. డిస్ట్రిబ్యూషన్ కౌంటర్ ఏర్పాటు చేసి రూట్ల వారీగా పోలింగ్ సిబ్బందిని,బస్సులలో బ్యాలెట్ బాక్సను ఎన్నికల సామాగ్రినితరలించారు. మండలంలోని 21 గ్రామాలకు సర్పంచ్ ఎన్నికలతోపాటు వార్డు సభ్యులకు ఎన్నికలు జరుగుతాయి.ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుంది రెండు గంటల నుండి ఎన్నికల కౌంటింగ్ ప్రారంభమై ఫలితాలను విడుదల చేస్తారు.వార్డు సభ్యులు లెక్కింపు తర్వాత సర్పంచ్ ఓట్లను లెక్కించి సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ ఎన్నిక కూడా జరుగుతుంది.



మొత్తం ఓటర్లు 37,915 ఉన్నారు.వీరిలో 18565 పురుషులు,19350 స్త్రీలు ఓటర్లు ఉన్నారు.8 మంది జోనల్ ఆఫీసర్లు,21 గ్రామపంచాయతీలు ఎన్నికలు జరగనున్నాయి. 205 పోలింగ్ స్టేషన్లో,187 వార్డ్ మెంబర్ ఎన్నికలు జరుగుతాయి. నీలిపల్లి గ్రామంలో వార్డ్ మెంబర్లకు ఎన్నికలు జరగనున్నాయి. సర్పంచ్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో వార్డు సభ్యులకు మాత్రమే ఎన్నికలు జరుగుతాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ తోట శ్రీనివాసరావు డిస్ట్రిబ్యూషన్ కౌంటర్ వద్ద ఎస్పైలకు పోలీస్ సిబ్బందికి సలహాలు సూచనలు అందించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అందరూ సహకరించినందుకు కృషి చేయాలని ఆయన సూచించారు.

# ఎమ్మెల్యేను కలిసిన నూతన సర్పంచులు

**సదాశివపేట, డిసెంబర్ 13 (జనం సాక్షి) :** మండలంలోని కోల్కూర్, మాలపాడు, ముబారక్‌పూర్ (ఏ) గ్రామాల్లో నూతనంగా గెలిచిన సర్పంచులు ముత్తంగి ఉమారాణి నాగరాజ్, సంతోష్ గౌడ్, నవీన్ కుమార్ యాదవ్ లు , ఉప సర్పంచ్ లు, వార్డు మెంబర్లతో శనివారం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ను సదాశివపేటలో తన నివాసంలో కలిశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వారికి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. అనంతరం సర్పంచులు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ను సన్మానించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివ ృద్ధికి తన పూర్తి మద్దతు సహకారం ఉంటుందని భరోసా కల్పించారు. గ్రామాలలో బిఆర్ఎస్ అభ్యర్థుల పక్షాన అదుతేంగా కృషి చేసి గెలిపించిన నాయకులను, కార్యకర్తలను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు, మాజీ సర్పంచులు ఒగ్గు మాణిక్, లక్ష్మారెడ్డి, దాసు,



బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతా సాయినాథ్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఇంద్ర మోహన్ గౌడ్, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు కోడూరు అంజయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండో విడత సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి



**ఝరాసంగం, డిసెంబర్ 13 (జనం సాక్షి) :** రెండో విడత సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికలు ఆదివారం జరగనున్న నేపథ్యంలో మండల కేంద్రమైన ఝరాసంగంలోని పీఏసీఎస్ ఆవరణలో శనివారం సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ఎన్నికల సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు అందజేశారు.ఈ సందరరేగా సర్పంచ్, వార్డు మెంబర్లకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లను ఎన్నికల సిబ్బంది స్వీకరించి తమకు కేటాయించిన పంచాయతీలకు వాహనాల ద్వారా తరలించారు. మండలంలో మొత్తం 31 పంచాయతీలు, 516 వార్డు మెంబర్లకు ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకోసం 274 మంది పీఓలు, 320 ఓపీఓలను నియమించారు.భద్రతా ఏర్పాట్లలో భాగంగా అడిషనల్ ఎస్పీ-1, డీఎస్పీలు-2, సీఐలు-3, ఎస్ఐలు-13, హెడ్ కానిస్టేబుల్స్-30,కానిస్టేబుల్స్-%93 మందిని విధుల్లో నియమించినట్లు ఆర్డీవో దేవుజ తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సమావేశంలో తహసిల్దార్ తిరుమలరావు, ఎంపీడీవో మంజుల, డిప్యూటీ తహసిల్దార్ కరుణాకర్ రావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణానికి మంత్రులకు ఆహ్వానం పలికిన ఉత్సవ కమిటీ

**కొమురవెల్లి, డిసెంబర్ 13 (జనం సాక్షి) :** కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం నూతనంగా ఏర్పడిన ఉత్సవ కమిటీ ఈరోజు హైదరాబాదులో రాష్ట్ర యువ నాయకులు శ్రీ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో గౌరవ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండ సురేఖ బీసీ సంక్షేమ శాఖ మరియు ట్రాన్స్పోర్ట్ మినిస్టర్ మెదక్ జిల్లా స్థానిక మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ కొమ్మూరి ప్రతాపరెడ్డి ని కలిసి రేపు ఆదివారం రోజున ఉదయం అత్యంత వైభవంగా జరగబోయే శ్రీ మల్లికార్జున స్వామివారి కళ్యాణానికి రావలసిందిగా ఆహ్వానించడం జరిగింది ఈ సందరరేగా కమిటీ సభ్యులు వారికి స్వామివారి ప్రసాదాలు మరియు కండువాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకులు శ్రీ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి



కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ గంగం నరసింహారెడ్డి సభ్యులు చిగిరి కొమురయ్య సార్ల లింగం బొచ్చు ఎల్లయ్య వె లుగుల మల్లేశం గొరిగె రవి పయ్యావుల ప్రవీణ్ యాదవ్ మెరుగు నరేష్ గౌడ్ పల్లె మహేష్ యాదవ్ నంగునూరు సత్యనారాయణ లు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీకి కన్నీటి వీడ్కోలు...

• జనసంద్రంగా మారిన అనంతపురం గ్రామం



**గద్వాల టౌన్, డిసెంబర్ 13 (జనంసాక్షి) :** గద్వాల మండలం అనంతపురం గ్రామానికి చెందిన గద్వాల మండల మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్ గుండెపోటుతో మ ృతి చెందారు. శుక్రవారం సాయంకాలం అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.వైద్యం అందించే క్రమంలో వారు మ ృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.మ ృతి చెందిన విషయం తెలిసిన వెంటనే మండల పరిధి గ్రామాలలో ఒక్కసారిగా కులాలకు అతీతంగా అభిమానులు తండోపతండాలుగా రావడంతో ఆస్పత్రి ఆవరణమంతా జనసంద్రంగా మారిపోయింది.జిల్లాలో పార్టీలకు అతీతంగా పలువురు రాజకీయ నాయకులు అధికారులు నివాళులర్పించారు.వారు ఒక ఎమ్మెల్యే,ఎంపీ కాదు కేవలం ఒక మండలానికి మాజీ ఎంపీపీ మాత్రమే కానీ వారి మరణం జిల్లాలో పలువురిని శోకసంద్రంలో ముంచివేసింది.అల్వాల్ ప్రతాప్ గౌడ్ (60) గద్వాల రాజకీయాల్లో ఆదర్శ వ్యక్తిత్వాన్ని సొంతం చేసుకున్న నేత.రాజకీయ జీవితానికి మంచి నిర్వచనం బడుగు వర్గాల మహానేత.ఆరడుగుల దేహంతో గంభీరంగా కనిపించినా ఆయన మనసు అత్యంత సున్నితమైనది.ఎలాంటి రాజకీయ వారసత్వం లేకుండా స్వయంక ృషితో ఎదిగిన నాయకుడు విలువలకు కట్టుబడిన నేత రాజకీయ శత్రువు సైతం ప్రతాప్ గౌడ్ చేసిన సేవలను మెచ్చుకోవాల్సిందే అలాంటి మంచి లక్షణాలు కలిగిన రాజకీయ నేతను చూడడం నిజంగా చాలా అరుదు.లా డిగ్రీ పొంది రాజకీయాల్లో కొనసాగుతూనే అనంతపురం జిల్లాలోని శ్రీక ృష?దేవరాయ విశ్వవిద్యాలయం నుండి న్యాయ పట్టా (లా డిగ్రీ)ను పొందారు.తెలంగాణ బార్ కౌన్సిల్లో సభ్యత్వం పొందిన ప్రతాప్ గౌడ్ త్వరలో గద్వాల బార్ అసోసియేషన్ లో సభ్యత్వం తీసుకోవాలని అభిలాషించారు.నల్లకోటు ధరించి న్యాయవాది వ ృత్తితో రాజకీయ జీవితం గడపాలనుకున్న ఆయన చిరకాల కోరిక నెరవేరలేదు.అలాంటి వ్యక్తి అకాల మరణం ఒక్కసారిగా వారి కుటుంబానికే కాక లక్ష లాది మంది ఆత్మీయుల మనసును కలచివేసేలా చేసింది.

## సర్పంచ్‌లు, ఉప సర్పంచ్ వార్డు మెంబర్‌లకు జగ్గారెడ్డి సన్మానం



**కొండాపూర్, డిసెంబర్ 13 (జనం సాక్షి) :** మండల పరిధిలోని ఆయా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ తరపున నిలబడి సర్పంచ్ వార్డు సభ్యులను గెలిచిన వారిని ఓడిన వారిని అందరికీ సమానంగా మండల పరిధిలోని మల్కాపూర్ లో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సన్మాన సభ కార్యక్రమంలో అందరిని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, తెలంగాణ ఇన్రాస్ట్రక్చర్ ఇండస్ట్రియల్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి గార్లు సన్మానించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి, మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మద్దతుతో నిలబడి మేము వారికి ప్రచారం చేయకపోయినా వారు సొంతగా డబ్బులు ఖర్చు పెట్టుకుని గెలిచారని తెలిపారు రాజకీయంలో గెలుపోటములు సహజమేనని ఓడిన వారు నిరాశ పడోద్దన్నారు. గెలిచినటువంటి సర్పంచులు వార్డు సభ్యులు ఉపసర్పంచ్ లు గా నియమితులైన వారందరూ కలిసి గ్రామంలో గ్రామస్తులకు అందుబాటులో ఉండి గ్రామ అభివ ృద్ధికి క ృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిరిసి చైర్మన్ రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ వై.ప్రభు, సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి, ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ నర్సింలు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ అశోక్, మండల తాజా మాజీ సర్పంచులు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటించి పోలింగ్ ప్రక్రియను చేపట్టాలి

• బ్యాలెట్ బాక్సులతో తరలి వెళ్లిన పోలింగ్ సిబ్బంది
• జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి

**వనపర్తి బ్యూరో, డిసెంబర్ 13 (జనంసాక్షి) :** వనపర్తి జిల్లాలో నిర్వహించనున్న రెండో విడత 5 మండలాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణములో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు తలొగ్గకుండ, భయభ్రాంతులకు గురి కాకుండా తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసుకోవాలని సూచించారు.శనివారం వనపర్తి, కొత్తకోట, ఆత్మకూరు మండల కేంద్రాల్లోని ఎంపీడీఓ కార్యాలయల ఆవరణలో అమరచింత ప్రభుత్వ జెడ్పిహెచ్ఎస్‌లలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. వనపర్తి మండలంలోని 25 గ్రామ పంచాయతీల సర్పంచి స్థానాలు, 195 వార్డు మెంబర్లు, కొత్తకోట మండల పరిధిలో 24 సర్పంచి స్థానాలకు, 194 వార్డు మెంబర్లు, ఆత్మకూరు మండలంలో 11 సర్పంచి, 82 వార్డు మెంబర్లు, అమరచింత మండల పరిధిలో 12 సర్పంచి, 94 వార్డు మెంబర్లు, మదనాపూర్ మండల పరిధిలో 17 సర్పంచి, 137 వార్డు మెంబర్ల స్థానాలకు ఆదివారం ఎన్నికలు నిర్వహించేందుకు గాను పోలింగ్ సిబ్బంది మెటీరియల్ తీసుకొని తరలి వెళ్ళారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన వసతులను కలెక్టర్ పరిశీలించారు.ప్రతి పోలింగ్ కేంద్రం ముందు ఫారం-9 లో అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన గుర్తు పోస్టర్ అతికించాలని సూచించారు.పోలింగ్ సిబ్బంది ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని రకాల మెటీరియల్, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లను తీసుకొని కేటాయించిన గ్రామ పంచాయతీకి రూట్ వారిగా బస్సులో తరలి వెళ్ళారు.ఎన్నికల సాధారణ పరిశీలకులు మల్లయ్య బట్టు,



అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) యాదయ్య, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్, ఆయా మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, తదితరులు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## ఆర్టీసీ బస్సులో పోగొట్టుకున్న బంగాన్ని అప్పగించిన డ్రైవర్, కండక్టర్లకు సన్మానం

**కోహెడ, డిసెంబర్ 13 (జనం సాక్షి) :** ఇటీవల ఆర్టీసీ బస్సులో వింజపల్లి గ్రామానికి చెందిన ఒక మహిళ పోగొట్టుకున్న బంగారమును ఆర్టీసీ డ్రైవర్ ఉల్లి మౌళి, కండక్టర్ బాధితురాలుకు బంగారం తిరిగి అప్పగించిన సందర్భంగా వారికి శనివారం వింజపల్లి గ్రామంలో ఘనంగా శాలువతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థ పై మంచి నమ్మకం కలిగి ప్రయాణం చేసి ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రయాణికులు జాగ్రత్తగా ప్రయాణం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## సీఎం రేవంత్ రెడ్డి కేయూకు రావాలి

- కాకతీయ విశ్వవిద్యాలయ తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమకారులు

**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 13 (జనం సాక్షి) :** కాకతీయ విశ్వవిద్యాలయానికి కూడా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తున్నామని, కేయూపైనా దృష్టి సారించాలని కాకతీయ విశ్వవిద్యాలయ తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమకారులు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో త్యాగాలు చేసిన విద్యార్థులు, ఉద్యమకారుల చారిత్రక కేంద్రంగా కాకతీయ విశ్వవిద్యాలయం నిలిచిందని వారు పేర్కొన్నారు. 2009 తెలంగాణ ఉద్యమంలో కాకతీయ విశ్వవిద్యాలయం కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాకతీయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించి, విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులు, ఉద్యమకారులను ఉద్దేశించి ప్రసంగించాలని కోరారు. అలాగే విశ్వవిద్యాలయ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు, పరిశోధనా కేంద్రాలు, విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం ప్రభుత్వ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సయ్యద్ వలివుల్లా ఖాద్రి, డాక్టర్ మంద వీరస్వామి, డాక్టర్ సూత్రపు అనిల్, డాక్టర్ సురాసి కృష్ణ, డాక్టర్ శ్రీనివాస్ నాయక్, డాక్టర్ మధు, డాక్టర్ రాజేందర్, డాక్టర్ చందు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా గురిజాల జీపీ భవనం

- పదేండ్లయినా పట్టించుకోని వైనం
- అద్దె ఇంట్లోనే కార్యాలయ నిర్వహణ
- ఇది మేజర్ గ్రామపంచాయతీ దుస్థితి



**వరంగల్ బ్యూరో, డిసెంబర్ 13 (జనం సాక్షి) :** వరంగల్ జిల్లాలోని నర్సంపేట మండలం గురజాల మేజర్ గ్రామపంచాయతీ భవనం నిర్మాణం అసంపూర్తిగా ఉంది. సుమారు పది సంవత్సరాల క్రితం గ్రామపంచాయతీ భావన నిర్మాణం కోసం పనులు ప్రారంభించారు. స్లాబ్ వరకు నిర్మాణం చేసి ఆపేశారు. అప్పటినుండి ఇప్పటివరకు గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి కావలసిన ఎలాంటి అభివ ృద్ధి జరగలేదు. గత పది సంవత్సరాల అధికారంలో ఉన్న వాళ్ళు, ఆయా ప్రజాప్రతినిధులు గ్రామపంచాయతీ పూర్తిస్థాయి భవనం నిర్మాణానికి పూనుకున్న దాఖలాలు లేవు. పంచాయతీ భవనానికి స్లాబ్ వేసి వదిలేయడంతో అది ప్రస్తుతం నిరుపయోగంగా ఉంది. లక్షలు ఖర్చుపెట్టి స్లాబ్ వరకే నిర్మాణం చేసి వదిలేయడం వల్ల గ్రామ ప్రజలకు ఎలాంటి ఉపయోగకరంగా లేకపోవడమే కాకుండా గ్రామపంచాయతీ విధులను నిర్వర్తించేందుకు పదేండ్లయినా అద్దె ఇంట్లో కార్యకలాపాలు నిర్వహిస్తుండడం జరుగుతుంది. పంచాయతీ భవన నిర్మాణానికి మరిన్ని నిధులు తీసుకొచ్చి పూర్తి చేయాలన్న ఆలోచన గత పాలకుల తో పాటు సంబంధిత అధికారులకు లేకపోవడంతో గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎంతో సీనియర్ గ్రామ పంచాయతీ అయినటువంటి గురజాల గ్రామాన్ని పట్టించుకోకపోవడం ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని 12 వార్డుల్లో సుమారు 5 వేలకు పైగా జనాభాతో పాటు 3400 కు పైగా ఓటర్లు ఉన్న గురజాల గ్రామ పంచాయతీని నిర్లక్ష్యం చేయడమే కాకుండా అభివృద్ధికి నోచుకోకుండా గత సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు వ్యవహరించిన తీరుపై ప్రజల్లో అసంత ృప్తి కలుగుతుంది. ఇదిలా ఉండంగా మరో రెండు మూడు రోజుల్లో గ్రామపంచాయతీకి కొత్త సర్పంచ్తో పాటు వార్డ్ మెంబర్లు ఎన్నికై వచ్చే పరిస్థితి ఉంది. వారు ప్రస్తుతం గ్రామపంచాయతీ భవనం లేక సమావేశం నిర్వహించుకునేందుకు ఒక వేదిక లేక ఇబ్బంది పడే అవకాశం కనిపిస్తుంది. మరి వారంతా ఎక్కడ కూర్చొని తమ సమావేశ కార్యకలాపాల నిర్వహించాలి అనే ప్రశ్న తలెత్తుతుంది. అద్దె ఇంట్లో గ్రామపంచాయతీ కార్యకలాపాలు ఇంకా ఎన్నేళ్లు నిర్వహించాలని అడుగుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు గురజాల గ్రామపంచాయతీ భవనాన్ని పూర్తిగా నిర్మించి వినియోగంలోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు. కొత్తగా ఎన్నికయ్యే సర్పంచ్ ఇతర వార్డ్ మెంబర్లు ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకోవాలని అడుగుతున్నారు.

## హోరాహోరీ పోరులో గెలుపెవరిదో!



**బెల్లంపల్లి, డిసెంబర్ 13 (జనంసాక్షి) :** పంచాయతీ ఎన్నికల్లో ప్రచారం హోరాహోరీగా సాగింది. అందరూ అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి సర్వ శక్తులు ఒడ్డారు. ఎవరికి తోచిన హామీలు వారు ఇచ్చారు. ఇక ఎన్నికలకు కొద్దిగంటల ముందే ఓటర్లకు తాయిలాలు అందజేసి ఓటు తమకే వేయాలని ప్రమాణాలు తీసుకున్నారు. కులాల వారీగా, వాడల వారీగా ఓటర్ల లెక్కలు వేసుకొని డబ్బు, మద్యం పంపిణీ చేశారు. అందరివద్ద డబ్బు, మద్యం, తాయిలాలు తీసుకున్న ఓటర్లు ఎవరిని కరుణిస్తారో అని అభ్యర్థులు టెన్షన్ పడుతున్నారు. తాము పంచిన డబ్బు, మద్యం ఏమేరకు ఓటర్లను ప్రభావితం చేస్తుందో అని ఎన్నికల ఫలితాల అనంతరం మాత్రమే తేలనుంది. బెల్లంపల్లి నియోజకవర్గంలో ప్రధానంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థుల మధ్యే టఫ్ ఫైట్ కొనసాగనుండగా నెన్నెల మండల కేంద్రంలో మాత్రం చతుర్ముఖ పోటీ ఏర్పడింది. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన బొమ్మెన శ్రీమతి దేవి, బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన ఎండీ ఇబ్రహీం, కాంగ్రెస్ రెబెల్ అభ్యర్థి తోట శ్రీనివాస్ పటేల్, స్వతంత్ర అభ్యర్థి దుగ్యాల బాపు ఎవరికి వారు వారి వారి స్టైల్ లో ప్రచారం చేసి ఫలితాల కోసం ఎదురు చూస్తున్నారు. తామే గెలుస్తామంటే, తామే గెలుస్తామంటూ ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు. కాగా బెల్లంపల్లి నియోజకవర్గంలో నెన్నెల గ్రామపంచాయతీ ఎన్నికలు హాట్ టాపిక్గా మారాయి. మరికొద్ది గంటల్లో ఫలితం తేలనుండటంతో గెలుపు ఎవరి వరిస్తుందో వేచి చూడాల్సిందే.

## ఎన్నికల నిర్వహణలో తప్పలకు తావుండొద్దు

- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




**నిర్మల్ బ్యూరో, డిసెంబర్ 13 (జనంసాక్షి) :** గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల నిర్వహణలో ఎలాంటి తప్పులకు తావు ఉండకూడదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శనివారం నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేసి, మండలాల వారీగా కౌంటర్లను పరిశీలించారు. సిబ్బంది సమయానికి పోలింగ్ కేంద్రాలకు చేరుకొని ఏర్పాట్లు పూర్తి చేయాలని, ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభించి నిర్బంధాలు లేకుండా నిర్వహించాలని సూచించారు. ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతం నివేదికలు పంపాలని తెలిపారు. సిబ్బందికి భోజనం, తాగునీరు వంటి సౌకర్యాలను పరిశీలించారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ.. రెండో విడత ఎన్నికలను పటిష్ట పోలీసు బందోబస్తుతో శాంతియుతంగా నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం సోన్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాల యంలోని పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసి, విధులను జాగ్రత్తగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్నకళ్యాణి, డీఈవో భోజన్న, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

**చింతలమానేపల్లి, డిసెంబర్ 13 (జనంసాక్షి) :** మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీలకు రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా, చింతలమానెపల్లి మండలంలో అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలోని 19 పంచాయతీలు గాను సిబ్బంది ఏలాంటి ఇబ్బందులకు లేకుండా వేళ్లేందుకు బస్సును రూట్ మ్యాప్ ఆధారంగా ఏర్పాటు చేశారు. 19 గ్రామ పంచాయతీలలో 76 మంది సర్పంచి అభ్యర్థులు, ఉండగా 23746 మంది ఓటర్లు ఉన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సామగ్రి పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు పోలీసులు ప్రత్యేక బలగాలను ఏర్పాటు చేసినట్టు ఎంపీడీఓ సుధాకర్ రెడ్డి తెలిపారు.

## భారీగా తరలిస్తున్న మద్యం



**శాయంపేట, డిసెంబర్ 13(జనం సాక్షి) :** శాయంపేట మండల కేంద్రంలోని కళ్యాణి వైన్ షాపూలొ నిబంధనల కు విరుద్ధంగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. మద్యం షాప్ నుండి పదుల సంఖ్యలో మద్యం కాటన్ బాక్సులు విచ్చలవిడిగా బయటకు పంపుతున్నారు. పోలీసు అధికారులు, ఎక్సైజ్ అధికారులు, ఎన్నికల అధికారులు పట్టించుకోకపోవడంతో మద్యం గ్రామాలకు తరలి వెళుతున్నది.. శాయంపేట మండల కేంద్రంలో మూడో విడత సర్పంచ్ ఎలక్షన్లు డిసెంబర్ 17న ఉన్నందున నాయకులు అధికం మొత్తం లో మద్యమును వాహనాల లో తరలిస్తున్నారు. ఎలక్షన్ కోడ్ నియమ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. జిల్లాస్థాయి అధికారులు దృష్టి సారించి విచ్చలవిడిగా అమ్ముతున్న మద్యంను అరికట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## చేతబడి చేస్తున్నాడని హత్య



**ఖానాపూర్/కడెం, డిసెంబర్ 13 (జనంసాక్షి) :** చేతబడి చేశాడని అనుమానంతో అన్నదమ్ములు కలిసి హత్య చేసిన ఘటన కడెం మండలంలోని ఉడుంపూర్ అనుబంధ గ్రామం గండి గోపాల్పూర్ లో చోటుచేసుకుంది. శనివారం సి ఐ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ ఉపేంద్ర రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 10వ తేదీ రాత్రి గండి గోపాల్పూర్ గ్రామానికి చెందిన దేశినేని భీమయ్య (60) తన ఇంటి ముందు చలి కాస్తున్న సమయంలో అదే గ్రామానికి చెందిన ముత్తి నరేష్, మల్లేష్ సోదరులు అతని తలపై కర్రతో దాడి చేశారన్నారు. భీమయ్య అక్కడే కుప్పకూలిపోవడంతో మ ృతుని తల్లి అడ్డురాగా ఆమెపై కూడా దాడి చేశారని పేర్కొన్నారు. పడిపోయిన భీమయ్యను పక్కనే ఉన్న అటవీ ప్రాంతానికి తీసుకువెళ్లి కట్టెలలో వేసి కాల్చారని విషయం తెలుసుకున్న మ ృతుడి కూతురు కోమటి లక్ష్మి కడం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించిన ఎస్సై సాయికిరణ్, సిఐ అజయ్ కుమార్ లు ఘటన స్థలానికి చేరుకొని చితి నుండి ఎముకలను బయటకు తీశారన్నారు. ఈ మేరకు హంతకులను అదుపులోకి తీసుకొని విచారించినట్లు తెలిపారు. హంతకులు తమ కుటుంబం ఆర్థికంగా అభివ ృద్ధి చెందడం లేదని, కుటుంబ సభ్యులు అనారోగ్యాల అనారోగ్యాల బారిన పడుతున్నారని దీని అంతటికి కారణం దేశినేని భీమయ్య చేతబడి కారణమని భావించి ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు చెప్పారన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిఐ అజయ్ కుమార్తో పాటు కడం ఎస్సై సాయి కిరణ్ లు ఉన్నారు.

## సూరత్ సదస్సులో వరంగల్ మేయర్ సుధారాణి



**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 13 (జనం సాక్షి) :** ఈ నెల 13, 14 తేదీలలో గుజరాత్ రాష్ట్రం సూరత్ నగరంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ మేయర్ల 116వ కార్యనిర్వహక సమావేశానికి గుజరాత్ ముఖ్యమంత్రి భుపేంద్ర పటేల్ శనివారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ తరపున మేయర్ గుండు సుధారాణి ప్రాతినిధ్యం వహించిసుస్థిర అభివ ృద్ధి, నగరంలో అమలు చేస్తున్న వినూత్న పారిశుధ్య అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఈ సమావేశానికి సూరత్ (గుజరాత్) నగర మేయర్ దక్షేష్ మవానీ అధ్యక్షత వహించగా, దేశం నలుమూలల నుండి పలు నగరాల మేయర్లు హాజరయ్యారు. ఈ సమావేశంలో పట్టణాభివృద్ధి, నగర పరిపాలన, సుస్థిర అభివృద్ధి అంశాలపై చర్చలు జరిగాయి. ఆయా నగరాల మేయర్లు వివిధ అంశాలపై ఈ సదస్సులో మాట్లాడారు.

## రెండో పోరుకు రంగం సిద్ధం



- ఎన్నికల పోలింగ్ నిర్వహణను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్శర్మ
- బ్యాలెట్ బాక్సులతో బయలుదేరిన ఎన్నికల సిబ్బంది

**చిట్యాల, డిసెంబర్ 13 (జనంసాక్షి) :** మండలంలో రెండో దశ గ్రామపంచాయతీ ఎన్నికలు ఆదివారం( నేడు) జరగనున్నాయి. ఈ సందర్భంగా అధికారులు సర్వం సిద్ధం చేశారు .బ్యాలెట్ బాక్స్ లతో ఎన్నికల సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాలకు ప్రత్యేక వాహనాల్లో తరలి వెళ్లారు. మండలంలో మొత్తం 26 గ్రామపంచాయతీలు ఉండగా అందులో ఐదు గ్రామపంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. 21 గ్రామపంచాయతీలలో 71 మంది సర్పంచ్ బరిలో 166 వార్డ్ మెంబర్స్ కు గాను 405 వార్డ్ మెంబర్స్ బరిలో ఉన్నారు. అదనంగా ఒక గ్రామ పంచాయతీ లో వార్డ్ మెంబర్స్ పోటీలో ఉన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండో విడత 14వ తేదీన జరగనున్న పోలింగ్ నిర్వహణకు పంపిణీ చేస్తున్న మెటీరియల్ లను జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రాహుల్ శర్మ మెటీరియల్ను పరిశీలించారు. అనంతరం పిఓలు, ఓపిఓలతో మొత్తం మెటీరియల్ తీసుకున్నారా! పరిశీలించారా! అన్ని సక్రమంగా ఉన్నాయా! లేదా ఏమైనా లోటుపాట్లు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ నిర్వహణ తదుపరి ఓట్ల లెక్కింపులో ఎలాంటి పొరపాటుకు అవకాశం లేకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు మేరకు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. పోలింగ్ సామాగ్రి తరలింపును, రూట్ అధికారులు పర్యవేక్షణతో పాటు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వయోవృద్ధులు, దివ్యాంగుల కొరకు వీల్ చైర్లు అందుబాటులో ఉంచాలని సంక్షేమ అధికారికి సూచించారు. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభమై మధ్యాహ్నం ఒంటిగంటకు పూర్తవుతుందని తదుపరి రెండు గంటల నుండి లెక్కింపు ప్రారంభించాలన్నారు లెక్కింపు పూర్తయిన తదుపరి సాధన పరిశీలకుల అనుమతితో గెలుపొందిన అభ్యర్థులను ప్రకటించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మండల ప్రత్యేక అధికారి మల్లేశ్వరి, ఎంపీడీవో జయశ్రీ, తహసీల్దార్ ఇమామ్ బాబా తదితరులు పాల్గొన్నారు.


## పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన



**వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 13 (జనంసాక్షి) :** రెండో విడతలో జీపీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి అధికారులు సంసిద్ధులై ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. శనివారం గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు–2025 లో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దుగ్గొండి మాండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలల్లో నల్లబెల్లి మండలంలోని సుమంగళీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్ను కలెక్టర్ ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. రూట్, జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది చెక్ లిస్ట్ ప్రకారం తమకు అందజేసే సామాగ్రిని జాగ్రత్తగా క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, అదనపు సామాగ్రి ఆర్.ఓ జోనల్ అధికారుల వద్ద ఉంటుందని అవసరమైన వారు ఆయా అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఫామ్ 9 ప్రకారం సిబ్బంది తప్పనిసరిగా బ్యాలెట్ బాక్స్ చెక్ చేసుకోవాలని , పోలింగ్ , కౌంటింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం అందించిన సామాగ్రిని జాగ్రత్తగా సీల్ చేసి డిపాజిట్ చేయాలని పేర్కొన్నారు. సిబ్బందికి సందేహాలుంటే డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ప్రత్యేకంగా ట్రైనింగ్ కూడా ఏర్పాటు చేశామని వాటి ద్వారా సందేహాలను నివృత్తి చేసుకొని ఎలాంటి పొరపాట్లు లేకుండా పోలింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రాం రెడ్డి, మండల ప్రత్యేక అధికారులు శ్రీనివాసరావు దుగ్గొండి ఎంపీడీవో ఆకుల అరుంధతి ఎమ్మార్వో తహసిల్దార్ రాజేశ్వరరావు ఎన్నికల సిబ్బంది ఎంపిడిఓలు, తహసీల్దార్లు, పాల్గొన్నారు.

## విఠల్రెడ్డిని కలిసిన సర్పంచ్



**భైంసా, డిసెంబర్ 13 (జనంసాక్షి) :** తానూరు మండలంలోని కోలూరు తండా సర్పంచ్గా ఏకగ్రీవంగా ఎన్నికైన పవర్ నిర్మల బాయి గణేష్, ఉప సర్పంచ్ జాదవ్ దినేష్, వార్డు సభ్యులు ఆకాష్ రాథోడ్, మంజునాబాయి రాథోడ్, వినోదా భాయి జాదవ్, అంగూరబాయి, పవర్ కైలాష్ మాజీ శాసనసభ్యులు జి.విటల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## తప్పుడు ప్రచారం చేసిన ముగ్గురిపై కేసు

- ఆత్మకూరు సీఐ సంతోష్



**ఆత్మకూర్, డిసెంబర్ 13 (జనం సాక్షి):** ఎన్నికల కోడ్ ఉల్లంఘించి కాంగ్రెస్ అభ్యర్థి భర్త పై తప్పుడు ప్రచార ప్రచారాలతో కూడిన వీడియో చేసి ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూసిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు కానుగంటి సంపత్ కుమార్, బి ఆర్ఎస్ వార్డు మెంబర్ అభ్యర్థి రవీందర్, మరో వ్యక్తి లక్ష్మణులపై కేసు నమోదు చేసినట్లు సిఐ సంతోష్ తెలిపారు. శనివారం ఆత్మకూరు మాడ్రన్ పోలీస్ స్టేషన్లో సీఐ సంతోష్ ఆత్మకూర్ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి పర్వతగిరి మహేశ్వరి నీ ఓడించాలని కుట్రతో భర్త రాజు పై వ్యక్తిగత దూషణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా తప్పుడు ఆరోపణలు చేసిన వీరి ముగ్గురిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు. ప్రజలను తప్పుదోవ పట్టించాలని ఎవరైనా తప్పుడు వీడియోలు చేసినా ఓటర్లను పలోభాలకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం

- అధికారులు సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలి
- సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ పలుచోట్ల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల పరిశీలన




**మిర్యాలగూడ, డిసెంబర్ 13 (జనం సాక్షి) :** స్థానిక సంస్థల ఎన్నికల్లోభాగంగా మిర్యాలగూడ డివిజన్‌లో జరిగే రెండో విడత పంచాయతీ ఎన్నికలను పగడ్బందీగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ అన్నారు. శనివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ డివిజన్లోని మాడుగులపల్లి, వేములపల్లి, దామరచర్ల, అడవిదేవులపల్లి, మిర్యాలగూడ డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సబ్ కలెక్టర్ పరిశీలించా రు. అధికారులకు సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్‌లో మొత్తం 282 గ్రామపంచాయతీలు ఉండగా, 3,28,016 మంది ఓటర్లు వున్నారు. ఇప్పటికే 38 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగా, వాటిలో 30 పంచాయతీల్లో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలు పూర్తిస్థాయిలో ఏకగ్రీవం అయ్యాయి. ఎనిమిది గ్రామపంచాయతీలలో వార్డు సభ్యులకు యధావిధిగా ఎన్నిక కొనసాగుతుంది. మాడుగులపల్లి మండలం ఇందుగులలో కోర్టు ఆదేశాలతో సర్పంచ్ స్థానానికి ఎన్నిక నిలిచిపోగా,వార్డు సభ్యుల స్థానాలకు యధావిధిగా పోలింగ్ కొనసాగనుంది. అనుముల మండలం పేరూరులో సర్పంచ్ స్థానం ఎస్టికి రిజర్వేషన్ కావడంతో ఒక్కరు కూడా ఎస్టి జనాభా లేకపోవటంతో ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాకపోవటంతో అక్కడ ఎన్నిక నిలిచిపోయింది. మిగిలిన 251 యొక్క సర్పంచ్ స్థానాలలో యధావిధిగా పోలింగ్ కొనసాగనుంది. డివిజన్ వ్యాప్తంగా 2418వార్డులు ఉన్నాయి. వాటిలో 553 ఇప్పటికే ఏకగ్రీవం కాగా,1839 వార్డ్ సభ్యుల స్థానాలలో ఎన్నిక కొనసాగనుంది. 2175 పోలింగ్ కేంద్రాలు ఉండగా 88 రూట్ లలో అధికారులను ఏర్పాటు చేశామని, వీటిలో 122 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అదనపు భద్రత ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు.ఏడుగురు డిఎస్పీలు, 25 మంది సీఐలు, 80 మంది ఎస్సైలు, 1200 మంది పోలీస్ సిబ్బంది తోపాటు రిజర్వు, పారామిలటరీ దళాలతో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు సబ్ కలెక్టర్ తెలిపారు. వీటితోపాటు ప్రతి అంశాన్ని క్షుణ?ంగా పరిశీలించేందుకు వెబ్ కాస్టింగ్ , మైక్రో అబ్జర్వర్ల ను ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎన్నికల్లో విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి ఇప్పటికే పూర్తిస్థాయి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి సమస్యను గుర్తించేందుకు వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఈ ఎన్నికలను బాధ్యతా యుతంగా, ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించేందుకు అధికారులు,సిబ్బంది పూర్తి సహకారం అందజేయాలని, అంకితభావంతో పనిచేయాలని కోరారు. ప్రశాంతమైనవాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోరారు. ఆయన వెంట జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్, డీఏవో శ్రీనివాస్ శర్మ, ఎంపీడీవో శేషగిరి శర్మ, ఎంఈఓ బాలు నాయక్, ఎం.వి.ఐ లు చంద్రశేఖర్, లావణ్య ఉన్నారు.

## ఎన్నికల ప్రచారంలో ఇల్లందు ఎమ్మెల్యే కనకయ్య



**టేకులపల్లి, డిసెంబర్ 13 (జనంసాక్షి) :** స్థానిక ఎన్నికల సమరంలో ప్రచారంలో భాగంగా టేకులపల్లి మండలంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం విస్తృతంగా పర్యటించి ప్రచారంలో పాల్గొన్నారు. ప్రచార రథంలో ప్రచారం నిర్వహిస్తూ గ్రామాలలో కార్యకర్తలు మహిళలతో నృత్యాలు చేస్తూ అభ్యర్థులకు ఉత్సాహాన్ని కల్పించారు. ఎమ్మెల్యే ప్రచార పర్యటనతో ఆయా గ్రామ పంచాయతీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు భారీగా జన సమీకరణ చేసుకొని ర్యాలీలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించుకునే బాధ్యత మీదని, అభివృద్ధి చేసే బాధ్యత తనదని అన్నారు. మండలంలోని శంభుని గూడెం, చంద్రు తండా, కొత్త తండా జి, గొల్లపల్లి, పానుగోతు తండా, చింతలంక పరిధిలోని రాజు తండా, సులానగర్, ముత్యాలంపాడు క్రాస్ రోడ్, టేకులపల్లి, దాస్ తండా లలో విస్తృతంగా పర్యటించి ప్రచారం నిర్వహించారు.

## భద్రాచలంలో అదనపు సెషన్స్ కోర్టు ఏర్పాటు చేయాలి



**భద్రాచలం, డిసెంబర్ 13 (జనంసాక్షి) :** భద్రాచలం క్యాంపునకు విచ్చేసిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కాజా శరత్ ని భద్రాచలం బార్ అసోసియేషన్ శనివారం ప్రత్యేకంగా కలిసి, అదనపు సెషన్స్ కోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ అధికారిక ప్రాతినిధ్య పత్రాన్ని సమర్పించారు. భద్రాచలం, మణుగూరు ప్రాంతాల నుండి 600కు పైగా సెషన్స్ ట్రయల్ కేసులు కొత్తగూడెంలో పెండింగ్‌లో ఉన్నాయి. 5వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతమైన ఇక్కడి నిరుపేద గిరిజనులకు కొత్తగూడెం ప్రయాణం వల్ల తీవ్ర ఆర్థిక భారం, అసౌకర్యం కలుగుతోందని, గిరిజనులకు సత్వర న్యాయం (స్పీడి ట్రయల్) అందించడం అత్యవసరమని, కొత్తగూడెం నుండి ఒక అదనపు సెషన్స్ కోర్టును భద్రాచలానికి మార్చాలని ముఖ్య డిమాండ్లను సమర్పించిన ప్రాతినిధ్య పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కోటా దేవదానం తో పాటు వైస్ ప్రెసిడెంట్ సున్నం రమేష్ , జనరల్ సెక్రెటరీ పుసాల శ్రీనివాస చారి, సీనియర్ న్యాయవాదులు కొడాలి శ్రీనివాసన్, టీ చైతన్య మోహనకృష్ణ, బి. రామకృష్ణ, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

- రాజేంద్రనగర్ డీసీపీ యోగేష్ గౌతమ్, ఏసిపి కిషన్ గౌడ్



**చేవెళ్ల, డిసెంబరు 13 (జనంసాక్షి) :** చేవెళ్ల డివిజన్ పరిధిలోని పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ శాఖ భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. చేవెళ్ల నియోజకవర్గంలోని చేవెళ్ల, షాబాద్, శంకర్పల్లి, మొయినాబాద్ తదితర మండలాలకు గాను ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసిన నట్లు రాజేంద్రనగర్ డీసీపీ యోగేష్ గౌతమ్ స్పష్టం చేశారు. శనివారం చేవెళ్ల డివిజన్ లోని ఆయా మండలాల్లోని మండల పరిషత్ కార్యాలయల వద్ద ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాలను డీసీపీ సందర్శించారు. చేవెళ్ల డివిజన్లో 37 సమస్యాత్మక గ్రామాల గుర్తించారు. చేవెళ్ల డివిజన్లో 104 పంచాయతీలతోపాటు 833 వార్డులకు ఎన్నికలు జరుగుతున్నాయి. అయితే 2 వేల మంది పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చేవెళ్ల ఏసీపీ కిషన్ స్పష్టం చేశారు. ఈ బందోబస్తులో ఏసీపీలు, సీఐలు, ఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్, హోంగార్డులు పోలీస్ అధికారులు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. దీంతో పాటు బయటి నుంచి వచ్చిన పోలీస్ బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని చేవెళ్ల ఏసీపీ పేర్కొన్నారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటు చేసుకోకుండా పోలింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని ఏర్పాటు చేసిన్నట్లు వివరించారు.

## రెండో దశ పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి




**కోదాడ, డిసెంబర్ 13 (జనం సాక్షి) :** రెండవ దశ గ్రామపంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేయటం జరిగిందని, ప్రజలు నిష్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం చివ్వెంల, మోతే, నడిగూడెం, కోదాడ, అనంతగిరి, చిలుకూరు మండలాలకు సంబంధించిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను సందర్శించారు. కోదాడ డిఆర్‌సి కేంద్రాలలో కలెక్టర్ పత్రిక విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం జరుగు రెండవ విడత పోలింగ్ సందర్భంగా ఎనిమిది మండలాల్లో కలుపుకొని మొత్తం 181 గ్రామపంచాయతీలు, ఇందులో ఏకగ్రీవం తరువాత 158 గ్రామపంచాయతీలకు, 1460 వార్డులకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని ఇందుకుగాను 1462 పోలింగ్ స్టేషన్స్ ఏర్పాటు చేయడం జరిగినదని, పోలింగ్ సిబ్బంది అందరికీ శిక్షణ ఇచ్చి విధులు కేటాయించడం జరిగినదని పోలింగ్ సిబ్బంది అందరూ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి బయలుదేరి వారికి కేటాయించిన గ్రామపంచాయతీలకు చేరుకొని ప్రణాళిక ప్రకారం పోలింగ్ ఏర్పాట్లు చేసుకుంటారని, రేపు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని ప్రజలందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని తదుపరి అదే రోజు 2 గంటల నుండి అదే గ్రామపంచాయతీలో కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, సర్పంచు, వార్డు సభ్యుల ఫలితాలను సంబంధిత స్టేజ్ -%××% ఆర్వోల ఆధ్వర్యంలో డిక్లరేషన్ చేసి ఫలితాలు వెల్లడిస్తారని అదే రోజు ఇన్ డైరెక్ట్ పద్ధతిలో ఉప సర్పంచ్ ఎన్నిక నిబంధనల ప్రకారం పూర్తి చేస్తారని, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుటకు ప్రతి ఒక్కరు సహకరించాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ, ఎంపీడీవో ఇషాక్ హుస్సేన్, తాసిల్దార్ వాజిద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## కులమతాలకు అతీతంగా క్రిస్మస్ వేడుకలు




**అల్వాల్, డిసెంబర్ 13 (జనంసాక్షి) :** అల్వాల్ సర్కిల్‌లో అల్వాల్ పాస్టర్ ప్రేయర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో క్రిస్మస్ కార్నివాల్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పార్కు నుంచి ప్రారంభమైన ర్యాలీ మంజీరా కాలనీ, ఓల్డ్ అల్వాల్ మెయిన్ రోడ్, విబిఆర్ గార్డెన్ మీదుగా సాగి తిరిగి బతుకమ్మ పార్కు చేరుకుంది. పెద్ద సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొని పండుగ వాతావరణాన్ని ఉట్టిపడేలా చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యేసు క్రీస్తు బోధనలు ప్రేమ, శాంతి, సేవా సూర్తికి ప్రతీకలని అన్నారు. క్రిస్మస్ పండుగ కులమతాలకు అతీతంగా అందరూ కలిసి జరుపుకునే పండుగ అని, క్రీస్తు ఆశీస్సులు సమాజంలోని ప్రతి ఒక్కరికీ లభించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ నవీన్ చిత్తాయి, పాస్టర్ సోమశేఖర్, పాస్టర్ మృత్యుంజయ, పాస్టర్ సాల్మన్, పాస్టర్ మోజేష్, పాస్టర్ మైకేల్, పాస్టర్ డేవిడ్ ఫ్రాంక్లిన్, పాస్టర్ విన్సెంట్, పాస్టర్ ఆనంద్, పాస్టర్ విజయ్ భూషణ్, పాస్టర్ వేణు నాదం, బిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, ప్రేమ్ కుమార్, శోభన్ బాబు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థలకు పటిష్ట బందోబస్తు



**దమ్మపేట, డిసెంబర్ 13 (జనం సాక్షి) :** దమ్మపేట మండల వ్యాప్తంగా స్థానిక సంస్థల రెండో పేజ్ ఎలక్షన్ జరుగుతున్నందున, ఈ ఎలక్షన్ 31 పంచాయతీలు గాను 200 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించడం జరుగుతుందనీ దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు.ఈ స్థానిక సంస్థల ఎన్నికలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండల ప్రజలందరూ సహకరించాలని,ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలియజేశారు. అలాగే పోలింగ్ సెంటర్ వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది కావున ఎవరు కూడా 100 మీటర్ల లైన్ లోపల ఎటువంటి వాహనాలు కానీ,గుమ్మిగుడి ఉండడం కానీ చేయరాదనీ.అలాగే పోలింగ్ స్టేషన్‌కి 100 మీటర్ల లోపల గాని,బయట గాని ఎటువంటి టెంట్లు వేయడం కానీ కుర్చీలు వేయడం గాని మీటింగులు పెట్టడం కానీ చేయకూడదనీ తెలిపారు.

# ఎన్నికలలో పోలీసుల పాత్ర చాలా కీలకం

- ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరపాలి
- సిబ్బందికి సూచనలు చేసిన జిల్లా ఎస్పీ కే నరసింహ

**పెన్‌పహాడ్, డిసెంబర్ 13 (జనం సాక్షి) :** ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం నిబంధనలు పాటిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికలు నిర్వహణలో పోలీస్ డిపార్ట్మెంట్ పాత్ర చాలా కీలకమైందని ఎస్పీ నర్సింహ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,సిబ్బంది అంత ఒకే జట్టుగా పని చేయాలి ఇతర శాఖలతో, ఎన్నికల నిర్వహణ అధికారులతో సమన్వయంతో ఉండాలి అని సిబ్బందికి సూచించారు. స్ట్రైకింగ్ ఫోర్స్, రూట్ మొబైల్స్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి పోలింగ్ కేంద్రాల సిబ్బందికి సహాయ సహకారాలు అందించాలని అని కోరారు, సంఘటనలపై వేగంగా స్పందించాలని సూచించారు. పారదర్శకంగా ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి అని ఆయన స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరగడం అత్యంత ముఖ్యమని, అందుకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలి అని కోరారు. ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమగ్ర సమన్వయం అవసరమని ఆయన పేర్కొన్నారు. విధులు పూర్తయ్యే వరకు కేటాయించిన విధులు, ప్రాంతాలు వదలవద్దు అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను క్రమపద్ధతిలో ఉంచాలి, అనుమతిలేని వ్యక్తులను, ఓటరు కానీ వారిని పరిసరాల్లోకి రానివ్వొద్దు, 100 మీటర్ల పరిధిలో ఆంక్షలు పటిష్టంగా అమలు చేయాలి అన్నారు. ఓటర్లు సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తులు వెంట తెస్తున్నారా అనేదానిపై నిఘా ఉంచాలి అన్నారు. లెక్కింపు ప్రక్రియ సమయంలో అప్రమత్తంగా ఉండి వార్డు ల వారీగా అభ్యర్థులను లెక్కింపు కేంద్రం నుండి కొద్ది



దూరం కుర్చోబెట్టాలి, లెక్కింపు జరిగే వార్డుల అభ్యర్థులను సర్పంచ్ అభ్యర్థులను, అనుమతి కలిగిన ఏజెంట్లను మాత్రమే అనుమతించాలి, ఎన్నికల అధికారి సూచనలు పాటించాలి. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, ఇన్స్పెక్టర్ లు రాజశేఖర్, రామారావు, స్థానిక ఎస్ఐ, విధులు నిర్వహణకు వచ్చిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైజింగ్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌తో రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు

- మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, చింతకుంట్ల వెంకన్న



**తుంగతుర్తి, డిసెంబర్ 13 (జనం సాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైజింగ్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు వచ్చాయని తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైసింగ్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం పట్ల రాష్ట్ర గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు విస్తరించిందన్నారు దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వానికి 1000 కోట్ల నిధులు పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ప్రాముఖ్యత ఇస్తుందని అందులో భాగంగానే ఉస్మానియా యూనివర్సిటీకి ముఖ్యమంత్రి స్వయంగా వచ్చి 1000 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి ఉస్మానియా యూనివర్సిటీ పట్టించుకున్న దాఖలు లేవని అన్నారు,1965లో అప్పటి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ఉస్మానియా యూనివర్సిటీ పై కాలు మోపడం జరిగింది అని అన్నారు. నాటి నుండి నేటి వరకు ఉస్మానియా యూనివర్సిటీ సందర్శించినటువంటి మంత్రులుగాని ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి గానీ లేరన్నారు, ఉస్మానియాను సందర్శించి 108 సంవత్సరాల చరిత్ర కలిగిన యూనివర్సిటీ భవనాలు మరియు ఫ్యాకల్టీ నిర్మాణం కోసం 1000 కోట్ల రూపాయలు మంజూరు చేశారన్నారు, విద్యా ఇరిగేషన్ డెవలప్ చేయాలన్నటువంటి ఆలోచన తోటి అధికారంలోకి రాగానే ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం జరుగుతుందన్నారు . పేదవాడు యొక్క జీవన ప్రమాణాలు మెరుగుపడాలంటే విద్య తప్పనిసరిని అని అన్నారు, శాసనసభ్యులు గౌరవ శ్రీ మందుల సామిల్ విద్యా విషయంలో ఒక ప్రత్యేక శ్రద్ధ వహించి యంగ్ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పేరుతో 200 కోట్ల రూపాయలతొ ఈ నియోజకవర్గానికి తీసుకురావడం జరిగింది అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండు సంవత్సరాల కాలంలోనే సుమారుగా 1900 కోట్ల రూపాయలతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటం జరిగిందన్నారు. ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలు మేనిఫెస్టోలో పెట్టినవే కాకుండా పెట్టని కూడా అమలు చేస్తూ డైరెక్ట్ గా పేదలకువరకు చేరాలనే ఆలోచనతో రేషన్ కార్డులే గాని ఇందిరమ్మ ఇండ్లు.కరెంటు గానీ 500 రూపాయలకే గ్యాస్ కానీ రైతులకు రెండు లక్షల రుణమాఫీ, సన్న బియ్యం, మహిళలకు ఉచిత రవాణా తదితర సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్రంలో జరుగుతున్నాయన్నారు

## అభివృద్ధి చేయలేకపోతే రాజీనామా చేస్తా..




**గుండాల, డిసెంబర్ 13 (జనం సాక్షి) :** బీగుండాల మండల పరిధిలోని గుండాల గుండాల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ కి ఓటు వేసి గెలిపించాలని బిజెపి పార్టీ అభ్యర్థి సోలం సతీష్ కోరారు.గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇవాళ గుండాల లో ప్రచారం చేస్తూ తను చేసిన హామీలు రెండు సంవత్సరాలలో పూర్తి చేయకపోతే రాజీనామా చేస్తానని ప్రచారంలో ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నరేష్ , సుధాకర్,రామారావు,అశోక్,రవి తదితరులు పాల్గొన్నారు




# స్టాక్ మార్కెట్‌కు సెలవుల పండగ

**ముంబై:**వచ్చే క్యాలెండర్ సంవత్సరానికి (2026) సంబంధించి స్టాక్ మార్కెట్ సెలవుల జాబితాను ప్రధాన స్టాక్ ఎక్స్ఛేంజీలైన బీఎస్ఈ, ఎన్ఎస్ఈ విడుదల చేశాయి. వారాంతాల్లో కాకుండా సంవత్సరం మొత్తమ్మీద పండగలు, ఇతర ప్రధాన రోజుల కారణంగా 15 రోజుల పాటు సెలవులు రానున్నాయి. ఆయా రోజుల్లో ఈక్విటీ ట్రేడింగ్, డెరివేటివ్స్, సెక్యూరిటీస్ కార్యకలాపాలు నిలిచిపోనున్నాయి. కాబట్టి ఆయా తేదీల ప్రకారం పెట్టుబడి, ట్రేడింగ్ వ్యూహాలను సిద్ధం చేసుకోవాలని స్టాక్ ఎక్స్ఛేంజీలు సూచించాయి. ఆ వివరాలు ఇవీ..జనవరి 26న రిపబ్లిక్ డే సందర్భంగా ఆ రోజు స్టాక్ మార్కెట్ కార్యకలాపాలకు సెలవు. మళ్లీ మార్చి 3న హోలీ సందర్భంగా స్టాక్ ఎక్స్ఛేంజీలు పనిచేయవు. మార్చి 25న శ్రీరామ నవమి, మార్చి 31న మహావీర్ జయంతి సందర్భంగా మార్కెట్‌లు పనిచేయవు. అంటే మార్చి నెలలో మొత్తం మూడు రోజులు సెలవులు రానున్నాయి.ఏప్రిల్ 3న గుడ్‌ఫ్రైడే, 14న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి, మే 1న మహారాష్ట్ర డే, మే 28న బక్రీద్, జూన్ 26న మొహర్రం సందర్భంగా ఆయా రోజుల్లో స్టాక్ మార్కెట్‌లకు సెలవు. మళ్లీ సెప్టెంబర్ 14న వినాయక చవితి, అక్టోబర్ 2న మహాత్మాగాంధీ జయంతి, అక్టోబర్ 20న దసరా సందర్భంగా కార్యకలాపాలు ఉండవు. నవంబర్ 10న దీపావళి, 24న గురునానక్ జయంతి సందర్భంగా స్టాక్ మార్కెట్లకు సెలవు. మళ్లీ డిసెంబర్ 25న క్రిస్మస్ సందర్భంగా కార్యకలాపాలు నిలిచిపోనున్నాయి.అయితే, మహా శివరాత్రి (ఫిబ్రవరి 15), ఈద్-ఉల్-ఫితర్ (మార్చి 21), స్వాతంత్ర్య దినోత్సవం (ఆగస్టు 15), దీపావళి లక్ష్మీపూజ (నవంబర్ 8) శని, ఆదివారాల్లో వస్తున్నాయి. ఆయా రోజుల్లో స్టాక్ మార్కెట్‌లకు ఎలానూ సెలవు దినాలే. దీపావళి లక్ష్మీపూజ ఆదివారం కావడంతో అదే రోజు మూరత్ ట్రేడింగ్ నిర్వహించనున్నారు. ట్రేడింగ్ సమయాన్ని కొద్దిరోజుల ముందు వెల్లడించనున్నారు.




# ఊపందుకున్న 'భారత్‌లోనే తయారీ'



**ముంబై:**భారత్ 2047 నాటికి తయారీ దిగ్గజంగా మారాలంటే.. జీడీపీలో ఈ రంగం వాటా ప్రస్తుతమున్న 17 శాతం నుంచి 25 శాతానికి చేర్చాలని బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బీసీజీ), జెడ్47 సంయుక్త నివేదిక సూచించింది.కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకాలైన భారత్‌లో తయారీ, ఆత్మనిర్భర్‌భారత్, ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహక పథకం (పీఎల్ఐ)తో దేశీ సామర్థ్యాలు వేగంగా విస్తరిస్తున్నట్టు పేర్కొంది.ఎలక్ట్రానిక్స్, రక్షణ, ఆటోమో టివ్-ఎలక్ట్రిక్ వాహనాలు, ఇంధనం, ఫార్మాస్యూటికల్స్ రంగాల్లో 2047 నాటికి 25 ట్రిలియన్ డాలర్ల అవకాశాలున్నట్టు తెలిపింది. రానున్న కాలంలో తయారీ రంగంలో భారత్ వృద్ధికి ఈ రంగాలు కీలకంగా మారనున్నట్టు అభిప్రాయం వ్యక్తం చేసింది. వీటికి తోడు బలమైన జీడీపీ వృద్ధి, పారిశ్రామిక మద్దతు, స్పష్టమైన విధానాలు/పెట్టుబడు లతో తయారీ రంగాన్ని బలోపేతం చేసుకోవచ్చని పేర్కొంది. ఆవిష్కరణలను వేగవంతం చేయడం, పోటీతత్వాన్ని పెంచడం, టెక్నాలజీ అమలు ద్వారా సామర్థ్యాలను విస్తృతం చేయడం ద్వారా తయారీ రంగానికి బలమైన పునాదులు వేయాలని సూచించింది. 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా అవతరించాలన్న లక్ష్యం కోసం.. రక్షణ, ఈవీ, సెమీకండక్టర్లకు సంబంధించి ప్రాంతీయ తయారీ క్లస్టర్లకు ప్రాధాన్యం ఇవ్వాలని ఈ నివేదిక పేర్కొంది.
నోయిడా-చెన్నై-హోసూర్, ధొలెరా కారిడార్లు ఇప్పటికే ఫలితాలను చూపిస్తున్నట్టు తెలిపింది. ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ల తుది మార్కెట్ 2022లో 33 బిలియన్ డాలర్లుగా ఉంటే, 2030 నాటికి 117 డాలర్లకు పెరుగుతుందని అంచనా వేసింది. రక్షణ రంగానికి 2025-26లో కేటాయింపులు రూ.6.81 లక్షల కోట్లుగా ఉండగా, దేశీ తయారీని ప్రోత్సహించే లక్ష్యంతో వచ్చే దశాబ్దంలో కేటాయింపులు రెట్టింపు కానున్నట్టు పేర్కొంది.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 6.51 | ₹ 6.53 |

**బంగారం ధరలు** (10 గ్రాములు)
హైదరాబాద్

| ₹ 1,22,100 | ₹ 1,33,200 |
|---|---|
| (22 క్యారెట్లు) | (24 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹ 2,15,000

# డీజిల్ కార్లు కనుమరుగేనా..?

**ప్రస్తుతం భారతదేశంలో డీజిల్, పెట్రోల్, ఎలక్ట్రిక్, సీఎన్జీ కార్లు అందుబాటులో ఉన్నాయి. అయితే క్రమంగా దేశంలో డీజిల్ కార్ల ఉత్పత్తి, అమ్మకాలు తగ్గుతున్నాయి.ఒకప్పుడు అందుబాటులో ఉన్నన్ని డీజిల్ కార్లు ప్రస్తుతం అందుబాటులో లేదు. దీనికి గల కారణం ఏమిటి?, భవిష్యత్తులో డీజిల్ కార్లు కనుమరుగవుతాయా? అనే వివరాలను ఈ కథనంలో తెలుసుకుందాం.**

ఒకప్పుడు మార్కెట్లో ఆధిపత్యం చెలాయించిన డీజిల్ కార్లు.. నేడు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. కంపెనీలు సైతం ఈ కార్లను ఉత్పత్తి చేయడానికి ఆసక్తి చూపడం లేదు. అధిక కాలుష్యం కారణంగా.. కూడా ఢిల్లీ వంటి నగరాల్లో డీజిల్ కార్లను నిషేధిస్తున్నాయి. 2020 ఏప్రిల్ 1 నుంచి బీఎస్6 నిబంధనలు అమలులోకి వచ్చాయి. కంపెనీలు తయారు చేసే కార్లను తప్పకుండా ఈ నిబంధనలను అనుగుణంగా ఉండాలని, ఇంజిన్లను అప్డేట్ చేయాల్సిన అవసరం ఉందని సంబంధిత శాఖలు వెల్లడించాయి. పెట్రోల్ వాహనాలలో ఇంజిన్లను బీఎస్6 నిబంధనలను అనుగుణంగా అప్డేట్ చేయడం కొంత సులభమే. కానీ డీజిల్ ఇంజిన్లను కొత్త నిబంధనలకు తగ్గట్లుగా అప్డేట్ చేయడం కష్టం. దీనివల్ల ధరలు భారీగా పెరుగుతాయి. ధరలు పెరిగితే అమ్మకాలు క్రమంగా తగ్గుతాయి. డీజిల్ కార్ల వినియోగం వల్ల.. వాతావరణంలోకి వెలువడే కాలుష్య కారకాలు ఎక్కువగా ఉంటాయి. నిర్దిష్ట పరిమితి దాటిన తరువాత డీజిల్ కార్ల నుంచి వెలువడే పొగ అధికంగా ఉంటుంది. దీనివల్ల కాలుష్యం విపరీతంగా పెరుగుతుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని కొంతవరకు నిషేధించాయి.చాన్నాళ్లకు ముందు.. డీజిల్, పెట్రోల్ ధరలలో తేడా ఉండేది. లీటరు పెట్రోల్ రేటు 100 రూపాయలు ఉంటే, డీజిల్ ధర 80 రూపాయలు వరకు ఉండేది. కానీ ఇప్పుడు పెట్రోల్, డీజిల్




ధరలు దాదాపు సమానంగా ఉన్నాయి. ఇది మాత్రమే కాకుండా.. పెట్రోల్ కార్ల ధరల కంటే.. డీజిల్ కార్ల ధరలు కొంత ఎక్కువగా ఉంటుంది. దీనికి తోడు మెయింటెనెన్స్ ఖర్చులు కూడా అధికంగా ఉంటాయి. ఎప్పటికప్పుడు సర్వీస్ చేయించాల్సి ఉంటుంది. కార్లను కొనుగోలు చేసేవారిలో కూడా చాలామంది.. పెట్రోల్, ఈవీలను ఎంచుకుంటున్నారు. దీనివల్ల డీజిల్ కార్ల అమ్మకాలు తగ్గుతున్నాయి. అమ్మకాలు తగ్గుతున్న కారణంగా.. కంపెనీలు కూడా డీజిల్ కార్ల ఉత్పత్తిని నిలిపివేస్తున్నాయి.ప్రస్తుతం మారుతి సుజుకి కంపెనీ.. డీజిల్ కార్ల ఉత్పత్తిని నిలిపివేసింది. ప్రస్తుతం భారతదేశంలో మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటార్స్, హ్యుందాయ్, కియా మోటార్స్, టయోటా వంటి కంపెనీలతో పాటు లెక్సస్, మెర్సిడెస్ బెంజ్ కంపెనీలు మాత్రమే డీజిల్ కార్లను ఉత్పత్తి చేస్తున్నాయి. ఒకవేళా కంపెనీలు కూడా డీజిల్ కార్ల ఉత్పత్తిని నిలిపివేస్తే.. కొత్త డీజిల్ కార్లు అందుబాటులో ఉండవు. బహుశా ఈ స్థితి రాదనే కొందరు నిపుణులు అభిప్రాయ పడుతున్నప్పటికీ.. "సంఖ్య మాత్రం తగ్గుతుందనేది నిజం. పూర్తిగా డీజిల్ కార్లను కనుమరుగవుతాయనేది కేవలం అపోహ మాత్రమే".డీజిల్ కార్లను తగ్గడానికి మరోకారణం.. కొనుగోలుదారుల ఆలోచన కూడా.
ఎందుకంటే.. మారుతున్న కాలంతో పాటు వారు వినియోగించే కార్లలో కూడా కొత్తదనం కోరుకుంటున్నారు. చాలామంది యువత ఎలక్ట్రిక్ వైపు మొగ్గు చూపుతున్నారు.వాయుకాలుష్యం రోజురోజుకి పెరిగిపోతున్న సమయంలో ఢిల్లీ ప్రభుత్వం పదేళ్ల కంటే ఎక్కువ వయసున్న డీజిల్ కార్లను నిషేధించారు. ఈ జాబితాలో కేవలం ఢిల్లీ మాత్రమే కాకుండా.. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లో కూడా కొన్ని సందర్భాల్లో డీజిల్ కార్ల వినియోగాన్ని నిషేధించారు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే.. బీఎస్6 ఉద్గార ప్రమాణాలను అనుగుణంగా ఇంజిన్ అప్డేట్ పొందిన డీజిల్ కార్ల వినియోగంపై ఎలాంటి నిషేధం లేదు.

# అవినీతి చీకట్లో.. దేశాల ఆర్థిక పతనం

**అవినీతి అనేది కేవలం నైతిక సమస్య మాత్రమే కాదు.. ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీసే భయంకరమైన మహమ్మారిలాంటిది. ప్రపంచ బ్యాంకు లెక్కల ప్రకారం ప్రతీ సంవత్సరం 1 ట్రిలియన్ల (రూ.ఒక లక్ష కోట్లు) కంటే ఎక్కువ మొత్తాన్ని లంచాల రూపంలో చెల్లిస్తున్నారు. ఇక్కడ మరింత దిగ్భ్రాంతి కలిగించే విషయం ఏమిటంటే.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నుండి అవినీతి కారణంగా ఏటా 2.6 ట్రిలియన్ల(రూ.2,60,000 కోట్లు) కంటే అధిక మొత్తం పక్కదారి పడుతోంది. ఈ అపారమైన మొత్తం అభివృద్ధి చెందుతున్న దేశాల పురోగతిని అడ్డుకుంటూ, పేదరికాన్ని పెంచుతూ, ప్రజల నమ్మకాన్ని హరిస్తోంది. ఈ దారుణమైన ఆర్థిక నష్టం ప్రపంచ దేశాల ప్రగతికి అతిపెద్ద అడ్డంకిగా మారింది. నేడు( డిసెంబర్ 9) అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం..**


న్యూఢిల్లీ:
అవినీతి అనేది ప్రపంచవ్యాప్తంగా ఉన్నప్పటికీ, దాని తీవ్రత దేశాలను బట్టి మారుతూ వస్తోంది. ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ వారి 'కరప్షన్ పర్సెప్షన్స్ ఇండెక్స్' (సీపీఐ) ప్రకారం సోమాలియా, సిరియా, దక్షిణ సూడాన్ తదితర దేశాలు అత్యంత అవినీతిమయ దేశాల జాబితాలో తొలుత ఉన్నాయి.



ఇక్కడ పాలనా వ్యవస్థలు పారదర్శకత లేక పూర్తిగా కుప్పకూలిపోయాయి. ఇదే సమయంలో డెన్మార్క్, న్యూజిలాండ్, ఫిన్లాండ్ తదితర దేశాలు అత్యంత తక్కువ అవినీతి ఉన్న దేశాలుగా నిలిచాయి.. ఈ దేశాలలో పటిష్టమైన చట్టాలు, పారదర్శకమైన ప్రభుత్వాలు, బలమైన ప్రజాస్వామ్య సంస్థలు ఉండటం వల్ల అవినీతిని అరికట్టడం సాధ్యమవుతోంది. ఈ తేడానే ఆయా దేశాల ప్రజల జీవన ప్రమాణాలను, ఆర్థిక అభివృద్ధిని నిర్దేశిస్తుంది.అవినీతి కారణంగా అత్యంత నష్టపోయిన ఖండాలలో ఆఫ్రికా ఒకటి. ఈ ఖండం నుండి %వి%400 బిలియన్ల(రూ. 33,20,000 కోట్లు)కు పైగా మొత్తం అక్రమంగా దోపిడి అయి విదేశాలకు చేరింది. ముఖ్యంగా నైజీరియా ఒక్క దేశం నుండే దాదాపు 100 బిలియన్ల నిధులు లూటీ అయినట్లు అంచనా. ఆధునిక కాలంలోనే కాదు.. చరిత్రలో నిలిచిపోయిన అవినీతి దోపిడీలు కూడా ఉన్నాయి. జైర్ (ప్రస్తుత కాంగో) నియంత మొబూటు సేసే సెకో (1965-1997) తన పదవీకాలంలో దాదాపు %వి%5 బిలియన్ల(రూ. 500 కోట్లు) సంపదను దోచుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆశ్చర్యకరంగా ఆ మొత్తం అప్పటి దేశ బాహ్య రుణానికి సమానం. నైజీరియా నియంత సాని అబాచా, అతని అనుచరులు కూడా కోట్లాది నిధులను విదేశాలకు తరలించారు. ఈ చారిత్రక దోపిడీలు పేదరికాన్ని పదింతలు చేశాయి. అవినీతి అంటే కేవలం లంచం ఇవ్వడం లేదా తీసుకోవడం మాత్రమే కాదు.. ఇది అనేక రూపాల్లో సమాజంలో పాతుకుపోయింది. అపహరణ మోసం బంధుప్రీతి పక్షపాతం గ్రాఫ్ట్ వంటివి అవినీతిలోని ఇతర ప్రధాన రూపాలు. ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేయడం, పనులు చేసేందుకు అనర్హులకు అవకాశాలు ఇవ్వడం, వ్యక్తిగత లాభం కోసం అధికారిక పదవులను ఉపయోగించడం వంటివి కూడా అవినీతిలో భాగమే. ఇవి ప్రభుత్వ పాలనలో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని అడుగంటిపోయేలా చేస్తున్నాయి.

పేదరికంపై ప్రభావం

ప్రపంచ దేశాలలో అవినీతి -పేదరికం మధ్య బలమైన సంబంధం ఉంది. దేశంలో సంపద ఉన్నప్పటికీ, అవినీతి కారణంగా ఆ సంపద సాధారణ ప్రజలకు చేరదు. నైజీరియా దేశం విస్తారమైన చమురు సంపదను కలిగి ఉంది. కానీ తీవ్రమైన అవినీతి కారణంగా, దేశ జనాభాలో దాదాపు 70 శాతం మంది రోజుకు1(రూ.89.96) కన్నా తక్కువ ఆదాయంతో జీవనం సాగిస్తున్నారు. అవినీతిమయ పాలకులు ప్రజా సంపదను కొల్లగొట్టడం కారణంగా విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాల కోసం కేటాయించిన నిధులు దారి మళ్లి, పేదరికాన్ని, అసమానతలను మరింత తీవ్రతరం చేస్తున్నాయి.




# సివిల్స్ విజేతల్లో మహిళలదే హవా!

**న్యూఢిల్లీ:**రాశి కంటే వాసి ముఖ్యమని మన పెద్దలు అంటుంటారు. క్వాంటిటీ కన్నా క్వాలిటీ ఇంపార్టెంట్ అనేది దీని అర్థం. ఎంత పని చేశామనే దానికంటే ఎంత బాగా చేశావన్నదే ముఖ్యం.చదువు, ఉద్యోగాల్లో ఇది బాగా గుర్తుపెట్టుకోవాల్సిన అంశం. దేశంలో అత్యంత కఠినమైన పరీక్షల్లో ఒకటైన సివిల్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్స్ కంటే గ్రాడ్యుయేట్లే ఎక్కువగా విజయం సాధించారని అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి.గత ఐదు సంవత్సరాల డేటాను విశ్లేషిస్తే.. పీజీ చేసిన వారి కంటే డిగ్రీ పట్టభద్రులే ఎక్కువగా సివిల్స్ పరీక్షల్లో ఉత్తీర్ణులయినట్టు తేలింది. ప్రణాళిక ప్రకారం ప్రిపేరయితే బ్యాచిలర్ డిగ్రీతోనే సివిల్స్ సాధించొచ్చని దీని ద్వారా నిరూపితమవుతోంది. యూపీఎస్సీ సివిల్ పరీక్షల్లో (జఖూఅ ఊఇ) గత మూడేళ్లలో మహిళల ఉత్తీర్ణత రేటు కూడా గణనీయంగా పెరిగింది. సబ్జెక్టుల వారీగా చూసుకుంటే ఇంజనీరింగ్ అభ్యర్థులు ఎక్కువగా విజయం సాధించినట్టు ప్రభుత్వ డేటా వెల్లడించింది.లోక్‌సభలో ప్రభుత్వం వెల్లడించిన వివరాల ప్రకారం.. 2023లో సివిల్స్ పాసైన అభ్యర్థుల్లో 75% మందికి కేవలం బ్యాచిలర్ డిగ్రీ మాత్రమే ఉంది. మాస్టర్స్ డిగ్రీ లేదా అంతకంటే ఎక్కువ విద్యార్హతలు కలిగిన వారు 25% మంది ఎంపికయ్యారు. గత ఐదేళ్లుగా ఇదే ట్రెండ్ కొనసాగుతోందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. 2019 నుంచి 2023 వరకు మొత్తం 4,655 మంది అభ్యర్థులు సివిల్స్‌కు ఎంపికయ్యారు. వీరిలో 3,520 మంది గ్రాడ్యుయేట్లు (సుమారు 76%) ఉన్నారు. ఉన్నత విద్యార్హతలు లేకపోయినా.. పటిష్టమైన సన్నద్ధత, సరైన ప్రణాళిక ఉంటే సివిల్స్ పరీక్షలో విజయం సాధించవచ్చని దీన్నిబట్టి అర్థమవుతోంది.

గ్రాడ్యుయేట్ల హవా ఇలా..
2022: 1,020 మందిలో 765 మంది గ్రాడ్యుయేట్లు
2021: 748 మందిలో 585 మంది గ్రాడ్యుయేట్లు
2020: 833 మందిలో 650 మంది గ్రాడ్యుయేట్లు
2019: 922 మందిలో 672 మంది గ్రాడ్యుయేట్లు

అమ్మాయిలు పెరుగుతున్నారు

సివిల్స్‌లో మహిళల విజయం కూడా గణనీయంగా పెరుగుతూ వస్తోంది. గత మూడేళ్లలో మహిళా అభ్యర్థుల ఉత్తీర్ణత రేటు పెరిగింది. 2019లో 24 శాతం మంది మహిళలు ఉత్తీర్ణత సాధించగా, గత మూడేళ్లలో ఇది 35 శాతంగా ఉంది. 2019లో 922 మంది సివిల్స్ సాధించగా, వీరిలో 220 మంది మహిళలు ఉన్నారు. 2024లో 1009 మంది సివిల్స్ పాసయితే వీరిలో 350 వరకు మహిళలు ఉన్నారు. అంతేకాదు టాప్ 5 ర్యాంకర్లలో ముగ్గురు అమ్మాయిలు ఉండడం విశేషం. ఉత్తరప్రదేశ్‌కు చెందిన శక్తి దూబే (ర్యాష్టజీనిబితి ఆబీఎవం) ఫస్ట్ ర్యాంక్ సాధించిన సంగతి తెలిసిందే.

ఇంజనీరింగ్ టాప్

ఏ స్ట్రీమ్ విద్యార్థులు యూపీఎస్సీ సివిల్స్ పరీక్షల్లో ఎక్కువగా పాసవుతున్నారనే ప్రశ్న ఎక్కువగా అడుగుతుంటారు. ఇంజనీరింగ్ అభ్యర్థులు ఎక్కువగా విజయం సాధిస్తున్నారని ప్రభుత్వ గణాంకాలు స్పష్టంగా వెల్లడిస్తున్నాయి.

# రాష్ట్రపతి అంటే లెక్కే లేదా?

## కేరళ నిర్లక్ష్యంపై విమర్శలు

**జనంసాక్షి:**భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఇటీవలి కేరళలో పర్యటించారు. అక్టోబరులో పర్యటన సందర్భంగా శబరిమలలోని అయ్యప్ప ఆలయాన్ని దర్శించుకున్నారు. ఇరుముడితో వచ్చి అయ్యప్పకు ప్రత్యేక పూజలు చేశారు.రాష్ట్రపతి వెంట భద్రతాధికారులు, సిబ్బంది సైతం ఉన్నారు. అయితే, రాష్ట్రపతి ముర్ము ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ల్యాండ్ అవుతుండగా.. హెలిప్యాడ్ కుంగిపోయింది. దీంతో ఆమె రోడ్డు మార్గంలో పంబకు వచ్చి.. అక్కడి నుంచి శబరిమల అయ్యప్ప సన్నిధానానికి చేరుకున్నారు. కాగా, తాజాగా హెలిప్యాడ్ కుంగిపోవడానికి గల కారణాలు ఆర్టీఐ దరఖాస్తుతో బయటకు వచ్చాయి. ఇంతకీ ఏం జరిగిందంటే..అయితే, సామాజిక కార్యకర్త రషీద్ అనప్పర దాఖలు చేసిన సమాచార హక్కు (ఆర్టీఐ) దరఖాస్తు మేరకు రాష్ట్రపతి పర్యటనకు సంబంధించిన వివరాలను కలెక్టరేట్, పతనంతిట్ట పబ్లిక్ వర్క్స్ భవన విభాగం సమాధానాలను వెల్లడించింది. ఈ క్రమంలో.. శబరిమల సందర్శనకు వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కోసం మూడు హెలిప్యాడ్‌లను సిద్ధం చేశారు. మొదట రాష్ట్రపతిని నిలక్కల్‌లో దించాలని నిర్ణయించారు. కానీ.. భారీ వర్షం, పొగమంచు కారణంగా చివరి నిమిషంలో ల్యాండింగ్‌ను ప్రమదానికి మార్చారు.అయితే, రాత్రికి రాత్రే అక్టోబర్ 22వ తేదీన హెలిప్యాడ్లను సిద్ధం చేశారు.

# భారత్‌తో ట్రంప్ దాగుడు మూతలు..?

- భారత్‌పై ఆంక్షలే లక్ష్యంగా అడుగులు
- మెక్సికో సుంకాల వెనుకా అమెరికా అధ్యక్షుడి హస్తం?

**వాషింగ్టన్:**ఆపరేషన్ సింధూర్ తర్వాత పరిణామాలను చూస్తే.. భారత్‌తో అమెరికా దూరం పెరిగిపోయిందనేది కాదనలేని వాస్తవం. ఇందుకు కారణం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైఖరే కారణం.ఏ విషయాన్ని తెగేసి చెప్పకుండా భారత్-పాక్‌ల యుద్ధాన్ని ఆపానని పదే పదే చెప్పుకున్న ట్రంప్.. మద్దతు విషయానికొచ్చేసరికి పాక్‌కే ప్రయారిటీ ఇచ్చారు. ఆ దేశ ఆర్మీ ఛీఫ్ మునీర్, పాక్ ప్రధాని షెహబాజ్‌లను అమెరికాకు ఆహ్వానించడమే కాకుండా వారితో రాసుకుపూసుకుని తిరిగారు. ఇక్కడ ట్రంప్ ద్వంద్వ వైఖరి బయటపడింది.అదే సమయంలో భారత్ దిగుమతులపై 50 శాతం సుంకాలు విధించి అక్కసు తీర్చుకున్నారు. దీనిపై అమెరికాలో ఉన్న నిపణులు సైతం ట్రంప్‌ను హెచ్చరించారు కూడా. భారత్‌పై



అత్యధిక సుంకాలు విధిస్తే ఆ దేశంలో ఎన్నో దశాబ్దాల నుంచి సాగు తున్న మిత్రత్వం చెడిపోతుందని కూడా వివరిం చారు. దానివల్ల అమెరికాక ఒరిగేదేమీ లేకపోయినా మనమే దెబ్బతిం టామని కూడా చెప్పారు. కేవలం భారత్‌కు ఏదో రకం గా నష్టం చేకూర్చాలని ఒక్క ఒక్క తలంపుతో 50శాతం సుంకాలను విధించారు ట్రంప్.ఇదిలా ఉంచితే, రష్యా చమురును భారత్ కొనుగోలు చేయడంపై ఆంక్షలు విధించారు. రష్యా చమురును కొనడం ఆపాలనే భారత్‌ను చాలాసార్లే హెచ్చరించారు. అయితే దాన్న భారత్ పూర్తి సీరియస్‌గా తీసుకోగా పోగా రష్యా నుంచి చమురు కొనడాన్ని మాత్రం ఆపలేదు. ఇటీవల రష్యా అధ్యక్షుడు పుతిన్.. భారత్‌కు వచ్చిన నేపథ్యంలో కూడా చమురు సరఫరాపై ఒక్క ముక్కలో తేల్చి పారేశారు. తాము భారత్‌కు సరఫరా చేస్తామని కచ్చితంగా చెప్పేశారు. మరొకవైపు చైనాతో భారత్ సంబంధాలు కూడా మెరుగుపడ్డాయి. ఇలా వరుస పరిణామాలు ట్రంప్‌కు అసహనం తెప్పిస్తున్నాయి. దేశ ప్రయోజనాల దృష్ట్యా వేరే దేశాలకు భారత్ దగ్గరవ?వడాన్ని ట్రంప్ సహించలేకపోతున్నారు.గత రెండు రోజుల క్రితం భారత దిగుమతులపై మెక్సికో 50 శాతం సుంకాన్ని విధించింది. దీనికి ఏవో కారణాలు చెప్పుకొచ్చింది. తమ దేశంతో పూర్తిస్థాయి వాణిజ్య సంబంధాలు లేని దేశాలపై 50 శాతం సుంకాలు విధిస్తున్నామంటూ స్పష్టం చేసింది. ఈ జాబితాలో భారత్‌తో పాటు చైనా కూడా చేరింది. అయితే వీటి వెనుక ఉన్నది ట్రంప్ అని పలు ఆరోఫల ణలు వచ్చాయి.. వస్తున్నాయి. అంతర్జాతీయ ఆర్థిక నిపుణులు ఇప్పటికే మెక్సికో సుంకాలపై స్పందించారు. ఇది ట్రంప్ చర్య కావొచ్చనే అనుమానం వ్యక్తం చేశా రు. దీన్ని పూర్తిగా కాదనలేం. అమెరికాకు అత్యంత మిత్ర దేశాల్లో మెక్సికో ఒకటి. మెక్సికోను పదే పదే పొగడ్తలతో ముంచెత్తం కూడా ఇందుకు బలం చేకూరు స్తుంది.ఇరుదేశాల మధ్య బలమైన వాణిజ్య ఒప్పందా లున్నాయి. గతంలో పలు సందర్భాల్లో మెక్సికో అధ్యక్ష రాలు క్లాడియా షీన్‌బామ్‌ను అత్యంత సాహసిగా, గొప్ప నాయకురాలిగా అభివర్ణించారు ట్రంప్. ఇక మెక్సికోకు కూడా అమెరికాపై అంతే ప్రేమ ఉంది. ఈ కారణంగానే ట్రంప్ దాగుడు మూతలకు తెరలేపి భారత్‌కు ఏదో రకంగా నష్టం చేకూర్చాలని చూశారనేది నిపుణుల అంచనా.భారత్, చైనాలపై అమెరికా భారీగా సుంకాలు విధించిన నేపథ్యంలో ఇరు దేశాలు మెక్సికోకు దిగుమతి చేసే వస్తువులను నేరుగా అమెరికాకు పంపకుండా మెక్సికో ద్వారా మళ్లించి ఆ తర్వాత అమెరికాకు పంపే అవకాశం ఉంది. దీన్ని ట్రేడ్ డైవర్షన్ అంటారు.




జిల్లాలో చాలాచోట్ల సర్పంచ్ ఎన్నికలు ఏకగ్రీవాలతో జరుగుతుంటే,పలు చోట్ల రసవత్తరంగా ప్రచార హోరుతో ముందుకు సాగుతున్నాయి.జిల్లాలోని అతిపెద్ద గ్రామపంచాయతీలో 16 వార్డులతో 9 వేల పై చిలుకు ఓటర్లు తమ ఓటు హక్కును మోర్తాడ్ గ్రామంలో వినియోగించుకోనున్నారు. స్థానిక ఎన్నికల్లో గ్రామానికి బీసీ రిజర్వేషన్ ఖరారు కావడంతో నలుగురు అభ్యర్థులు నువ్వా నేనా అనేంతలా తలపడుతూ సర్పంచ్ ఎన్నికలను రసవత్తరంగా మార్చారు.సర్పంచ్ అభ్యర్థులైన భోగ ఆనంద్, గిర్మాజీ గోపి,ఎండి అజీజ్,గట్ల సురేష్ నలుగురు అభ్యర్థులు ప్రచార హోరుతో ముందుకు సాగుతున్నారు.గ్రామంలో వార్డులలోని ప్రతి ఇంటిని,కుల సంఘాలను,యువతను ఆకర్షిస్తూ వారి ముమ్మర ప్రచారం ఊపదుకుంది.

## మజారే.. మోర్తాడ్



# సర్పంచ్ ఎలక్షన్స్

## ఆ.. నలుగురి ప్రచార హోరు

- రసవత్తరంగా స్థానిక ఎన్నికలు
- ఎవరు గెలిచినా స్వల్ప మెజారిటీతోనే..

**ఆర్మూర్/మోర్తాడ్,డిసెంబర్ 12 (జనంసాక్షి):** సర్పంచ్ అభ్యర్థిగా గిర్మాజీ మధుసూదన్ అలియాస్ గిర్మాజీ గోపి ఫుట్బాల్ గుర్తు ఎన్నికల కేటాయింపులో వచ్చింది.జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పదవిలో ఉండి,అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మద్దతుతో విస్తృత ప్రచారం చేస్తున్నారు.బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సునీల్ రెడ్డి, స్టేట్ కోపరేటివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అండదండలతో ముందుకు సాగుతున్నారు. గత రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇల్లు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా ముఖ్యపాత్రను పోషించారు. గతంలో ఎంపీటీసీగా పోటీ చేసి ఓడిపోయిన సానుభూతి గ్రామ ప్రజల్లో ఎక్కువగానే ఉంది.అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉండడంతో గ్రామ పంచాయతీకి వచ్చే నిధులతో పాటు,గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు మరిన్ని నిధులు వచ్చేందుకు అవకాశం ఉంటుందని చెబుతూ ప్రచారాన్ని సాగిస్తున్నారు.రెండో సర్పంచ్ అభ్యర్థిగా భోగ ఆనంద్ కు కత్తెర గుర్తు కేటాయింపులో వచ్చింది.గత ఐదేళ్లు అధికార పార్టీ ఉండడం,ప్రస్తుత ఎమ్మెల్యే,మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి నాయకత్వంలో భోగ ఆనంద్ సతీమణి అభివృద్ధిని చూపించి ప్రజల మన్ననలు పొందారు.ఇందులో ముఖ్యంగా ప్రధాన రోడ్డు వెంబడి డివైడర్లు,సిసి రోడ్లు, డ్రైనేజీలు, డంపింగ్ యార్డ్,పలు పథకాల లబ్ధి,అభివృద్ధిలో భాగస్వాములైనారు. బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న నేపథ్యంలో పార్టీ నాయకుల, కార్యకర్తల పూర్తి మద్దతుతో ప్రచారం వేడెక్కింది.

మూడో సర్పంచ్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఎండి అజీజ్ ఉంగరం గుర్తుతో పోటీలో కొనసాగుతున్నారు.గతంలో సర్పంచ్ గా కాంగ్రెస్ హయాంలో పోటీ చేసి గెలుపొందారు.ఏలాంటి భేదాభిప్రాయాలు లేకుండా గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లారు.మైనారిటీ వర్గం నుండి బరిలో ఉన్న సీనియర్ నాయకుడు తన రాజకీయ చతురతను, గత నాయకులతో ఉన్న సఖ్యతతో తన బలాన్ని కూడగట్టుకుంటున్నారు.ఎలాంటి సమస్యనైనా పరిష్కరిస్తానని ఓటర్లకు గాలం వేస్తూ,సర్పంచ్ బరిలో ఉన్న ప్రత్యర్థులకు గట్టి పోటీని ఇస్తూ ముందుకు సాగుతున్నారు.నాలుగో సర్పంచ్ అభ్యర్థిగా సీనియర్ జర్నలిస్టుగా విధులు నిర్వహిస్తూనే, వ్యాపారంగంలో సాగుతున్న గట్ల సురేష్ బ్యాట్ గుర్తు కేటాయింపుతో పోటీలో ఉన్నారు.గతంలో కొందరు ఇచ్చిన హామీలు మరిచారని గ్రామంలో ఉచిత అంబులెన్స్ సేవలను ఇటీవలే తీసుకువచ్చారు.మోర్తాడ్ గ్రామ ప్రజలు ఉచితంగా అంబులెన్స్ సేవలను వినియోగించు కోవాలని సోషల్ మీడియాలో ఓ పెద్ద ప్రచారమే సాగింది.ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఉండి బిజెపి పార్టీ మద్దతు కోరుతూ బిజెపి పార్టీ కండువా కప్పుకొని బిజెపిలో చేరారు.బిజెపి పార్టీ మద్దతుతో ముందుకు సాగుతున్న తరుణంలో బిజెపి నాయకుల,కార్యకర్తల ఓటు బ్యాంకు తగ్గదని అందరూ భావిస్తున్నారు.గతంలో గ్రామంలో జరిగిన సమకాలిన అంశాలను ప్రచారంలో ప్రజల్లోకి తీసుకెళ్తే ఓటు బ్యాంకులో మరింత బలపడే అవకాశం ఉంటుందని ప్రజలనుకుంటున్నారు. ఐతే గ్రామంలో గంజాయి నిర్మూలన,పెన్షన్లు,ప్రభుత్వ ఆసుపత్రిలో సదుపాయాలు పెంచి సిబ్బంది కొరతను తగ్గించాలని పలుమార్లు యువత ఇవే అంశాలను

చర్చకు తీసుకువచ్చారు.గ్రామ సర్పంచ్ అభ్యర్థులను నిశితంగా పరిశీలిస్తున్న యువత అభ్యర్థి గెలుపులో కీలకంగా మారనున్నట్లు సమాచారం.గ్రామం నుండి నలుగురు సర్పంచ్ అభ్యర్థులు బరిలో ఉండడంతో ఓట్లు చీలిపోతాయేమో అని అభ్యర్థుల్లో ఒక్కింతా భయం మొదలైంది.అత్యధిక ఓటు బ్యాంకు ఎవరికి దక్కుతుందోనని గ్రామంలో చర్చంశనీయమైంది.

గ్రామంలో ఎవరు గెలిచినా స్వల్ప మెజారిటీతోనే గెలుపు ఉంటుందని ప్రజలు అంచనా వేస్తున్నారు.ప్రధానంగా సర్పంచ్ పోటీలో ఉన్న అభ్యర్థులు పార్టీల బలాబలాలతో గెలుస్తారా.. గతంలో చేసిన అభివృద్ధితో విజయం వరిస్తుందా.. రాజకీయ చతురత పనిచేస్తుందా.. సానుభూతితో గెలుపు ఖాయం అవుతుందా అనే ప్రశ్నకు సమాధానం కొన్ని రోజులు వేచి చూడాల్సిందే..

## బీజేపీ నుండి ఎన్నికైన తొలిదశ సర్పంచులను, ఉప సర్పంచులను ఘనంగా సన్మానించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



**కరీంనగర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 13(జనంసాక్షి):** కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నుండి గెలిచిన సర్పంచ్ లు అసూయ పడేలా బీజేపీ సర్పంచులున్న గ్రామాలను అభివృద్ధి చేస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఆయా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిని, ఖర్చు చేస్తున్న నిధులను చూసి కాంగ్రెస్, బీఆర్ఎస్ లో ఎందుకు ఉన్నామా? అని ఆయా పార్టీల సర్పంచులు నామోషి అయ్యేలా చేస్తానని చెప్పారు. గ్రామ పంచాయతీ తొలి దశ ఎన్నికల్లో గెలిచిన బీజేపీ బలపర్చిన సర్పంచ్, ఉప సర్పంచ్ లతో కేంద్ర మంత్రి బండి సంజయ్ శనివారం రోజు కరీంనగర్ లోని రాజశ్రీ గార్డెన్ లో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులను బండి సంజయ్ ఘనంగా శాలువా కప్పి సన్మానించారు. బీజేపీ రాష్ట్రంలో అధికారంలోకి లేనప్పటికీ కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు గట్టి పోటీనిచ్చి గెలిచిన బీజేపీ సర్పంచులను ఈ సందర్భంగా బండి సంజయ్ "హీరో"లుగా అభివర్ణించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ... "రాబోయే రోజుల్లో సర్పంచులపై తీవ్ర మైన ఒత్తిళ్లు వచ్చే అవకాశముంది. ఎందుకంటే గ్రామాల్లో అభివృద్ధి పనులన్నీ కుంటుపడ్డాయి. తట్టెడు మట్టి ఎత్తి పోయడానికి కూడా పైసల్లేవు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నయాపైసా ఇచ్చే పరిస్థితి లేదు." అని చెప్పారు. అయినా బీజేపీ నుండి గెలిచిన సర్పంచ్ లు ఎవరూ బాధపడొద్దని, వారికి అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఎంపీ లాడ్స్, సీఎస్సార్ ఫండ్స్ తోపాటు కేంద్రం నుండి వచ్చే నిధులను ఆయా గ్రామాల అభివృద్ధికి వెచ్చిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నుండి గెలిచిన సర్పంచ్‌లు, ఉప సర్పంచులకు బీజేపీలోకి వస్తే ఆయా గ్రామాలను కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు సహకరిస్తానని చెప్పారు. అయితే ఈనెటల 18లోపు మాత్రమే ఆయా పార్టీల సర్పంచులు బీజేపీలో చేరడానికి డెడ్ లైన్ విధిస్తున్నట్లు చెప్పారు. ఆ తరువాత వస్తానని చెప్పినా ఎవరినీ బీజ్జేపీలో చేర్చుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, అది తీవ్రస్థాయికి చేరకముందే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోందన్నారు. అతి త్వరలోనే ఆయా ఎన్నికలు కూడా జరిగే అవకాశముందన్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ కార్యకర్తలతోపాటు కొత్తగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులంతా ఆయా గ్రామాల్లో బీజేపీ గెలుపు కోసం ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. దీంతోపాటు రెండో, మూడో దశ పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక సర్పంచ్ స్థానాలు గెలుచుకోవడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల బీజేపీ అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, రెడ్డబోయిని గోపి, బీజేపీ నాయకులు చెన్నమనేని వికాస్ రావు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల్లో అప్రమత్తంగా వ్యవహరించాలి

- సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలి
- నిబంధనల ఉల్లంఘనపై కఠిన చర్యలు, నిర్లక్ష్యానికి చోటులేదు
- ప్రశాంతంగా ఓటు వేయించండి : డీసీపీ రామ్‌రెడ్డి

**పెద్దపల్లి, డిసెంబర్ 13 (జనంసాక్షి):** ధర్మారం, అంతర్గం మండలాల్లో జరగనున్న రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలీసు సిబ్బంది సమయసూర్తితో అప్రమత్తంగా వ్యవహరించాలని పెద్దపల్లి డీసీపీ బి.రామ్‌రెడ్డి సూచించారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో, నిస్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే అందరూ ఎన్నికల కమిషన్‌కు లోబడి పని చేయాలని సూచించారు. ఎలక్షన్ రోజు, తర్వాత కౌంటింగ్ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని, పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన కలిగి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ రోజు పాటించాల్సిన నియమాలను వివరించారు. సమస్యలు సృష్టించేవారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎవరినీ రానివ్వకుండా, 100 మీటర్ల లోపల సెల్‌ఫోన్లు, ఇంక్ బాటిల్స్, ఇతర వస్తువులు తీసుకురాకుండా తనిఖీ చేయాలని అన్నారు. సమస్య వస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. మొబైల్ రూట్‌లలో సంఘటనలు జరిగితే క్షణాల్లో టీమ్‌లు చేరుకుని పరిష్కరించాలని తెలిపారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు అంతర్గం మండలంలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల భద్రత, పోలింగ్ ప్రక్రియ, కౌంటింగ్, ఫలితాల వెల్లడి వరకు విధి నిర్వహణ సమష్టి బాధ్యత అని, సిబ్బంది పూర్తి సహకారం అందించాలని సూచించారు. నిర్లక్ష్యం వహించినా, నిబంధనలు ఉల్లంఘించినా శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇబ్బందులు ఎదురైతే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని, వ్యక్తిగత నిర్ణయాలు తీసుకోవద్దని స్పష్టం చేశారు. ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా పాటిస్తూ, అలసత్వం లేకుండా క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. చేయవలసిన, చేయకూడని విధుల గురించి వివరించారు. ఈ సమావేశాల్లో పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, సీఐలు ప్రవీణ్ కుమార్, ప్రసాదరావు, ఇంద్రసేనారెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## రెండోవ విడత పంచాయితీ ఎన్నికలకు భారీ బందోబస్తు

- శాంతియుత ఎన్నికల నిర్వహణే లక్ష్యం..
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**గోదావరిఖని, జనంసాక్షి:** రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ లలో రెండో విడుత గ్రామపంచాయతీ ఎన్నికలు ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహించడం జరిగిందని ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా హెచ్చరించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ పరిధిలో రెండోవ విడుత పాలకుర్తి, అంతర్గం, జూలపల్లి , ధర్మారం 04 మండలాలలో 73... గ్రామపంచాయతీలు 97.. పోలింగ్ కేంద్రాలలో, .684.. పోలింగ్ లొకేషన్స్, లిమంచిర్యాల జోన్ పరిధిలోలి.. బెల్లంపల్లి, కన్నెపల్లి, భీమిని, తాండూర్, నేన్నెల, కాసిపేట్, వేమనపల్లి 7 మండలాలలో 114. గ్రామ పంచాయతీలు,112.. పోలింగ్ కేంద్రాలలో, 724 పోలింగ్ లొకేషన్స్. మొత్తం రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో 1680. మొత్తం పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు-1161, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు..519 కలవు.

**రెండో విడుత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు**

డీసీపీ - 02 , ఏసీపీ - 07, సీఐలు - 30, ఎస్ఐలు - 95, ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుళ్లు- 270, కానిస్టేబుళ్లు - 520, హోం గార్డులు - 240, ఆర్మడ్ సిబ్బంది -190, క్యూఆర్ టీమ్స్ - 32, రూట్ మొబైల్ పార్టీలు - 62, మిగతా సిబ్బంది, సుమారు 200, మొత్తంగా సుమారు 1700 మంది పోలీస్ మరియు భద్రతా సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.

కమిషనరేట్ పరిధిలో రెండో విడుత గ్రామ పంచాయతీ ఎన్నికలకు అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేశాం. ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నాం. అనుమానిత వ్యక్తులను బైండోవర్ చేశాం. చెక్ పోస్టులను ఏర్పాటు చేసి భద్రత కట్టుదిట్టం చేశాం. ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడితే, స్థానిక పోలీస్, డయల్ 100కు సమాచారం ఇవ్వాలి. ప్రజలు ప్రశాంత వాతావర ణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలి అని సీపీ తెలిపారు. పోలీస్ సిబ్బందితో రూట్ మొబైల్స్, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేసి ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కమీషనరేట్ లో ప్రశాంత వాతావరణం లో ఎన్నికలు నిర్వహించుటకు క్రిటికల్ పోలింగ్ గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించి ఎన్నికలపై ప్రజల్లో భరోసా కల్పించడం జరిగిందని సీపీ అన్నారు.

### మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

## బలుపు మాటలు మానుకోవాలి

- సమరస్యంతో పనిచేసి ప్రజల మన్ననలు పోందాలి
- రాబోయే ఎన్నికల్లో పైలెట్‌కు స్థానచలనం తప్పదు
- దౌర్జన్యాలకు పాల్పడుతున్నది బిఆర్ఎస్ నేతలు




**తాండూరు డిసెంబర్ 13(జనంసాక్షి) :** మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి బలుపు మాటలు మానుకోవా లని కాంగ్రెస్ పార్టీనేతలు మండిపడ్డారు.శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్పాటుచేసి సమావేశంలో డిసిసి అద్యక్షులు దారాసింగ్ మాట్లాడుతూ దేశాలు తిరిగే పైలెట్ కు తాండూరు నియోజకవర్గంపై ఎలా అవగాహన ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీకిగ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పైలెట్ మాటలకు పోంతన లేదన్నారు.దౌర్జన్యాలకు పాల్పడుతున్నది పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీకి మోసం చేయలేదా అని ప్రశ్నించారు.16కోట్ల అబివృద్ది పనులు ఎక్కడున్నాయో చూపాలన్నారు. కార్యకర్తలను మోసంచేసింది మీరే అన్నారు. మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ముందుగా సంస్కృతి ఆలవర్చుకోవాలన్నారు. 10ఎల్ల బిఆర్ఎస్ పాలనలో అంతా అగమాగం అయిందన్నారు.ఇప్పుడిప్పుడే తాండూరు ప్రజలు ప్రశాంతంగా ఉన్నారు. లేని పోని రెచ్చగొట్టే మాటలు మానుకోవాలన్నారు.

ప్రజాపాలనలో ప్రజలంతా ప్రశాంతంగా ఉన్నారు. సంక్షేమ పథకాలతో ప్రజలు సుఖశాంతులతో ఉన్నారు.తాండూరు అబివృద్ది పరచి ప్రజల పెప్పుపోందు తున్నామన్నారు.జుంటిపల్లి ప్రజేక్ట్ పూర్తి చేస్తామన్నారు. శ్రీరాముల ప్రాజెక్టు పనులు కోథసాగుతున్నాయి. అబివృద్దిలో వెనుకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు.రాబోయే ఎన్నికల్లో కేవలం ఒక్క సీటుగేలు చూద్దామని అన్నారు. జెడ్పి స్థానాలు గెలిస్తే రాజకీయ సన్యాసం తీసుకుటామని సవాల్ విసిరారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తప్పుడు మాటలు మానుకోవాలన్నారు.పైలెట్ సోంత ఊరిలో నే పరాజయం పాలయ్యారు. సొంత ఊరీలో చూసుకోవాలి తాండూరులో మాటలు అలోచించి మాట్లాడాలన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు కరువైయ్యారని ఎద్దేవచేశారు. కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పోయే వ్యక్తి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పైనే ఆరోపనలు చేయడం తగదన్నారు. పైలెట్ రోహిత్ రెడ్డి బలుపు మాటలు మానుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ డీపీసీ సభ్యులు పట్లోళ్ల నర్సింలు, మండల పార్టీ అధ్యక్షులు నాగప్ప, నాయకులు అప్పూ నయూం, లొంక నర్సింలు మార్కెట్ కమిటి డైరెక్టర్ జర్నప్ప. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుపాకుల ఆనిల్ తదితరులు ఉన్నారు.

### మాదాపూర్ చందా నాయక్ తండా ప్రభుత్వ పాఠశాలలో

# కలుషిత ఆహారం



- తీవ్ర అస్వస్థతకు గురైన 46 మంది విద్యార్థులు... తల్లిదండ్రులకు సైతం సమాచారం ఇవ్వని వైనం!
- సిబ్బంది నిర్వాహమే కారణముంటున్న భాజాపా నేత రామకృష్ణ యాదవ్

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 13 (జనంసాక్షి) :** ఓవైపు ప్రభుత్వం, మరోవైపు అధికారుల నిర్లక్ష్యం బడుగు, బలహీన వర్గాల పిల్లల పాలిట శాపంగా మారుతుందని భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్ ఆరోపించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్ పరిధి చందా నాయక్ తండాలో శుక్రవారం మధ్యాహ్నం కలుషిత ఆహారం తీసుకోవడం ద్వారా అనేక మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురైన విషయాన్ని గుట్టుగా దాచిపెట్టి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడడం ఎంతవరకు సమంజసం అని శనివారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో భాగంగా ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటన జరిగి రెండు రోజులు దాటినా సమాచారం బయటకు పొక్కకుండా తెగింపు ధోరణికి పాల్పడుతున్న అధికారుల వ్యవహార శైలి, చందా నాయక్ తండ ప్రభుత్వ పాఠశాల యాజమాన్యం ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని రాధాకృష్ణ యాదవ్ మండిపడ్డారు. ఒకరు కాదు, ఇద్దరు కాదు... 64 మంది విద్యార్థినీ విద్యార్థులు కలుషిత ఆహారం బారిన పడడం, ఇందులో 46 మంది ఏకంగా రక్తం కట్టడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతుందన్నారు. ఈ మధ్యకాలంలో రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి ఘటనలు తరచుగా చోటు చేసుకుంటున్న దున్నపోతు మీద వానను తలపిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఈ ఘటనల విషయంలో కనీస మానవీయకోణంలో స్పందించడం లేదని, అధికార యంత్రాంగం బాధ్యతారాహిత్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుందని రాధాకృష్ణ యాదవ్ దుయ్యబట్టారు. మధ్యాహ్న భోజనం చేసిన కొద్దిసేపటికి పిల్లలు కడుపునొప్పి, వాంతులు చేసుకుంటూ భయంతో హాహాకారాలు చేస్తుంటే అటు అధికారులకు చెప్పకుండా ఇటు కనీసం తల్లిదండ్రులకు సమాచారం



ఇవ్వకుండా భోజన సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించి ఎవరికీ చెప్పకుండా ఆస్పత్రికి తరలించి చికిత్స అందించే ప్రయత్నం చేయడం ఎంతవరకు సమంజసం అని రాధాకృష్ణ యాదవ్ దుమ్మెత్తి పోశారు. ఇందులో భాగంగానే శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ రవికుమార్ యాదవ్ నేతృత్వంలో పాఠశాల పరిసరాలను, అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించడం జరిగిందని, ఇందులో ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని, ప్రభుత్వ పెద్దలు అధికారులు బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని వారు స్పష్టం చేశారు. శేరిలింగంపల్లిలో ముమ్మందు ఇలాంటి ఘటనలు జరిగితే సహించేది లేదని తప్పకుండా నియోజకవర్గ ప్రజలకు విద్యార్థులకు అందుబాటులో ఉంటూ తమ వంతు సహకారాన్ని అందజేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీను నాయక్, సుమన్ నాయక్, రాము యాదవ్, మల్లేష్, శివ, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి విద్యానికేతన్ విద్యార్థుల ఫ్యాక్టరీ సందర్శన

### ముడి సరుకుల నుంచి ఉత్పతి, సేఫ్టీ నియమాలపై అవగాహన

**పెద్దపల్లి, డిసెంబర్ 13 (జనంసాక్షి):** పెద్దపల్లి గాయత్రి విద్యానికేతన్ పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థులు బసంత్‌నగర్‌లోని అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీని సందర్శించారు. సిమెంట్ తయారీ ప్రక్రియను మొదటి దశ నుంచి చివరి దశ వరకు ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఉపయోగించే ముడి సరుకులు, వాటిని ఎక్కడి నుంచి తెచ్చుకుంటారు, దశలవారీగా జరిగే ప్రాసెస్‌ను ప్రాక్టికల్‌గా పరిశీలించారు. ఫ్యాక్టరీ ఉద్యోగులు ప్రతి దశను శ్రద్ధగా, అర్థమయ్యేలా వివరించారు. ఉత్పత్తి ప్రక్రియలకు సంబంధించిన నమూనాలను పరిచయం చేశారు. సందర్శన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సేఫ్టీ నియమాలను స్పష్టంగా తెలియజేసి, సేఫ్టీ కిట్‌ను తప్పనిసరిగా ధరింపజేశారు. విద్యార్థులు ఉత్సాహంతో ప్రశ్నలు అడిగారు. సిమెంట్ తయారీ విధానం, ముడి సరుకులపై మంచి అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ప్రియాంక మేడం, సైన్స్ టీచర్ సదయ్య సార్, పీటీ మేడం మంజుల విద్యార్థులతో పాటు ఉన్నారు. ఇలాంటి విలువైన కార్యక్రమానికి అవకాశం కల్పించిన కరస్పాండెంట్ అల్లంకి శ్రీనివాస్ సార్‌కు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విద్యా సందర్శనలు ఏర్పాటు చేయాలని కోరారు. అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.

**ది డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్, మెదక్.**
MEDAK DCC BANK
హెడ్ ఆఫీస్ : 3-4-8, జిల్లా పరిషత్ ప్రక్కన, మెయిన్ రోడ్, సంగారెడ్డి, సంగారెడ్డి జిల్లా. తెలంగాణ - 502001, ఫోన్ : 08455-276417, ఫ్యాక్స్ : 08455-271007, టోల్ ఫ్రీ : 1800-425-6160
ఇ మెయిల్ : ceo_mdk@mdkdccb.org, url: https://medakdccb

**బంగారు ఆభరణాల వేలం ప్రకటన - డి.సి.సి. బ్యాంక్ - పటాన్‌చెరు బ్రాంచ్**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, డి.సి.సి. బ్యాంక్, పటాన్‌చెరు బ్రాంచ్ నందు క్రింద తెలిపిన ఖాతాదారుడు బంగారు ఆభరణాలపై అప్పును సకాలంలో చెల్లించనందున, వారి ఆభరణాల ను తేది: 29-12-2025నాడు డి.సి.సి. బ్యాంక్, పటాన్‌చెరు బ్రాంచ్ నందు ఉదయం. 11.00 గం.లకు వేలం నిర్వహించబడును.

| క్ర.సం. | ఖాతాదారుని పేరు | స్థూల బరువు | చిరునామా |
|---|---|---|---|
| 1 | నీరుడి పావని | 28.00 గ్రాములు | పటాన్‌చెరు |

మిగతా విషయాలకు సంబంధిత బ్రాంచ్ మేనేజర్, బ్యాంక్ వెబ్సైట్ www.medakdccb.inలో సంప్రదించగలరు.
తేది: 14-12-2025
సం/- మేనేజర్,
ది డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్,
మెదక్, బ్రాంచ్: పటాన్‌చెరు



## రాయితీపై ప్రత్యేక చర్యలు

కూరగాయల సాగులో స్వయం సమృద్ధిని సాధించేందుకు ప్రభుత్వాలు రాయితీ అందిస్తున్నాయి. అవసరానికి సరిపడా కూరగాయల సాగు విస్తీరం పెరిగేలా ప్రోత్సహించడం, దిగుబడి పెరిగేలా సాంకేతిక విధానాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. రాయితీ పై మేలు రకాల వంగడాలకు సంబంధించిన నారు అందించడంతోపాటు బిందు సేద్యం, స్టేకింగ్ (తీగజాతి) రకాలకు ఊతకర్రలు( స్టేకింగ్) ఏర్పాటుచేసుకునేందుకు రాయితీ అందిస్తోంది. ఈ పథకంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60 :40 నిష్పత్తిలో నిధులు సమకూరుస్తోంది.



# కూరగాయల సాగు.. రాయితీలు బాగు

## నగర శివారుల్లో 6,575 ఎకరాలలో పండ్లు,కూరగాయలు, పూల తోటల సాగు

- సాగు విస్తీర్ణం పెంపు..దిగుబడి పెంచేలా సాంకేతికపై అవగాహనకు ప్రభుత్వం దష్టి.
- రైతులకు ఇప్పటికే పూర్తి స్థాయిలో రాయితీ పై మేలు రకాల వంగడాలు.
- 80 నుంచి 90 శాతం రాయితీపై డ్రిప్ ఇరిగేషన్
- రైతులకు 40 నుంచి 50 శాతం సబ్సిడీపై పనిముట్లు
- ఉచితంగా కూరగాయల నారు ....పందిళ్ల ఏర్పాటుకు అర ఎకరానికి రూ. 50 వేలు

## 50 శాతం రాయితీతో మల్చింగ్

నేలలో తేమ నిలుపుదల, కలుపు నివారణకు దోహదం చేయడానికి తోడ్పడే మల్చింగ్ కవర్లు వినియోగిస్తారు. ఇందుకు ఎకరాకు రూ.16 వేలు ఖర్చవుతుంది. ఇందులో ప్రభుత్వం 50 శాతం రాయితీని అందిస్తుంది. ఎస్సీ, ఎస్టీ రైతులకు అవకాశ ముంది టమాటా సాగులో దారాలతో స్టేకింగ్. చేస్తారు. దీనికి సైతం హెక్టారుకు రూ.10 వేల రాయితీ అందిస్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర రైతులు దరఖాస్తు చేసుకోవచ్చు.



## డ్రిప్ ఇరిగేషన్‌కు 80 నుంచి 90 శాతం సబ్సిడీ

డ్రిప్ ఇరిగేషన్‌కు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున రైతులకు రాయితీ ఇస్తోంది. పెద్ద రైతులకు 12 ఎకరాల వరకు డ్రిప్‌పై 80 శాతం రాయితీ ఇస్తుండగా, చిన్న సన్నకారు రైతులకు ఐదు ఎకరాల వరకు 90 శాతం సబ్సిడీ ప్రభుత్వాలు అందజేస్తున్నాయి. అలాగే, ఎంఐడీహెచ్(మిషన్ ఫర్ ఇంటీగ్రేటెడ్ ఆఫ్ హార్టికల్చర్) పథకం కింద రెండున్నర ఎకరాల వరకు కూరగాయల నారును ఉచితంగా అందజేస్తున్నారు. ఇందుకోసం రైతులు రెండు నెలల ముందుగానే ఉద్యానవన శాఖకు (దరఖాస్తు)సమాచారం ఇవ్వాల్సి ఉంటోంది. ఆర్‌కేవీవై ('రాష్ట్రీయ కృషి వికాస్ యోజన )పథకం కింద పందిళ్ల ఏర్పాటుకు అర ఎకరానికి రూ.50 వేలు సబ్సిడీ కింద రైతులకు అందజేస్తారు. వ్యవసాయ పని ముట్ల కొనుగోలుకు సంబంధించి 40 నుంచి 50 శాతం రాయితీని సంబంధిత రైతులకు అందజేస్తారు.

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 13 (జనం సాక్షి) :** గ్రేటర్ శివారు పరిధిలోని మేడ్చల్ జిల్లాలో ఉద్యానవన పంటల సాగుపై రైతుల దృష్టి మళ్లించేందుకు అధికార యంత్రా ంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు తగిన కార్యాచరణతో ముందుకు సాగుతోంది. ఉద్యానవన పంట సాగు కోసం అవసరమైన మౌలిక సదుపాయాలు, మార్కెటింగ్ వసతి, గిట్టుబాటు ధర పలికేంత వరకు పంట ఉత్పత్తులను నిలువ చేసుకోవటానికి కోల్డ్ స్టోరేజీలతోసహా రైతులకు కావలసిన విత్తనాలు.ఎరువులు, రుణాలు తదితర వాటి కోసం చర్యలు తీసుకుంటోంది.

శివారుల్లో వ్యవసాయ భూమి 28,585 ఎకరాలు ఉండగా,ఇందులో సాగయ్యే భూమి మాత్రం 20,612 ఎకరాలు మాత్రంగానే ఉంది.ఇందులో వరి పంట 12,530 ఎకరాలలో సాగవుతుండగా, మొక్క జోన్న పంట 2,807 ఎకరాలలో, ఉద్యానవన పంటలు 6,575 ఎకరాలలో రైతులు సాగు చేస్తున్నారు. ఈ ఉద్యానవన పంటల్లో కూరగాయ తోటలు 3,500 ఎకరాల లో సాగవుతుండగా, మామిడి, జామ, దానిమ్మ, ద్రాక్ష తోట పంటలను 3 వేల ఎకరాలలో రైతులు సాగు చేస్తున్నారు. 75 ఎకరాలలో మాత్రం పాలిహౌజ్ (జర్‌బరా పూవ్వులు) పంటను పండిస్తున్నారు. ఈ ఉద్యానవన పంట సాగులో భాగంగా రైతులు కూరగాయల దిగుబడి 28వేల టన్నులు వస్తుండగా, మామిడి,జామ, దానిమ్మ,డ్రాగన్ ఫ్రూట్, రంబూటన్, మంగోస్టీ న్, బొప్పాయి, ద్రాక్ష పండ్ల ఉత్పత్తుల దిగుబడి 20 వేల టన్నులు వస్తోంది. పూవ్వుల పంట దిగుబడి మాత్రం వెయ్యి టన్నులకు మించటం లేదు. జర్‌బరా పూవ్వుల ఉత్పత్తి మాత్రం ఒక హెక్టార్ (రెండున్న ఎకరాల)కు ఆరు వేల పూవ్వులు వస్తున్నట్లు రైతులు పేర్కొంటున్నారు. ఈ ఉద్యానవన పంటలు ప్రధానంగా శామీర్ పేట, మేడ్చల్, కీసర, ఘట్కేషర్,దుండిగల్ గండిమైసమ్మ మండలాల్లో రైతులు అధికంగా సాగు చేస్తున్నారు.



### నగరంలోనే అమ్మకాలు

గ్రేటర్ శివారుల్లో పండించే ఉద్యానవన ఉత్పత్తులన్ని నగరంలోని వివిధ మార్కెట్లకు రైతులు తరలిస్తున్నారు. నగరంలోని బోయినపల్లి, శామీర్‌పేట, ఉప్పల్, కుషాయిగూడతో సిటీలోని పలు ప్రాంతాలతోసహా వారాల వారీగా వివిధ ఏరియాలు ,వీధుల్లో నిర్వహించే మార్కెట్లల్లో రైతులు కూరగాయలు తరలించి అమ్ముకుంటున్నారు. వివిధ రకాల పండ్ల ఉత్పత్తులను మాత్రం గడ్డి అన్నారం, కొత్తపేట పండ్ల మార్కెట్లకు తరలిస్తున్నారు.జర్‌బరా ,బంతితో పాటు పలు రకాల పూవ్వులను కూడా హైదరాబాద్ నగరానికే తరలించి రైతులు అమ్ముకుంటున్నారు. జర్‌బరా పూవ్వులను ఎక్కువగా పెళ్లిళ్లు, పంక్షన్లు, ఇతరతర శుభ కార్యక్రమాలకు వినియోగించుకుంటారని రైతులు పేర్కొంటున్నారు.

### రైతుల ఖాతాకే రాయితీ సొమ్ము

శ్రీధర్ ,ఉద్యానశాఖ జిల్లా అధికారి,మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా. రాయితీ పొందటానికి సంబంధిత రైతులు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా పుస్తకం, పాసుపోర్టు సైజు ఫొటో దరఖాస్తుకు జతచేయాలి. క్షేత్రస్థాయిలో పరిశీలించి మంజూరు చేస్తాం. యూనిట్ గ్రౌండింగ్ పూర్తయ్యాక.. ఏర్పాటు చేసుకున్న పరికరాలకు సంబంధించిన బిల్లులు అందించాలి. రాయితీ సొమ్ము బ్యాంకు ఖాతాలో జమవుతోంది.



# రెజోనాన్స్ పాఠశాలలకు ప్రభుత్వ అనుమతులు లేవు

- ప్రవేశ పరీక్షలకు దూరంగా ఉండాలి: జిల్లా విద్యాధికారి విజయకుమారి హెచ్చరిక



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 13 (జనం సాక్షి):** మేడ్చల్ జిల్లాలోని కాప్రా, కుత్బుల్లాపూర్, కూకట్పల్లి, ఉప్పల్, బాచుపల్లి ప్రాంతాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న రెజోనాన్స్ పాఠశాలలకు ప్రభుత్వ పరంగా ఎలాంటి అనుమతులు లేవని జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి స్పష్టం చేశారు. ఈ నెల 14న నిర్వహించనున్నట్లు ప్రకటించిన "మెగా రెజో ఫాస్ట్" ప్రవేశ పరీక్షకు కూడా ప్రభుత్వ అనుమతి లేదని ఆమె తెలిపారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆ ప్రవేశ పరీక్షకు హాజరుకాకూడదని డీఈవో స్పష్టమైన హెచ్చరిక జారీ చేశారు.జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో ఉన్న రెజోనాన్స్ పాఠశాలల కార్యకలాపాలపై విద్యాశాఖ ఇప్పటికే విచారణ చేపట్టి, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న అంశాలను గుర్తించినట్లు డీఈవో వెల్లడించారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా పాఠశాలలు, కోచింగ్ కార్యకలాపాలు నిర్వహించడం చట్టవిరుద్ధమని, ఇటువంటి సంస్థలపై అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.తల్లిదండ్రులు ఆకర్షణీయమైన ప్రకటనలను నమ్మి తమ పిల్లల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టవద్దని జిల్లా విద్యాశాఖ అధికారి విజ్ఞప్తి చేశారు. అనుమతులు లేని పాఠశాలలు, ప్రవేశ పరీక్షల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా సందేహాలు ఉంటే జిల్లా విద్యాశాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆమె సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పనిచేసే విద్యాసంస్థలనే ఎంచుకోవాలని, పిల్లల భద్రత, విద్యా భవిష్యత్తు విషయంలో రాజీ పడవద్దని డీఈవో విజయకుమారి మరోసారి స్పష్టం చేశారు.

### షాహీ ఎక్స్పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ కార్మికుల సమస్యలపై

# ప్రభుత్వ అధికారులు కృషి చేయాలి



**నిజాంపేట్ డిసెంబర్ 13( జనం సాక్షి) :** హైదరాబాద్ నగరంలోని షాహి ఎక్స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కార్మికులు వారి సమస్యల పై ధర్నా నిర్వహిస్తున్న నేపథ్యంలో నేపథ్యంలో పరిష్కరించేందుకు ప్రభుత్వ అధికారులు కార్మిక కుటుంబాలను అర్థం చేసుకోవాలని సమ్మె విషయంలో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని కార్మికల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు బాచుపల్లి మండల కార్యదర్శి రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మేరకు శనివారం ప్రగతి నగర్ లోని ఏనుగుల బొమ్మ చౌరస్తా వద్ద సిఐటియు బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

ఈ సందరరేగా సిఐటియు బాచుపల్లి మండల కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూనాచారం పారిశ్రామిక ప్రాంతంలోని షాహి ఎక్స్పోర్టు (ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో 1600 మంది కార్మికులు పని చేస్తున్నారు. వీరిలో అత్యధిక మంది మహిళలు, ఈ కార్మికులు గత 6రోజుల నుండి జీతాలు పెంచాలని సమ్మె చేస్తున్నారు. యాజమాన్యం కార్మికులతో అతి తక్కువ వేతనాలతో పని చేయిస్తున్నారు. ఈ కంపెనీలో మహిళా కార్మికులు చాలా తక్కువ వేతనలతో పనిచేస్తున్నారని అన్నారు, ఒక రోజు డ్యూటీకి రాకపోతే వేతనంలో కోతపెడుతున్నారు. చట్ట ప్రకారం ఏర్పాటు చేయవలసిన క్యాంటిన్ కూడా ఏర్పాటు చేయలేదు. యాజమాన్యం టార్గెట్ పేరు మీద వేధింపులకు పాల్పడుతున్నది. తమ సమస్యలు పరిష్కారం కోసం, వేతన పెంపు కోసం కార్మికులు చేస్తున్న సమ్మె పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని కార్మికులకు న్యాయం చేయగలరని కోరుతున్నాము లేనిపక్షంలో రాబోయే రోజుల్లో మహిళా కార్మికుల సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు రమేష్, పి.స్వామి, ఎం.శ్రీను, తిరుపతి స్వామి, తిరుపతి రెడ్డి, దుర్గ ప్రసాద్, భద్రయ్య విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు రెండో విడత పోలింగ్..

- 7 మండలాలు 175 గ్రామ సర్పంచ్ పదవికి ఎన్నికలు
- అన్ని ఏర్పాట్లు పూర్తి : జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్



**వికారాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 13 (జనం సాక్షి):** రెండవ విడత గ్రామా పంచాయతి ఎన్నికలు 7 మండలాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. శనివారము కల్లెక్టరేట్ ఆవరణలో స్తానిక మీడియా తో మాట్లాడుతూ 175 గ్రామ పంచాయతీలకు 1520 వార్డ్సకు ఎన్నికలు జరుగు తాయని, వాటిలో కొన్ని ఏకగ్రీవం అయినవని తెలిపారు. ఓటింగ్ సమయ ము ఉదయం 7 గంటలకు మొదలవుతుంది, కులం మతం, జాతి వివక్ష చూపకుండా ప్రజలు పెద్ద సంఖ్య లో పాల్గొని ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. ప్రజా స్వామ్యం వ్యవస్థలో ఓటర్లు తమ ఓటును దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చేసుకుంటేనే నిజమైన ప్రజాస్వామ్యం నిలుస్తుందని, గ్రామాలు అభివ ృద్ధి చెందుతాయని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి ఒక్కరికి లభించిన విలువైన హక్కు మాత్రమే కాకుండా, ఒక గొప్ప బాధ్యత అని అన్నారు. ఓటు వేయక పోవడం ఒక రకమైన తప్పని,ఓటు అనేది కేవలం ఒక గుర్తుకే వేయడం కాదని,అది మన భవిష్యత్తును నిర్ణయించే శక్తివంతమైన ఆయుధం, దాన్ని దుర్వినియోగం కాకుండా సద్వినియోగం చేసుకున్నప్పుడే ఓటుకు విలువ ఉంటుందన్నారు. డబ్బు, మద్యం, బహుమతులు లేదా ఇతర ప్రలోభాలకులోను కాకుండా ఓటును వినియోగించుకోవాలని కోరారు

# తైక్వాండోలో బ్లాక్ బెల్ట్ గ్రహీతలు..

### జోగులాంబగద్వాల్‌లో సెమినార్‌లో ప్రతిభ..

**రాజన్న సీరిసిల్ల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 13 (జనంసాక్షి) :** తైక్వాండోలో ఏడుగురు బ్లాక్ బెల్ట్ ఫస్ట్ డన్‌లు సాధించారని తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ కోశాధికారి గందె సంతోష్ కుమార్ తెలిపారు. శనివారం వేములవాడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ జోగులాంబ గద్వాలలో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన పుంసే సెమినార్ లో అత్యంత ప్రతిభ కనబరిచిన ఏడుగురు బ్లాక్ బెల్ట్ ఫస్ట్ డన్ తీసుకున్నారన్నారు. కొరియన్ ఎంబసీ మెంబర్, ఇంటర్నేషనల్ రెఫ్రి, మాస్టర్ వాన్ యంగ్ లి చేతుల మీదుగా మంగళగిరి శ్రీనివాస్ (సుద్దాల), రాచకొండ విజయసింహచారి (నాంపల్లి),అవధూత రజినీకాంత్ (వేముల వాడ), దండుగుల తిరుపతి (నాంపల్లి), దండుగుల దేవయ్య ( నాంపల్లి), దండుగుల శంకర్ (నాంపల్లి), లోలపు రాజు (నాంపల్లి)లు బ్లాక్ బెల్ట్, సర్టిఫికెట్ పొందారని అయన తెలిపారు. బెల్టులు సాధించిన ఏడుగురిని కొరియన్ మాస్టర్ వాన్ యంగ్ లీ తోపాటు తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి శ్రీహరిలు అభినందించారు.






హైదరాబాద్‌లోని రామేశ్వరం కేఫ్‌లో సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు, ఎంపీ అఖిలేశ్ యాదవ్‌తో కలిసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భోజనం చేశారు. ఇరువురు నేతలకు కేఫ్ యజమాని శరత్ ఘనస్వాగతం పలికారు.

# తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ న్యూజిలాండ్ చురుకైన పాత్ర

- 2026 సంవత్సర నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక
- పెద్దపల్లి జిల్లావాసి వరుసగా రెండోసారి అధ్యక్షుడిగా..




**కరీంనగర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 13(జనంసాక్షి):** న్యూజిలాండ్‌లోని తెలంగాణవాసులను ఏకతాటిపైకి తీసుకురావాలనే దృఢ సంకల్పంతో పదేళ్ల కింద స్థాపితమైన తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ న్యూజిలాండ్ బలమైన సంస్థగా ఎదిగి 10వేల మంది సభ్యులను అక్కున చేర్చుకుంది. తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన కుటుంబాలను ఏకం చేస్తూ, సాంస్కృతిక - సామాజిక సేవల్లోనూ విశేష పాత్ర పోషిస్తోంది. ఈ నేపథ్యంలో శనివారం రోజున ఆక్లాండ్‌లో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో 2026 సంవత్సరానికి తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ న్యూజి లాండ్ నూతన కార్యవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వరుసగా రెండోసారి కోదూరి చంద్రశేఖర్ అధ్యక్షులుగా తిరిగి ఎన్నిక కావడం ఆయన నాయకత్వంపై సంఘ సభ్యులు చూపుతున్న విశ్వాసానికి నిదర్శనం.

గత పదేళ్లుగా తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ న్యూజిలాండ్ తెలంగాణ సంస్కృతి, ఐక్యత, సామాజిక సంక్షేమ కార్యక్రమాల ప్రచారంలో కీలక పాత్ర పోషిస్తోంది. బతుకమ్మ, బోనాలు, సంక్రాంతి, ఉగాది, దసరా వంటి ప్రధాన పండుగలతో పాటు ఇఫ్తార్ విందులు, క్రిస్మస్ వేడుకలు, బహుళసాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తూ తెలంగాణ యొక్క గంగా - జమునా తహజీబ్ ఆత్మను ప్రతిబింబిస్తోంది. తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ న్యూజిలాండ్ నిర్వహించిన కార్యక్రమాలకు జాతీయ - అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. న్యూజిలాండ్ ప్రధాన మంత్రి క్రిస్టోఫర్ లక్సన్, ఆక్లాండ్‌లోని భారత కాన్సుల్ జనరల్ డా.మదన్ మోహన్ సేథి, తెలంగాణకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రముఖ గాయకులు, సాంస్క ృతిక కళాకారులు పలు సందరాల్లో తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ న్యూజిలాండ్ కార్యక్రమాలను అలంకరించడం ద్వారా సంస్థకు ఉన్న ప్రతిష్ట మరింత పెరిగింది. పెద్దపల్లి జిల్లాలోని జులపల్లి మండలంకు చెందిన చంద్రశేఖర్ కోదూరి (చందు) గతంలో తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ న్యూజిలాండ్‌లో వివిధ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో విద్యార్థి నాయకుడిగా సేవలందించడం, తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించడం, అలాగే తెలుగు యువతకు అంకితభావంతో సేవ చేయడం ఆయన నేపథ్యం. ఆయన నాయకత్వం, సేవలను గుర్తించి సంఘంలోని సీనియర్ సభ్యులు ఆయనను ఏకగ్రీవంగా తిరిగి అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు చంద్రశేఖర్ కోదూరి మాట్లాడుతూ... సీనియర్ సభ్యులు, కార్యవర్గ సభ్యులు, సమస్త తెలంగాణ సమాజానికి హ ృదయపూర్వక క ృతజ్ఞతలు తెలిపారు. న్యూజిలాండ్‌లో నివసిస్తున్న 10వేలకు పైగా తెలంగాణవాసుల ఐక్యతను మరింత బలోపేతం చేయడం, డయాస్‌పోరా సంక్షేమ కార్యక్రమాలను విస్తరించడం, సాంస్క ృతిక, సామాజిక సంస్థలతో భాగస్వామ్యాలను పెంపొందించడం తన ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఘనమైన సాంస్కృతిక, వారసత్వాన్ని ప్రోత్సహిస్తూ, న్యూజిలాండ్ బహుళ సాంస్క ృతిక సమాజానికి సానుకూలంగా దోహదపడే విధంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యవర్గ కమిటీలో ప్రధాన కార్యదర్శిగా విశ్వనాధు బాల, ఉపాధ్యక్షులుగా విజయేత, మధు, ఖజాంచిగా వర్ష, జాయింట్ ఖజాంచీలుగా కావ్య, అవిటీ వ్యవహరిస్తుండగా, పద్మ, ఆర్తి, నిఖిత, హరీష్, రవి, రమేష్, సలీమ్, రమేష్ అదేపు, విజయ్, శ్రీనివాస్, బిలాలుద్దీన్, మనోహర్, ప్రమోద్, అనిల్, పాండిల్లా, మారుతి, మహేందర్ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి నరేందర్ రెడ్డి పట్లొల్ల, జగదీశ్వర్ రెడ్డి పట్లొల్ల, రాజేందర్ ధరణికోట, ధర్మేందర్ ఆలయ తదితర భారతీయ డయాస్పోరాకు చెందిన ప్రముఖులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రెండవ దఫా పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

- మానకొండూర్, తిమ్మాపూర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 13(జనంసాక్షి):** రెండవ విడతలో నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు 2025లో భాగంగా కరీంనగర్ జిల్లాలో 14న రెండవ విడత పోలింగ్ జరగనున్న నేపథ్యంలో తిమ్మాపూర్ మండలం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేశారు. అదేవిధంగా మానకొండూర్ మండలానికి సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్ ను, ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు జిల్లాకేంద్రానికి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. రూట్, జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు.

# కలిసికట్టుగా 'కట్టా' ప్రచారం

- శ్రీనివాసపురంలో గెలుపే ధ్యేయంగా స్వతంత్ర్య అభ్యర్థి శ్రీనివాసరావు
- అసంపూర్తి పనులకు తక్షణ పరిష్కారం
- అర్హులందరికీ సం'క్షేమం' అందిస్తానని హామీ
- ఎన్నారై సహకారంతో గ్రామం మరింత ప్రగతి పథం
- పేద, మధ్య తరగతి ప్రజల అభివృద్ధే లక్ష్యమని వెల్లడి



**హుజూర్‌నగర్ రూరల్, డిసెంబర్ 13 (జనంసాక్షి) :** ఆశతో కాదు ఆశయంతో గ్రామాభివృద్ధికి నడుం బిగించారాయన. కులమత రాజకీయాలకతీతంగా స్వతంత్ర్య అభ్యర్థిగా బరిలో నిలిచి అందరివాడిలా ముందుకు సాగుతున్నారు. ఊరి పేరులోనే తన పేరు ప్రతిబింబిస్తున్న తరుణంలో గ్రామాన్ని మరింత ప్రగతి పథం పట్టించేలా శక్తివంచన లేకుండా శ్రమిస్తానని హామీనిస్తున్నారు. ప్రజలు ఆదరించి సర్పంచిగా అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివ ృద్ధి చేసి చూపిస్తామని హుజూర్‌నగర్ మండలంలోని శ్రీనివాసపురం గ్రామ ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి కట్టా శ్రీనివాసరావు భరోసా ఇస్తున్నారు. ఈ మేరకు శనివారం గ్రామంలోని ప్రజలు, యువకులు, మహిళా కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామస్తులకు నిరంతరం అందు బాటులో ఉంటానని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు మంజూరయ్యేలా చూస్తానని అన్నారు. ఎన్నారై సహకారం, ప్రభుత్వ సహకారంతో గ్రామాన్ని మరింత ఆదర్శంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. గ్రామంలో శాంతి యుత వాతావరణం కల్పిస్తామని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా చూస్తామన్నారు. సర్పంచి గుర్తు కత్తెర కు, ఇండిపెండెంట్ అభ్యర్థుల గ్యాస్ పొయ్యి, గౌను గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో కట్టా సతీష్ కుమార్, కట్టా గోపి, కట్టా కిరణ్, బాసా రామారావు, శాఖమూరి పాపారావు, జింకల వీరాంజనేయులు, దగ్గుపాటి నాగరాజు,సాదినేని రామారావు ఎరకల వీరనాగులు, గుంజా రామకృష్ణ, యంగళరెడ్డి సంజీవరెడ్డి, ఉద్దగిరి చిన, లింగయ్య, రచ్చా సంజీవగాంధీ, నకిరకంటి అప్పారావు, పోతబత్తిని క్రాంతి, గ్రామ ప్రజలు, యువకులు, మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
14 డిసెంబర్ 2025

# వసూళ్లు మానుకోండి

- ట్రాన్స్‌జెండర్ల బెదిరింపు వసూళ్లు
- హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఆగ్రహం



**హైదరాబాద్, డిసెంబర్13 (జనంసాక్షి)** : ట్రాన్స్‌జెండర్ల బెదిరింపు వసూళ్లపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ సీరియస్ అయ్యారు. ఇకపై బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వారికి కఠిన హెచ్చరికలు జారీ చేశారు .ప్రభుత్వ అవకాశాలను వాడుకుని ట్రాన్స్‌జెండర్లు కూడా సమాజంలో గౌరవంగా బతకాలని సూచించారు. గ్రూపు తగాదాలు, ఆధిపత్య పోరు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నాయని సజ్జనార్ ఆందోళన వ్యక్తం చేశారు. వారి సమస్యల పరిష్కారానికి 'ప్రైడ్ ప్లేస్' ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ మధ్య కాలంలో ట్రాన్స్‌జెండర్ల ఆగడాలకు సంబంధించిన వార్తలు నిత్యం వెలుగు చూస్తూనే ఉన్నాయి. వేడుక జరిగితే చాలు.. అది చిన్నది, పెద్దది అనే తేడా లేకుండా.. గుంపులుగా అక్కడకు చేరి బెదిరించి మరీ వసూళ్లకు పాల్పడుతున్నారు. గతంలో కొందరు నెటిజనులు ఈ సమస్యను సీపీ సజ్జనార్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో తాజాగా సజ్జనార్ ట్రాన్స్‌జెండర్లకు వార్నింగ్ ఇచ్చారు. ఇక మీదట వారు బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తాజాగా అమీర్‌పేటలోని సెస్ ఆడిటోరియంలో సుమారు 250 మంది ట్రాన్స్‌జెండర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బలవంతపు వసూళ్లకు పాల్పడితే ట్రాన్స్‌జెండర్ల మీద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం వారికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోంది.. వాటిని వినియోగించుకుని.. గౌరవప్రదంగా జీవనం సాగించాలని సూచించారు.

# ఓడిన అభ్యర్థుల ఆందోళన

- లక్షలు ఖర్చు చేసినా ఓట్లేయలేదని నిలదీత
- తమ డబ్బులు వాపస్ ఇవ్వాలంటూ ఒత్తడి



**నల్లగొండ, డిసెంబర్13 (జనంసాక్షి)** : తెలంగాణలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. రెండోవిడత ఆదివారం జరుగబోతున్నాయి. తొలివిడతో ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థులు ఇప్పుడు లబోదిబోమంటున్నారు. ఈ ఎన్నికల కోసం బరిలోకి దిగిన అభ్యర్థులు ఎంతో ఖర్చు పెట్టారు. తమను గెలిపించాలని ఇంటింటికీ తిరిగి ఓటర్లను కోరారు. అంతేకాకుండా ఓటర్లను తమ వైపుకు తిప్పుకునేందుకు భారీగా డబ్బులు ఖర్చుపెట్టారు. అయితే ఈనెల 11న మొదటి విడత ఎన్నికలు జరుగగా.. అదే రోజు ఫలితాలు వచ్చేశాయి. ఎన్నికల్లో గెలుస్తామనే ఆశతో.. పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు పెట్టినప్పటికీ కొందరు అభ్యర్థులు మాత్రం ఎన్నికల్లో ఓటమిని చవిచూశారు. దీంతో ఓటమిపాలైన అభ్యర్థులు కన్నీరు పెట్టుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది. చివరకు ఎన్నికల్లో ఖర్చు పెట్టిన డబ్బులను తమకు తిరిగి ఇచ్చేయాలంటూ ప్రాధేయపడుతున్నారు. నల్లగొండ జిల్లాలో ఓ సర్పంచ్ అభ్యర్థి ఎన్నికల్లో ఓడిపోయాడు. దేవుడి ఫోటోతో ఇంటింటికీ తిరుగుతూ తన డబ్బులు ఇవ్వాలని కోరుతున్నాడు. జిల్లాలోని నార్కట్‌పల్లి మండలం ఔరవాణి గ్రామంలో ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థి ఇంటింటికీ తిరుగుతూ.. ఎన్నికల్లో ఓడిపోయానని ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని గ్రామస్తులను కోరుతున్నాడు. అయితే ప్రజలు మాత్రం అతడికే ఓటు వేసినట్లు చెబుతున్నారు. దీంతో ఓట్లు వేశామని చెబుతున్న ఓటర్లను దేవుడిపై ప్రమాణం చేయించుకుంటున్నాడు సదరు సర్పంచ్ అభ్యర్థి. అందరూ తనకే ఓట్లు వేస్తే ఎలా ఓడిపోయానంటూ ఓటర్లను నిలదీస్తూ కన్నీరు పెట్టుకుంటున్నాడు. ఈ ఎన్నికల కోసం రూ. 10 లక్షలకు పైగా ఖర్చు చేశానని బాధితుడు వాపోతున్నాడు. మరికొన్ని గ్రామాల్లో కూడా ఓడిపోయిన అభ్యర్థులు ఇలానే తమ డబ్బులు తమకు ఇవ్వాలని ఓటర్లను కోరుతున్నట్లు తెలుస్తోంది. డబ్బులు ఇవ్వకపోతే చచ్చిపోతామంటూ ఓడిపోయిన అభ్యర్థులు బెదిరిస్తున్నట్లు సమాచారం. ఇలా మెదక్, వరంగల్ జిల్లాల్లో కూడా కొందరు అభ్యర్థులు రోడ్డున పడ్డారు. డబ్బులు తీసుకుని తమకు ఓటేయలేదని వాపోతున్నారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొదటి విడత పూర్తయ్యింది. రెండో విడతలో ప్రచారం పూర్తి కావడంతో నేడు ఓటింగ్ ప్రారంభం కానుంది. ఇదిలా ఉండగా రెండు, మూడో విడతల్లో కొన్ని పంచాయతీలు ఎకగ్రీవాలయ్యాయి. పోటీ ఉన్న చోట సర్పంచ్, వార్డు అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అంతులేని హామీలతోపాటు, సాయంత్రం మందు, విందులతో పాటు, మహిళలకు చీర, సారెలను అందజేస్తున్నారు. అంతేకాక ఓటుకు, రూ.2 వేలు ఇస్తామని హామీ ఇస్తుండటంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. ఇప్పటికే వరి కోతలు పూర్తికావటంతో అందరూ ఎన్నికలపై దృష్టి పెట్టారు. గ్రామాల్లో ఎన్నికల సంబురాలు కనిపిస్తున్నాయి. మరో పక్క పోటీలో ఉన్న గ్రామాల్లో కొందరు యువత విజయంపై బెట్టింగ్‌లు వేస్తున్నారు. ఏకగ్రీవం అయిన పంచాయతీల్లో ఎన్నికల వాతావరణం కనిపించటం లేదు. దీంతో ఆయా గ్రామాల్లోని ఓటర్లలో నిరుత్సాహం కనిపిస్తోంది. మందు, విందు, డబ్బులు అందలేదని ఓటర్లలో ఆనందం కానరావడంలేదు. ఓడిన వారు ఏడిస్తే, గెలిచిన వారు ఇంటికి వచ్చి ఏడ్చిన మాదిరి తమ పరిస్థితి ఉందని ఏకగ్రీవాల్లో సర్పంచ్లుగా ఎన్నికైన అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏకగ్రీవం చేస్తాం గ్రామాభివృద్ధికి కొంత మొత్తం ఇవ్వాలని పెద్ద మనుషులు సూచించటంతో తాము అనుకున్న ప్రకారం నగదు ఇచ్చామని, ఎన్నికయ్యాక ఓటర్లు నగదు, మందు, విందులు చేయాలని అంటుండటంతో ఏంచేయాలో దిక్కుతోచని స్థితి ఉందంటున్నారు.

## న్యూ ఇయర్ వేడుకలకు అనుమతి తప్పనిసరి

- పోలీసుల మార్గదర్శకాలు జారీ

**హైదరాబాద్, డిసెంబరు 13 (జనంసాక్షి)** : న్యూఇయర్ వేడుకల సందర్భంగా హైదరాబాద్ పోలీసులు కీలక మార్గదర్శకాలు జారీ చేశారు. డిసెంబర్ 31 అర్ధరాత్రి నుంచి జనవరి 1 వరకు జరిగే వేడుకలపై ఆంక్షలు విధించారు.. వేడుకల కోసం 3 స్టార్ హోటళ్లు, క్లబ్బులు, పబ్‌లు ముందుగానే అనుమతి తీసుకోవలని పోలీసులు తెలిపారు. వేడుకల నిర్వహణలో సీసీ కెమెరాలు, భద్రతా సిబ్బంది, ట్రాఫిక్ నియంత్రణ తప్పనిసరి అని వెల్లడించారు.. పోలీసులు ప్రకటన ప్రకారం.. రాత్రి 10 గంటల తర్వాత అవుట్‌డోర్ సౌండ్ సిస్టమ్స్‌కు అనుమతి లేదు.. ఇండోర్ కార్యక్రమాలు మాత్రమే రాత్రి 1 గంట వరకు నిర్వహించవచ్చు? మైనర్లకు ప్రవేశం నిషేధము.. డ్రగ్స్, అశ్లీల కార్యక్రమాలు, ఫైర్‌వర్క్స్‌కు పూర్తిగా నిషేధం విధిస్తున్నారు.. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు.. న్యూ ఇయర్ వేడుకలు సురక్షితంగా, క్రమబద్ధంగా జరగాలి.. నిర్వాహకులు, ప్రజలు పోలీసులకు పూర్తిగా సహకారించాలని పేర్కొన్నారు.

## కూకట్‌పల్లిలో నవ వధువు ఆత్మహత్య

- ప్రొద్దుటూరు చెందిన చందనజ్యోతిగా గుర్తింపు

**హైదరాబాద్, డిసెంబరు 13 (జనంసాక్షి)** : హైదరాబాద్ కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మూసాపేట్‌లో నవ వధువు ఆత్మహత్యకు పాల్పడింది. ఏపీలోని ప్రొద్దుటూరుకు చెందిన చందన జ్యోతికు కొత్తగూడెంకు చెందిన యశ్వంత్‌కు మూడు నెలల క్రితం వివాహమైంది.. యశ్వంత్ ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు.. ఇరువురు కలిసి మూసాపేట్‌లో నివాసం ఉంటున్నారు.. కొద్ది రోజుల నుంచి ఇరువురి మధ్య గొడవలు జరుగుతూనే ఉండటంతో చందన జ్యోతి మనస్తాపానికి గురైంది. గత రాత్రి బెడ్ రూమ్ లోకి వెళ్లి తలుపులు వేసుకుని చందన జ్యోతి ఆత్మహత్యకి పాల్పడింది.. భర్త యశ్వంత్ 108కి ఫోన్ చేశాడు. స్థానిక ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించగా అప్పటికే మృతి చెందినట్లుగా వైద్యులు తెలిపారు.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న కూకట్‌పల్లి పోలీసులు తెలిపారు.

## కోల్‌కతాలో 70 అడుగుల మెస్సీ విగ్రహం

- వర్చువల్‌గా ఆవిష్కరించిన ఫుట్‌బాల్ దిగ్గజం

**కోల్‌కతా, డిసెంబర్13 (జనంసాక్షి)** : ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా' ప్రారంభమైంది. శనివారం మెస్సి కోల్‌కతాకు చేరుకున్నాడు. ఆయనతో పాటు అతడి ఇంటర్ మియామి జట్టు సహచరులు రోడ్రిగో డిపాల్, లూయిస్ సూవారెజ్ ఇండియాకు వచ్చారు. మెస్సిని చూడటానికి అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఇదే సందర్భంలో కోల్‌కతాలో 70 అడుగుల మెస్సి విగ్రహావిష్కరణ జరిగింది. ఉదయం లేక్‌టౌన్‌లో తన 70 అడుగుల విగ్రహాన్ని బాలీవుడ్ నటుడు షారుక్ ఖాన్‌తో కలిసి మెస్సి వర్చువల్‌గా ఆవిష్కరించాడు. భద్రతా కారణాల రీత్యా అతడు అక్కడికి వెళ్లలేక పోయాడు.

# ఈవెంట్ మేనేజర్‌లా రేవంత్ వ్యవహారం

- సమస్యలు పక్కన పెట్టి మెస్సీతో ఆటలా?
- కవిత ఆరోపణలపై విచారణ జరిపించాలి
- బండి పిఆర్‌వో పోస్టుపై ఈటల ఆగ్రహం



**హనుమకొండ, డిసెంబరు13 (జనంసాక్షి)** : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈవెంట్ మేనేజర్‌లా వ్యవహరిస్తున్నారని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ప్రజా సమస్యలు పక్కన పెట్టి మెస్సితో ఫుట్‌బాల్ ఆడుతున్నారని మండిపడ్డారు. సింగరేణిలో క్వార్టర్లు బాగు చేయడానికి, సిబ్బందికి జీతాలు ఇవ్వడానికి డబ్బులు లేవు. కానీ సింగరేణి డబ్బులు రూ.100 కోట్లు పెట్టి ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడుతున్నారు. పేదల ఇళ్లను కూలుస్తున్న హైడ్రా.. పెద్దల కబ్జాను పట్టించుకోవడం లేదు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత చేసిన ఆరోపణలపై ప్రభుత్వం విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గుర్తులు ఉండవు. ఈ ఎన్నికలంటేనే అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. అధికారంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ 50 శాతం కూడా గెలవలేదు. గెలిచిన వారిని తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తోంది. ప్రజలకు ఆ పార్టీ పట్ల ఎంత విముఖత ఉందో దీన్ని బట్టి అర్థం చేసుకోవాలని ఈటల రాజేందర్ అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పీఆర్వో సోషల్ మీడియాలో పెట్టిన పోస్టుపై ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను బీజేపీ ఎంపీనని... తాను కూడా కొన్ని పోస్టులను చూశానని ప్రస్తావించారు. అవగాహన లేకుండా కొంతమంది తనపై కుట్ర పూరితంగా పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. అయితే వాటిని తాను పట్టించుకోనని స్పష్టం చేశారు. అవగాహన ఉన్నవారు అలా పోస్టులు పెడతారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తాను ఏ పార్టీలో ఉండాలో ప్రజలు తేల్చుకుంటారని చెప్పుకొచ్చారు. ఈ అంశాలను బీజేపీ హై కమాండ్ తేలుస్తుందని.. సమయమే ఇది డిసైడ్ చేస్తుందని వ్యాఖ్యానించారు. తనపై ఎవరు ఏమి చేస్తున్నారు.. ఎవరేం చెబుతున్నారో ప్రజలకు అర్థమవుతోందని తెలిపారు. సందర్భం వచ్చినప్పుడు అన్ని విషయాలు చెబుతానని అన్నారు. రెండు, మూడో విడత పంచాయతీ ఎన్నికలు పూర్తి అయ్యాక ఇటీవల జరిగిన పరిణామాలన్నీ తాను చెబుతానని ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

## తిరువనంతపురం తీర్పును గౌరవించాల్సిందే..

- విజేత బిజెపిని అభినందించిన ఎంపీ శశిథరూర్



**న్యూఢిల్లీ, డిసెంబర్13 (జనంసాక్షి)** : తిరువనంతపురం స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన భారతీయ జనతా పార్టీని కాంగ్రెస్ పార్టీ తిరువనంతపురం ఎంపీ శశథరూర్ అభినందించారు. ప్రజాతీర్పును తప్పనిసరిగా గౌరవించాల్సిందేనని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన పేర్కొన్నారు. తన సుదీర్ఘ పోస్ట్‌లో కాంగ్రెస్ సారథ్యంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ ను సైతం ఆయన ప్రశంసించారు. కేరళ అభివృద్ధికి యూడీఎఫ్ కట్టుబడి ఉందని అన్నారు. 'కేరళ స్థానిక సంస్థల ఎన్నికల్లో అద్భుతమైన ఫలితాలు వచ్చిన రోజు ఇది. తీర్పు చాలా స్పష్టంగా ఉంది. ప్రజాస్వామ్య స్ఫూర్తి తొణికిసలాడుతోందని శశిథరూర్ సంతోషం వ్యక్తం చేశారు. తిరువనంతపురంలో చారిత్రక పనితీరును బీజేపీ ప్రదర్శించిందని, సిటీ కార్పొరేషన్‌ను గెలుచుకున్నందుకు హృదయాపూర్వక అభినందనలు బతెలియజేస్తున్నానని అన్నారు. 45 ఏళ్ల లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ అవకతవకల పాలనకు వ్యతిరేకంగా మార్పు కోరుతూ తాను ప్రచారం సాగించానని, అయితే ఇదే తరహాలో మార్పు కోరుతున్న మరో పార్టీకి అంతిమంగా ఓటర్లు తీర్పునిచ్చారని చెప్పారు. స్థానిక సంస్థలకు రెండు దశల్లో జరిగిన ఎన్నికల్లో ఎక్కువ వార్డులను కైవసం చేసుకున్న యూడీఎఫ్‌ను సైతం ఆయన అభినందించారు. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో తాజా ఫలితాల ద్వారా ప్రజలు శక్తివంతమైన సంకేతాలనిచ్చారని అభివర్ణించారు. కష్టపడి పనిచేయడం, స్పష్టమైన ప్రభుత్వ వ్యతిరేకత కారణంగా 2020 కంటే మంచి ఫలితాలను సాధించామన్నారు. కేరళ అభివృద్ధికి పునరకింతమై పనిచేస్తామని, సుపరిపాలనకు కట్టుబడి మునుముందుకు దూసుకు వెళ్తామని అన్నారు. కాగా, కేరళ రాష్ట్ర ఎన్నికల కమిషన్ శనివారం సాయంత్రం వరకూ వెలువరించిన ఫలితాల ప్రకారం, ఎల్డీఎఫ్ అధీనంలోని కొల్లాం, త్రిసూరి, కొచ్చిలో యూడీఎఫ్ గెలుపు ఖాయమైంది. అయితే తిరువనంతపురంలో బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే చారిత్రక విజయాన్ని సాధించింది. 101 వార్డుల్లో 50 వార్డులు సొంతం చేసుకుంది. అధికార ఎల్‌డీఎఫ్ 29 వార్డులు, యూడీఎఫ్ 19 వార్డులు గెలుచుకోగా, రెండు వార్డులను ఇండిపెండెంట్లు గెలుచుకున్నారు. 45 ఏళ్ల తర్వాత కామ్రేడ్ల కంచుకోటను బీజేపీ కైవసం చేసుకోవడంపై ఆ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకొంటున్నాయి.

# వేములవాడలో నకిలీ నోటు కలకలం

- మహిళా సంఘం సభ్యులకు చేరిన నోటు




**రాజన్నసిరిసిల్ల, డిసెంబరు13 (జనంసాక్షి)** : వేములవాడ పురపాలక సంఘం పరిధిలోని పొదుపు మహిళా సంఘాల్లో నకిలీ నోటు కలకలం సృష్టించింది. బ్యాంకు నుంచి వడ్డీ లేని రుణాలు పొందిన మహిళా సంఘాలు తీసుకున్న రుణాలను ప్రతి నెల చెల్లించాల్సి ఉంటుంది. అయితే నగదు చెల్లించే క్రమంలో సభ్యుల నుంచి వస్తున్న 500 రూపాయల నోట్ల వ్యవహారం ప్రస్తుతం మహిళా సంఘాల ప్రతినిధులకు భయాందోళన గురిచేస్తోంది. వేములవాడ పట్టణంలోని ఓ మహిళా పొదుపు సంఘానికి చెందిన సభ్యులు సంబంధిత టీం లీడర్ కు నగదు అప్పగించారు. సంఘం సభ్యుల నుంచి అందిన మొత్తం నగదును శుక్రవారం బ్యాంకు వద్దకు వెళ్లి ఖాతాలో జమ చేసేందుకు వెళ్లగా నకిలీ నోటు వ్యవహారం వెలుగు చూసింది. అయితే 500 రూపాయల నకిలీ నోట్ రావడంతో ఒక్కసారిగా సభ్యురాలు ఆందోళన గురైంది. గతంలోనూ ఇప్పటికే రెండుసార్లు నకిలీ నోటు రాగా తనకు మూడోసారి కూడా అదే నకిలీ నోట్ రావడంతో సభ్యురాలు సభ్యుల నుంచి నగదు సేకరించేందుకు భయాందోళన గురవుతున్నారు. ఇకపై ప్రతినెలా చెల్లించాల్సిన నగదును నేరుగా ఒకరోజు మాత్రమే ఇవ్వాలని అది కూడా, బ్యాంకు సమయం ఉన్నప్పుడే ఇవ్వాలని సంఘంలోని మహిళలకు సూచించినట్లు తెలిసింది. వేములవాడ పట్టణంలోని మహిళా పొదుపు సంఘాలలో నకిలీ నోట్ల వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది.

## బీమా డబ్బుల కోసం హత్యలు

- మొన్న కరీంనగర్..ఇప్పుడు అనకాపల్లి
- మామను చంపిన అల్లుడి వ్యవహారం గుట్టురట్టు

**అనకాపల్లి, డిసెంబర్13 (జనంసాక్షి)** : ఈ మధ్య బీమా డబ్బుల కోసం సునాయాసంగా హత్యలు చేస్తున్నారు. ఇటీవల ఉమమడి కరీంనగర్ జిల్లాలో సొంత అన్నను చంపి ప్రమాదంగా చిత్రీకరించాడో తమ్ముడు. అయితే బీమా సొమ్ముకోసం చేసిన హత్యగా పోలీసులు తేల్చారు. ఇప్పుడు అలాంటి ఘటనే మరోటి జరిగింది. బీమా డబ్బుల కోసం సొంత మామనే అల్లుడు, మనవడు కలిసి హత్య చేసి, అనంతరం రోడ్డు ప్రమాదంగా దీన్ని చిత్రీకరించాలని చూశారు. అనకాపల్లి డీఎస్పీ శ్రావణి శనివారం విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. కసింకోట మండలం కొత్తపల్లిలో 9న కుర్రు నారాయణమూర్తి(54) మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. రోడ్డు ప్రమాదంలో చనిపోయి నట్లు మృతుడి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. మృతదేహంపై గాయాలు చూసి హత్య చేసినట్లుగా పోలీసులు అనుమానించారు. కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు నారా యణమూర్తి పేరు మీద ఆరు నెలల క్రితం వివిధ కంపెనీల్లో రూ.1.08 కోట్లకు బీమా పాలసీలు తీసుకున్నట్టు గుర్తించారు. అతను చనిపోతే బీమా సొమ్ము తమకు వస్తుందని భావించిన అల్లుడు సుంకరి అన్నవరం, మనవడు సుంకరి జ్యోతి ప్రసాద్ కలసి నారాయణమూర్తిని ఇనుప రాడ్డుతో తలపై కొట్టి హత్య చేశారు. ఈ కేసుతో ప్రమేయమున్న ఎల్ఐసీ ఏజెంట్ భీముని నానాజీ, హత్యలో పాల్గొన్న అగ్రహారపు తాతాజీలను అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. హత్య కేసును ఛేదించిన కసింకోట సీఐ స్వామి నాయుడు, ఎస్ఐ మనోజ్ లక్ష్మణరావులను డీఎస్పీ అభినందించారు.

# సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు

- వెల్లడించిన దక్షిణమధ్య రైల్వే




**హైదరాబాద్, డిసెంబర్13 (జనంసాక్షి)** : సంక్రాంతి పండగ సందర్భంగా ప్రయాణికుల డిమాండ్ మేరకు పలు ప్రత్యేక రైళ్లను నడపడానికి ఏర్పాట్లు చేసినట్టు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 4, 11, 18 తేదీల్లో సికింద్రాబాద్–అనకాప్లలె(07041), జనవరి 5, 12, 19 తేదీల్లోఅనకాప్లలె– సికింద్రాబాద్ (07042) రైలును నడుపనున్నారు. జనవరి 9,16,23 తేదీల్లో (శుక్ర) హైదరాబాద్–గోరక్‌పూర్ (07075), జనవరి 11, 18, 25 తేదీల్లో (ఆది) గోరక్‌పూర్–హైదరాబాద్ (07076) మధ్య ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్టు అధికారులు పేర్కొన్నారు. ఈనెల 21న మచిలీపట్నం– అజ్మీర్ (07274), 28న అజ్మీర్–మచిలీపట్నం(07275) మధ్య ప్రత్యేక రైలును నడపడానికి ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. శబరిమలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం జనవరి నెలలో నాలుగు ప్రత్యేకరైళ్లను నడపనున్నట్లు దక్షిణమధ్యరైల్వే ప్రకటించింది. చర్లపల్లి–కొల్లాం మార్గంలో నడిచే 07135/07136 ప్రత్యేకరైళ్లకు కాచిగూడ, కర్నూలు, డోన్, గుత్తి, కడప, తిరుపతి, కాట్పాడి, ఈరోడ్, త్రిచూర్, ఎర్నాకుళం స్టేషన్లలో హాల్ట్ సౌకర్యం కల్పించారు. 07135 ప్రత్యేకరైలు జనవరి 14, 21తేదీల్లో చర్లపల్లి నుంచి కొల్లాంకు బయల్దేరనుండగా, తిరుగు ప్రయాణంలో 07136 ప్రత్యేకరైలు కొల్లాం నుంచి చర్లపల్లికి బయల్దేరనుందని రైల్వే అధికారులు వెల్లడించారు.




Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370